www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక...

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 186 సోమవారం, నవంబర్ 23, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు ఆధ్యాత్మిక సంప్రదాయాలపై అవగాహన లేదు

భయం, కోపం, ద్వేషంతో ప్రేమను అర్థం చేసుకోలేరు.. రాహుల్ గాంధీ విమర్శలు



న్యూఢిల్లీ:
బీజేపీ, ఆర్ఎస్ఎస్‌పై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. భారతీయ ఆధ్యాత్మిక, ధార్మిక సంప్రదాయాలపై ఆ రెండు సంస్థలకు సరైన అవగాహన లేదని వ్యాఖ్యానించారు. **మిగతా 2లో..**

ఏకగ్రీవాలను ప్రోత్సహించాలి

పంచాయతీ ఎన్నికల్లో పంతాలకు పోవద్దు: సీఎం చంద్రబాబు

పార్టీ ముఖ్యనేతలు, మంత్రులతో సీఎం టెలీకాన్ఫరెన్స్

స్థానిక సంస్థల ఫలితాలు ప్రజాభిప్రాయానికి నిదర్శనమన్న సీఎం చంద్రబాబు

పంచాయతీల్లో ఏకగ్రీవాల కోసం గ్రామ నేతలతో మాట్లాడాలని ఎమ్మెల్యేలకు సూచన

ఏకగ్రీవ పంచాయతీలకు జనాభాను బట్టి రూ.15 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ప్రోత్సాహకాలు

పార్టీ నేతల మధ్య పంతాలు వీడి ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపు



అమరావతి:
ఆంధ్రప్రదేశ్‌లో గ్రామాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రాబోయే పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవాలను విస్తృతంగా ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ నేతలు, మంత్రులకు దిశానిర్దేశం చేశారు. పార్టీ ముఖ్యనేతలు, మంత్రులతో తాజాగా టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇటీవల వెలువడిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు, త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల సన్నద్ధత, ఏకగ్రీవాల ఆవశ్యకత తదితర అంశాలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. **మిగతా 2లో..**

జనసేన శ్రేణులకు పూర్తి స్వేచ్ఛ..



పంచాయతీ ఎన్నికల్లో ఎవరైనా పోటీ చేయవచ్చు: పవన్ కల్యాణ్ ప్రకటన

పార్టీ శ్రేణులు ఎవరైనా స్వేచ్ఛగా నామినేషన్లు వేయవచ్చని స్పష్టీకరణ

పోటీ చేయాలనుకునే వారిని నాయకులు ఎవరూ అడ్డుకోవద్దని ఆదేశం

పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి సీట్ల పంపకాలు ఉండవని వెల్లడి

స్థానిక సంస్థలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఎన్నికలు జరగాలని పిలుపు

అమరావతి:
ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే జనసేన పార్టీ శ్రేణులకు ఆ పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ పూర్తి స్వేచ్ఛనిచ్చారు. పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు ఎవరైనా ఎలాంటి రాజకీయపరమైన అడ్డంకులు లేకుండా స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేసి ఎన్నికల బరిలో నిలవవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. **మిగతా 2లో..**

పోస్టులో ఇంటికే కొత్త అడంగల్

భూ యజమానుల ఇళ్లకే సవరించిన అడంగల్ పత్రాలు

పోస్టల్ శాఖ ద్వారా పంపిణీకి ఏపీ ప్రభుత్వం నిర్ణయం

ప్రతి నెలా 26 నుంచి 30వ తేదీ మధ్య డెలివరీ

అడంగల్ జాప్యంపై 40-50 శాతం అసంతృప్తి నేపథ్యంలో చర్యలు



అమరావతి:
ఆంధ్రప్రదేశ్‌లోని భూ యజమానులకు ఊరటనిచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భూముల మ్యుటేషన్ ప్రక్రియ పూర్తయిన వెంటనే, సవరించిన కొత్త అడంగల్ పత్రాలను **మిగతా 2లో..**

మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం గళమెత్తాలి

ముక్త్ నషా ఈవెంట్ కు ప్రభాస్ ను ఆహ్వానించిన కిషన్ రెడ్డి..

'నషా ముక్త్ భారత్' ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని ఆహ్వానం

'హైదరాబాద్ వాక్స్' ప్రచార టీషర్ట్‌లను ఆవిష్కరించిన ప్రభాస్



హైదరాబాద్ :
దేశవ్యాప్తంగా మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'నషా ముక్త్ భారత్' ఉద్యమంలో భాగస్వామ్యం కావాల్సిందిగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌కు ఆహ్వానం అందింది. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి నేడు ప్రభాస్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఇవాళ హైదరాబాద్ లో ప్రభాస్ నివాసానికి వెళ్లిన ఆయన. **మిగతా 2లో..**

90 సీట్లు, కోటి ఓట్లు సాధిస్తాం

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ 90 సీట్లు గెలుచుకుంటుంది: సీఎం రేవంత్ రెడ్డి

రాహుల్ గాంధీని ప్రధానిని చేసేందుకు 15 లోక్‌సభ స్థానాలు గెలవాలని పార్టీ శ్రేణులకు పిలుపు

గతంలో టీడీపీ, బీఆర్ఎస్ తరహాలోనే కాంగ్రెస్ కూడా పదేళ్లు అధికారంలో ఉంటుందని వ్యాఖ్య

తెలంగాణ చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శంగా నిలిచిందని వెల్లడి



హైదరాబాద్ :
తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 90 స్థానాలు సాధించడంతో పాటు కోటి ఓట్లు పొంది తిరిగి అధికారాన్ని నిలబెట్టుకుంటుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో 15 లోక్‌సభ సీట్లు గెలుచుకుని, రాహుల్ గాంధీని దేశ ప్రధానిని చేసే బాధ్యతను తెలంగాణ కాంగ్రెస్ తీసుకోవాలని పిలుపునిచ్చారు.
మిగతా 2లో..

నేడు నూతన మున్సిపల్ పాలకవర్గాల తొలి సమావేశాలు !

మేయర్లు చైర్‌పర్సన్లు వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు

అదే రోజు డిప్యూటీ మేయర్లు వైస్ చైర్‌పర్సన్ల ఎన్నిక

రేపటి నుంచే అమల్లోకి రానున్న పాలకవర్గాల ఐదేళ్ల పదవీకాలం

అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కమిషనర్లకు ఎస్ఈసీ ఆదేశం



పెట్టుబడులు, ఉద్యోగాలపై చర్చకు సిద్ధమా?



జగన్‌కు మంత్రి నారా లోకేశ్ సవాల్

కూటమి ప్రభుత్వంలో గ్లోబల్ బ్రాండ్లు భారీ పెట్టుబడులు పెట్టాయని వెల్లడి

గూగుల్, రిలయన్స్, బ్రూక్‌ఫీల్డ్ వంటి బిగ్గజ సంస్థల ప్రాజెక్టుల వివరాలు ప్రస్తావన

గతంలో ప్రాజెక్టులను అడ్డుకునేందుకు పిల్‌లు వేశారంటూ లోకేశ్ ఆరోపణ

అమరావతి:
ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ మరియు ఉద్యోగాల కల్పన అంశాలపై వైసీపీ అధినే జగన్ కు రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ బహిరంగ సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి వచ్చిన భారీ పెట్టుబడులు, ఏర్పాటవుతున్న ప్రాజెక్టుల వివరాలను**మిగతా 2లో..**

నీట్-పీజీ కౌన్సెలింగ్ గందరగోళం..

10,000కు పైగా మెడికల్ సీట్లు బ్లాక్!

ఆల్ ఇండియా, స్టేట్ కోటాలలో ఒకేసారి సీట్లు పొందుతున్న అభ్యర్థులు

హైదరాబాద్ :
నీట్-పీజీ 2026 కౌన్సెలింగ్‌లో తీవ్ర గందరగోళం నెలకొంది. రెండో రౌండ్ కౌన్సెలింగ్ ముగిసిన తర్వాత కూడా 10,000కు పైగా పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ సీట్లు 'బ్లాక్' అయినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. కొందరు అభ్యర్థులు ఆల్ ఇండియా కోటాతో **మిగతా 2లో..**



ఏకగ్రీవాలను ప్రోత్సహించాలి

మొదటిపేజీ తరువాయి

టెలీకాన్ఫరెన్స్ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఇటీవల పార్టీ గుర్తులపై జరిగిన మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఫలితాలు కూటమి ప్రభుత్వం చేపట్టిన రెండున్నరేళ్ల పాలనకు ప్రజలు ఇచ్చిన స్పష్టమైన ఆమోదమని పేర్కొన్నారు. అన్ని ప్రాంతాల్లోనూ ప్రజలు కూటమికి సంపూర్ణ మద్దతు ప్రకటించారని, ఈ ఏకపక్ష ప్రజాభిప్రాయాన్ని ప్రతిపక్ష వైసీపీ జీర్ణించుకోలేక తప్పుడు ప్రచారం చేస్తోందని ఆయన విమర్శించారు. పార్టీ ప్రాతిపదికన జరిగిన పోరు ముగిసిందని, ఇక గ్రామాల్లో అభివృద్ధి ధ్యేయంగా జరిగే పంచాయతీ ఎన్నికల్లోనూ అదే విజయ స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. పంచాయతీలు పార్టీ గుర్తులతో సంబంధం లేకుండా జరుగుతాయని, కాబట్టి అక్కడ రాజకీయ ఘర్షణలకు తావులేకుండా ఏకగ్రీవాలు జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి సూచించారు. గ్రామాలు ఏకగ్రీవమైతే ప్రభుత్వం అందించే ప్రత్యేక ఆర్థిక నజరానాలు అభివృద్ధి పనులకు ఎంతగానో ఉపయోగపడతాయని వివరించారు. గతంలో కనీస నజరానా రూ.5 లక్షలుగా ఉంటే దానిని ఇప్పుడు రూ.15 లక్షలకు, గరిష్ఠ నజరానాను రూ.20 లక్షల నుంచి రూ.50 లక్షలకు పెంచిన విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆదేశించారు. 5 వేల లోపు జనాభా ఉన్న పంచాయతీలకు రూ.15 లక్షలు, 5 వేల నుంచి 10 వేల మధ్య జనాభా ఉంటే రూ.25 లక్షలు, 10 వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న పంచాయతీలకు రూ.50 లక్షల ప్రోత్సాహకం అందుతుందని ఆయన గుర్తుచేశారు.

గ్రామ స్థాయిలో పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు నాయకులు తీవ్ర పట్టుదలతో ఉంటారని, అటువంటి చోట్ల నేతలతో సంప్రదింపులు జరపాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలపై ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. నాయకుల మధ్య పంతాలు, వ్యక్తిగత పట్టింపులకు తావులేకుండా ఐక్యతను ప్రదర్శించాలని సూచించారు. జడ్పీ ఎన్నికల ఫలితాల అనంతరం ప్రత్యర్థి పార్టీ పోటీ చేసేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదని పేర్కొన్న సీఎం, అదే సమయంలో తమ పార్టీలోని నేతలే రెండు వర్గాలుగా విడిపోయి పోటీపడే పరిస్థితి రాకుండా చూసుకోవాలని హెచ్చరించారు. నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు స్థానిక నాయకులను సమన్వయం చేసుకుంటూ, గ్రామాల సమగ్ర వికాసానికి ఏకగ్రీవాలే మార్గమని ప్రజలను ఒప్పించాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

జనసేన శ్రేణులకు పూర్తి స్వేచ్ఛ..

మొదటిపేజీ తరువాయి

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ముందుకొచ్చే జనసేన శ్రేణులను పార్టీలోని నాయకులు ఎవరూ అడ్డుకోకూడదని పవన్ కల్యాణ్ కరాఖండిగా ఆదేశాలు జారీ చేశారు. స్థానిక స్థాయిలో ప్రజాసేవ చేయాలనే ఆసక్తి, ప్రజల మద్దతు ఉన్న ప్రతి ఒక్కరికీ అవకాశం దక్కాలన్నదే తమ విధానమని పేర్కొన్నారు.మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల తరహాలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి స్థానాల పంపకాలు (సీట్ల సర్దుబాటు) ఉండవని పవన్ కల్యాణ్ తేల్చిచెప్పారు. పంచాయతీ ఎన్నికలు రాజకీయ పార్టీలకు అతీతంగా, స్థానిక సంస్థలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో జరిగే ఎన్నికలని ఆయన గుర్తుచేశారు. ఈ క్రమంలో పోటీ చేయాలనుకునే ప్రతి పౌరుడికి నామినేషన్ దాఖలు చేసే పూర్తి హక్కు ఉంటుందన్నారు.

జనసేన పార్టీ ఎల్లప్పుడూ ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తుందని, రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తి స్ఫోచ్ఛాపూరిత వాతావరణంలో, నిష్పక్షపాతంగా జరగాలని ఆకాంక్షిస్తున్నట్లు పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడేందుకు పార్టీ శ్రేణులు బాధ్యతాయుతంగా ముందుకు సాగాలని సూచించారు.

పోస్టులో ఇంటికే కొత్త అడంగల్

మొదటిపేజీ తరువాయి

నేరుగా యజమానుల నివాసాలకే పోస్టు ద్వారా పంపాలని నిశ్చయించింది. ఈ నిర్ణయంతో భూ యజమానులకు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే అవస్థలు తప్పనున్నాయి.

ఈ మేరకు భూ పరిపాలన శాఖ ముఖ్య కమిషనర్ (సీసీఎల్ఏ) జి. జయలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతి నెలా 26 నుంచి 30వ తేదీ మధ్య ఈ పత్రాల పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందని, ప్రస్తుత నెల నుంచే ఈ విధానం అమల్లోకి వస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాన్ని నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్లు, ఆర్డీవోలు, సబ్-కలెక్టర్లను ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ 1 నుంచి నవంబర్ 15 మధ్య సుమారు 31,000 లావాదేవీ (ట్రాన్సాక్షన్), సవరణ (కరెక్షన్) మ్యుటేషన్ దరఖాస్తులు నమోదయ్యాయి. వీరికి సంబంధించిన సవరించిన అడంగల్ ప్రతులను నవంబర్ 26 నుంచి 30వ తేదీ లోపు పంపిణీ చేయనున్నారు.తహసీల్దార్ ఆమోదం లభించినప్పటికీ, అడంగల్ ప్రతులు అందడంలో జాప్యం జరుగుతోందని 'ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్' (ఐవీఆర్ఎస్) ద్వారా అందిన ఫీడ్‌బ్యాక్‌లో 40 నుంచి 50 శాతం మంది యజమానులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం తాజా నిర్ణయం తీసుకుంది.

పంపిణీలో ఎలాంటి ఆటంకాలు ఎదురవ్వకుండా, మ్యుటేషన్ దరఖాస్తుల్లో శాశ్వత చిరునామాతో పాటు ప్రస్తుత సమాచార మార్పిడి (కరెస్పాండెన్స్) చిరునామాను కూడా తప్పనిసరిగా నమోదు చేయనున్నారు. ఈ నూతన విధానం ద్వారా రెవెన్యూ సేవల్లో వేగం, పారదర్శకత మెరుగుపడతాయని అధికారులు ఆశిస్తున్నారు.

మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం గళమెత్తాలి

మొదటిపేజీ తరువాయి

కేంద్ర ప్రభుత్వం విస్తృతంగా నిర్వహిస్తున్న డ్రగ్స్ వ్యతిరేక ప్రచారానికి మద్దతు ఇవ్వాలని కోరారు.సమాజంలో, ముఖ్యంగా యువతలో డ్రగ్స్ వినియోగంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రభాస్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంయుక్తంగా 'హైదరాబాద్ వాక్స్ నషా ముక్త్ భారత్' (ఎఎనవతీఖిఎఖిఎ ఔఖిశ్రీఎం ఛీఖింఘ్ముు వీబన్ దీఘ్ముతీఖీ) కార్యక్రమానికి సంబంధించిన ప్రత్యేక టీషర్ట్‌లను ఆవిష్కరించారు.దేశాన్ని మాదకద్రవ్యాల రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలనే ప్రధాన సందేశాన్ని ఈ ప్రచారం చాటిచెబుతోంది. ఈ సందర్భంగా "మాదకద్రవ్యాల రహిత భారత్ కోసం మనమందరం గళమెత్తుదాం!" అంటూ పిలుపునిచ్చారు. యువతలో విపరీతమైన అభిమానం ఉన్న ప్రభాస్ వంటి అగ్ర నటుడు ఈ అవగాహన ఉద్యమానికి మద్దతు తెలపడం ద్వారా సమాజంలో మరింత సానుకూల ప్రభావం పడుతుందని భావిస్తున్నారు.

బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు ఆధ్యాత్మిక సంప్రదాయాలపై అవగాహన లేదు

మొదటిపేజీ తరువాయి



బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకుల్లో కులతత్వం, పురుషాధిక్య భావజాలం, దురాశ ఉన్నాయని విమర్శించారు.ఆదివారం సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో అర్ధనారీశ్వర శిల్పానికి సంబంధించిన చిత్రాన్ని పంచుకుంటూ రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయాల లోతుల్లోకి వెళ్లేకొద్దీ ప్రేమ, సమానత్వం, పరస్పర అనుబంధం వంటి విలువలు స్పష్టమవుతాయని పేర్కొన్నారు. అయితే బీజేపీ, ఆర్ఎస్ఎస్ మద్దతుదారులకు ఈ విషయాలు అర్థం కావడం లేదని విమర్శించారు.భయం, కోపం, ద్వేషం అనే మూడు భావాలు వలలుగా మారి వారి హృదయాలను కప్పేశాయని, అందుకే వారు ప్రేమను వ్యక్తపరచలేకపోతున్నారని రాహుల్ పేర్కొన్నారు. నిజమైన హిందువుగా వారిని ఆ భావజాలం నుంచి బయటపడేయడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు.ఇటీవల తన తల్లి సోనియాగాంధీ ఆత్మకథ బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో తల్లిదండ్రుల అనుబంధం గురించి రాహుల్ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేతలు విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలోనే ఆయన అర్ధనారీశ్వర శిల్పాన్ని ప్రస్తావిస్తూ తనదైన శైలిలో స్పందించారు.

నీట్-పీజీ కౌన్సెలింగ్ గందరగోళం..

మొదటిపేజీ తరువాయి

పాటు రాష్ట్రాల కోటాలోనూ ఏకకాలంలో సీట్లు పొంది, వాటిని నిలుపుకోవడమే ఈ సమస్యకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఈ పరిణామంతో, కొత్తగా ప్రవేశపెట్టిన 'ఫ్లోట్' విధానంలో మార్పులు చేసే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది.

నీట్-పీజీ అభ్యర్థుల కోసం పనిచేసే 'సార్థ' (ూూూ.ఽనూూ) యాప్ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, రెండో రౌండ్ తర్వాత దేశవ్యాప్తంగా 10,105 పీజీ మెడికల్ సీట్లు బ్లాకింగ్ కేటగిరీలో ఉన్నాయి. ఆల్ ఇండియా కౌన్సెలింగ్ (వీజజ)తో పాటు, వేరే కౌన్సెలింగ్‌లోనూ సీటు పొందిన అభ్యర్థుల వద్ద ఉన్న సీట్లను ఇలా గుర్తించారు. ఈ వివరాలను డాక్టర్ కపిల్ దేవ్ సోషల్ మీడియా ద్వారా బయటపెట్టగా, వైద్య సామాజిక కార్యకర్త డాక్టర్ నచికేత్ భాటియా కూడా ఈ సమస్య తీవ్రతను ప్రస్తావించారు. అత్యధికంగా ఎండీ జనరల్ మెడిసిన్‌లో 1,026, ఎంఎస్ ఆబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీలో 861, ఎంఎస్ జనరల్ సర్జరీలో 786 సీట్లు బ్లాక్ అయినట్లు డేటా స్పష్టం చేస్తోంది.

ఈ ఏడాది కొత్తగా ప్రవేశపెట్టిన 'ఫ్లోట్' విధానం విద్యార్థులకు రెండు సీట్లను ఒకేసారి నిలుపుకునే అవకాశం కల్పిస్తోందని కౌన్సెలింగ్ ప్రక్రియతో సంబంధం ఉన్న ఓ సీనియర్ అధికారి తెలిపారు. కేటాయించిన సీటును ఉంచుకుంటూనే, మెరుగైన సీటు కోసం ప్రయత్నించేందుకు ఈ విధానం వీలు కల్పిస్తుంది. అయితే ఆల్ ఇండియా, రాష్ట్రాల కౌన్సెలింగ్‌లు వేర్వేరుగా జరుగుతుండటంతో, అభ్యర్థులు రెండింటిలోనూ 'ఫ్లోట్' ఆప్షన్ ఎంచుకుని రెండు సీట్లను బ్లాక్ చేస్తున్నారని ఆయన వివరించారు.భవిష్యత్తులో ఈ సమస్యను నివారించేందుకు 'ఫ్లోట్' విధానాన్ని కేవలం మొదటి రౌండ్‌కు మాత్రమే పరిమితం చేసే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోందని ఆ అధికారి తెలిపారు. రెండో రౌండ్ నుంచే కేటాయించిన కాలేజీలో భౌతికంగా చేరడాన్ని తప్పనిసరి చేసే అంశాన్ని యోచిస్తున్నట్లు చెప్పారు. మూడో రౌండ్ కౌన్సెలింగ్ పూర్తయ్యాక పరిస్థితిని సమీక్షించి తుది నిర్ణయం తీసుకుంటామని అన్నారు. కాగా, ఈ గందరగోళం నేపథ్యంలో రెండో రౌండ్ ఫలితాలను 24 గంటలు వాయిదా వేసి, ఒక సీటును వదులుకునేందుకు అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ డిమాండ్ చేసింది.

పెట్టుబడులు, ఉద్యోగాలపై చర్చకు సిద్ధమా?

మొదటిపేజీ తరువాయి

వెల్లడిస్తూ ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్రంలో వివిధ రంగాలకు చెందిన అంతర్జాతీయ, జాతీయ స్థాయి అగ్రశ్రేణి సంస్థలు పెట్టుబడులు పెట్టాయని, తద్వారా వేలాది మంది యువతకు ఉద్యోగావకాశాలు లభించాయని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యువత భవిష్యత్తు కోసం పరిశ్రమలను రప్పించే ప్రయత్నం చేస్తుంటే, గత పాలకులు ప్రాజెక్టులను అడ్డుకోవడానికి న్యాయస్థానాల్లో పిటిషన్లు వేశారని, ఆ తర్వాత మళ్లీ ప్రాజెక్టుల క్రెడిట్ తమ ఖాతాలో వేసుకునేందుకు ప్రయత్నించారని ఆయన విమర్శించారు.ఈ సందర్భంగా 2024-26 కాలానికి సంబంధించిన పారిశ్రామిక ప్రగతి వివరాలను మంత్రి పంచుకున్నారు. అందులో గూగుల్ (రూ. 1,33,000 కోట్లు), ఏఎం/ఎన్ఎస్ ఇండియా (రూ. 1,36,000 కోట్లు), బ్రూక్‌ఫీల్డ్ (రూ. 1,06,000 కోట్లు), రిలయన్స్ (రూ. 43,000 కోట్లు), రెన్యూ, వారీ, ప్రీమియర్ ఎనర్జీస్, అల్ట్రాటెక్, దాల్మియా భారత్, అమరావతి క్వాంటమ్ వ్యాలీ, టాటా, ఐబీఎం, కాగ్నిజెంట్ తదితర సంస్థల ప్రాజెక్టులు వివిధ దశల్లో (కమిషన్డ్, నిర్మాణంలో, ఆపరేషనల్) ఉన్నట్లు ఆ జాబితాలో చూపించారు.

ఈ వివరాలను ప్రస్తావిస్తూ.. "ఇది మా ట్రాక్ రికార్డ్. పరిశ్రమల పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన మరియు రాష్ట్ర అభివృద్ధిపై పూర్తిస్థాయిలో చర్చించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. నా సవాల్‌ను స్వీకరించడానికి మీరు సిద్ధమేనా?" అంటూ జగన్‌ను ఉద్దేశించి మంత్రి నారా లోకేశ్ ప్రశ్నించారు.

నేడు నూతన మున్సిపల్ పాలకవర్గాల తొలి సమావేశాలు !

అమరావతి:

ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణ స్థానిక సంస్థల నూతన పాలకవర్గాలు కొలువుదీరడానికి రంగం సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 13 నగరపాలక సంస్థలు (కార్పొరేషన్లు), 87 పురపాలక సంఘాలు (మున్సిపాలిటీలు/నగర పంచాయతీలు) కలిపి మొత్తం 100 పట్టణ స్థానిక సంస్థల తొలి సమావేశాలను సోమవారం (నవంబర్ 23) నిర్వహించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ఆదివారం అధికారికంగా నోటిఫికేషన్ విడుదల చేసింది.

చట్టబద్ధమైన నిబంధనల ప్రకారం నూతనంగా ఎన్నికైన ప్రతినిధుల ఐదేళ్ల పదవీకాలం ఈ తొలి సమావేశం జరిగిన తేదీ నుంచే ప్రారంభమవుతుంది. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్ల చట్టం 1994 లోని సెక్షన్ 7(1)(ఎ), అలాగే ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టం 1965 లోని సెక్షన్ 20(1)(ఎ) నిబంధనల మేరకు తొలి సమావేశం నిర్వహించిన రోజు నుంచే పాలకవర్గాల పదవీకాలం అధికారికంగా మొదలవుతుందని రాష్ట్ర ఎన్నికల సంఘం తన ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో నవంబర్ 23వ తేదీని ప్రథమ సమావేశాల నిర్వహణకు నిర్ణయించారు. రాష్ట్రంలోని విశాఖపట్నం, విజయవాడ, విజయనగరం, ఏలూరు, మచిలీపట్నం, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం నగర పాలక సంస్థలతో పాటు రాష్ట్రంలోని 87 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లోనూ ఒకే రోజు ఈ సమావేశాలు జరుగుతాయి. ఆయా సమావేశాల్లో నూతనంగా ఎన్నికైన మేయర్లు, ఛైర్‌పర్సన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, వార్డు సభ్యులు చట్ట ప్రకారం పదవీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

ప్రమాణ స్వీకారోత్సవాల అనంతరం డిప్యూటీ మేయర్లు, వైస్ ఛైర్‌పర్సన్ల ఎన్నిక ప్రక్రియను చేపట్టనున్నారు. చట్ట ప్రకారం డిప్యూటీ మేయర్ లేదా వైస్ ఛైర్‌పర్సన్ల ఎన్నికను ప్రథమ సమావేశంలో గానీ, లేదా ఆ తేదీ నుంచి రెండు వారాల వ్యవధిలో గానీ నిర్వహించాల్సి ఉంటుంది. అయితే రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం సోమవారమే ఈ ఎన్నికలను కూడా పూర్తి చేయాలని నిర్ణయించారు.ఈ నేపథ్యంలో అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీల కమిషనర్లు మొదటి సమావేశాల నిర్వహణకు, నూతన సభ్యుల ప్రమాణ స్వీకారానికి, అలాగే డిప్యూటీ మేయర్లు, వైస్ ఛైర్‌పర్సన్ల ఎన్నిక ప్రక్రియను సజావుగా పూర్తి చేయడానికి అవసరమైన అన్ని అధికారిక ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. నవంబర్ 23 నుంచి ప్రారంభమయ్యే ఈ నూతన పాలకవర్గాలు వచ్చే ఐదేళ్ల పాటు స్థానిక సంస్థల పాలనను కొనసాగించనున్నాయి.

90 సీట్లు, కోటి ఓట్లు సాధిస్తాం

మొదటిపేజీ తరువాయి



జరిగిన టీపీసీసీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ, సలహా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 92,35,833 ఓట్లు సాధించి 64 స్థానాలు గెలుచుకుందని, మిత్రపక్షమైన సీపీఐ ఒక స్థానం దక్కించుకుందని సీఎం గుర్తుచేశారు. గతంలో టీడీపీ, బీఆర్ఎస్ పార్టీలు వరుసగా రెండు పర్యాయాలు గెలిచినట్లే, కాంగ్రెస్ కూడా మళ్లీ గెలిచి పదేళ్ల పాటు అధికారంలో ఉంటుందని చెప్పారు. 2024 ఎన్నికలకు ముందే బీజేపీ 240 సీట్లకు మించి గెలవదని తాను చెప్పిన విషయం నిజమైందని పేర్కొన్నారు.ప్రభుత్వంపై బీఆర్ఎస్ అసత్య ప్రచారాలు చేస్తోందని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఇదే సమయంలో పార్టీ నాయకులకు కూడా ఆయన స్పష్టమైన హెచ్చరిక చేశారు. ప్రభుత్వంపై బహిరంగంగా నెగెటివ్ వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని, ఎవరు ఏం మాట్లాడుతున్నారో పార్టీ వద్ద పూర్తి సమాచారం ఉందని తెలిపారు. పార్టీ లైన్‌లో నడిచే వారికి భవిష్యత్తులో తగిన గుర్తింపు లభిస్తుందని చెప్పారు.సంక్రాంతి పండుగ తర్వాత ప్రభుత్వం నేరుగా ప్రజల్లోకి వెళ్లనుందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని చెప్పారు. తెలంగాణలో చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శంగా నిలిచిందని, దీని ఆధారంగానే దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే కేంద్రానికి లేఖ రాశారని ఆయన వివరించారు.

యలహంక ప్యాలెస్ కు వెళ్లకుండా షర్మిలను అడ్డుకున్న పోలీసులు...

బెంగళూరు ఎయిర్‌పోర్టు వద్ద వైఎస్ షర్మిల కాన్వాయ్ అడ్డగింత

ఎలహంక ప్యాలెస్‌లోకి ప్రవేశం లేదంటూ పోలీసుల స్పష్టీకరణ

కోర్టు ఆదేశాల నేపథ్యంలో నగరంలోని హోటల్‌కు షర్మిల తరలింపు

ప్యాలెస్ లీజు వివాదంపై కోర్టును ఆశ్రయించిన సిలికాన్ బిల్డర్స్

కేసు తదుపరి విచారణను డిసెంబర్ 19కి వాయిదా వేసిన కోర్టు

బెంగళూరు, బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను కర్ణాటక పోలీసులు అడ్డుకున్నారు. కుటుంబ సమేతంగా నగరానికి చేరుకున్న ఆమెను జగన్ నివాసం ఉంటున్న యలహంక ప్యాలెస్ వైపు వెళ్లకుండా పోలీసులు నిలువరించారు. న్యాయస్థానం ఆదేశాలు ఉన్నందున



ప్యాలెస్‌లోకి ప్రవేశించడానికి అనుమతి లేదని స్పష్టం చేస్తూ, ఆమె కాన్వాయ్‌ను దారిమళ్లించారు. ఈ క్రమంలో విమానాశ్రయం వెలుపల పోలీసులతో షర్మిల వాగ్వాదానికి దిగడంతో కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.కుటుంబంలో జరగనున్న వివాహ ఏర్పాట్లకు సంబంధించి షర్మిల తన తల్లి వైఎస్ విజయమ్మ, కుమారుడు, కోడలితో కలిసి బెంగళూరు చేరుకున్నారు. అయితే విమానాశ్రయం నుంచి వాహనాల్లో బయలుదేరిన వెంటనే పోలీసులు వారిని అడ్డుకున్నారు. యలహంక వైపు వెళ్లే మార్గాన్ని కాదని, వాహనాలను బెంగళూరు నగరం వైపు మళ్లించారు. కోర్టు ఆదేశాలను పాటించాలని సూచిస్తూ ఆమెను నగరంలోని ఒక ప్రైవేట్ హోటల్‌కు తరలించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా విమానాశ్రయంతో పాటు యలహంక ప్యాలెస్ పరిసరాల్లో పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ వివాదం వెనుక న్యాయపరమైన అంశాలు ఉన్నాయి. షర్మిల పర్యటన నేపథ్యంలో, జగన్ వర్గం తరఫున సిలికాన్ బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి భీమిశెట్టి రమేశ్ బాబు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వాదనలను పరిశీలించిన న్యాయస్థానం.. వైఎస్ షర్మిల గానీ, ఆమె అనుచరులు గానీ యలహంక ప్యాలెస్‌లోకి ప్రవేశించకూడదంటూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను డిసెంబర్ 19వ తేదీకి వాయిదా వేసింది. ఈ కోర్టు ఆదేశాలను అమలు చేయడంలో భాగంగానే పోలీసులు విమానాశ్రయం వద్ద షర్మిలను అడ్డుకుని వెనక్కి పంపారు.

అంబేద్కర్ కి అవమానమా

- ఫ్లెక్సీ మాయలో విగ్రహం మాయం
- రాజ్యాంగ నిర్మాతకి అడ్డుకట్ట
- నాయకుల ప్రచార పిచికి హద్దులేదా
- అంబేద్కర్ విగ్రహాన్ని కప్పేసిన ,,ఫ్లెక్సీ సిగ్గు లేదా
- సీసీ కెమెరాలకే కళ్ళు మూసిన ఫ్లెక్సీ
- అంబేద్కర్ పేరు చెప్పి ఓట్లు ఆయన విగ్రహానికి అవమానమాము
- డిఎస్పి పెట్టిన కెమెరాకు కూడా అడ్డం మెగా వ్యవస్థకు బ్రేక్
- మహనీయునికి గౌరవం లేదు
- ప్రచారానికి ప్రాధాన్యం స్థానికులు ఆగ్రహం
- ఫ్లెక్సీ వెంటనే తొలగించాలని డిమాండ్
- అంబేద్కర్ విగ్రహానికే అడ్డు..!









వెంకటాపూర్ నవంబర్ 22 (పీపుల్స్ న్యూస్) :భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కు ఘోర అవమానం జరిగిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అంబేద్కర్ విగ్రహం కనిపించకుండా అడ్డంగా ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. మహనీయుల విగ్రహాలకు గౌరవం ఇవ్వాల్సిన నాయకులే ఇలా వ్యవహరించడంపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అంబేద్కర్ విగ్రహం ముందు అడ్డంగా ఫ్లెక్సీ ఏర్పాటు చేయడంతో విగ్రహం పూర్తిస్థాయిలో కనిపించని పరిస్థితి ఏర్పడింది. నాయకులు తమ ప్రచారం కోసం ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవడంలో తప్పులేదని, అయితే మహనీయుల విగ్రహాల గౌరవానికి భంగం కలిగించేలా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ విలువల గురించి ప్రసంగించే నాయకులు ఆయన విగ్రహం విషయంలో కనీస గౌరవం పాటించకపోవడం విమర్శలకు తావిస్తోంది. మరోవైపు ప్రజల భద్రత కోసం పోలీసు శాఖ ఆధ్వర్యంలో డీఎస్పీ ప్రారంభించిన సీసీ కెమెరాకు కూడా ఈ ఫ్లెక్సీ అడ్డుగా మారింది. నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల గుర్తింపు కోసం ఏర్పాటు చేసిన కెమెరా ముందు ఫ్లెక్సీ ఉండటంతో నిఘా వ్యవస్థకు ఆటంకం కలిగే పరిస్థితి నెలకొంది. ప్రజల భద్రత కోసం ఏర్పాటు చేసిన కెమెరా విషయంలోనూ నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ప్రచార ఆర్భాటానికి ప్రాధాన్యత ఇచ్చే నాయకులు మహనీయుల విగ్రహాల గౌరవాన్ని కూడా కాపాడాలని స్థానికులు హితవు పలుకుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అంబేద్కర్ విగ్రహం కనిపించేలా ఫ్లెక్సీని తొలగించాలని, సీసీ కెమెరా నిరంతర పర్యవేక్షణకు ఎలాంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ వ్యవహారంపై అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

చలికి వణికిపోతున్న లక్ష్మీదేవిపేట..!



- దట్టంగా కమ్మేసిన పొగమంచు.. రోడ్లన్నీ మంచు మయం
- వెంకటాపూర్ మండలంలో చలి తీవ్రత పెరిగింది
- ఉదయం 9 గంటల వరకు వీడని మంచు.. వాహనదారుల అవస్థలు

వెంకటాపూర్ లక్ష్మీదేవిపేట, నవంబర్ 22 (పీపుల్స్ న్యూస్) :వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేటలో ఆదివారం ఉదయం దట్టమైన పొగమంచు కమ్మేసింది. ఊరంతా మంచు దుప్పటి కప్పేసినట్లుగా మారిపోయింది. ఎదురుగా ఉన్న ఇళ్లు, చెట్లు, వాహనాలు కూడా కనిపించనంతగా మంచు కురిసింది. ఉదయం 9 గంటల వరకు మంచు వీడకపోవడంతో గ్రామస్తులు ఇళ్ల నుంచి బయటకు రాలేకపోయారు. పొలాలకు వెళ్లే రైతులు, స్కూలుకు వెళ్లే పిల్లలు, ఉద్యోగాలకు వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్లపై వాహనదారులు లైట్లు వేసుకుని నెమ్మదిగా ప్రయాణించారు.
ఈ ఏడాదిలో ఇంత దట్టంగా మంచు కురవడం ఇదే తొలిసారని గ్రామస్తులు చెబుతున్నారు. రోజురోజుకూ చలి తీవ్రత పెరుగుతుండటంతో వృద్ధులు, చిన్న పిల్లలు జాగ్రత్తగా ఉండాలని స్థానికులు సూచిస్తున్నారు.

ఆగి ఉన్న ట్రాక్టర్ ను బైక్ తో ఢీకొట్టిన రైతు

- కూరగాయల కోసం వెళ్లి తిరిగిరాని లోకానికి వెళ్లిన మార్క సదయ్య

వెంకటాపూర్ గుర్రంపేట నవంబర్ 22 (పీపుల్స్ న్యూస్) :
గుర్రంపేట గ్రామానికి చెందిన మార్క సదయ్య నిన్న సాయంత్రం సుమారు 7 గంటలకు గుర్రంపేట నుండి పెద్దాపూర్ లో జరుగుతున్న కూరగాయల మార్కెట్ కు కూరగాయల కోసమని బైక్ పై వెళ్తున్న క్రమంలో ఘోర రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు.బావసింగ్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో సబ్ స్టేషన్ వద్ద రోడ్డు ప్రక్కన ఎటువంటి హెచ్చరిక సూచికలు లేకుండా, లైట్లు కూడా వేయకుండా నిర్లక్ష్యంగా నిలిపి ఉంచిన ట్రాక్టర్ ను సదయ్య నడుపుతున్న బైక్ వెనుక భాగం నుండి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సదయ్యకు ఛాతి భాగంలో బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మరణించడం జరిగింది.
కూరగాయలు తెచ్చుకుని కుటుంబాన్ని పోషించుకుందామని బైక్ పై బయలుదేరిన సదయ్య ఇంటికి తిరిగిరాకపోవడంతో గుర్రంపేట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతునికి భార్య, ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబ పెద్ద దిక్కును కోల్పోవడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.
మృతుని కుమారుడైన మార్క వెంకటేష్ ఫిర్యాదు మేరకు, రోడ్డు పక్కన ఎటువంటి హెచ్చరిక సూచికలు లేకుండా నిర్లక్ష్యంగా వాహనాన్ని నిలిపిన ట్రాక్టర్ యజమాని అలాగే ట్రాక్టర్ డ్రైవర్లపై కేసు నమోదు చేయడం జరిగింది.
పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.చీకటి సమయంలో రోడ్డు పక్కన ఎటువంటి హెచ్చరిక లేకుండా నిలిపిన వాహనాల వల్లే ఇలాంటి
ప్రాణాలు పోతున్నాయని
గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
ఇకనైనా అధికారులు కఠినంగా వ్యవహరించాలని
డిమాండ్ చేస్తున్నారు.



రామప్ప దేవాలయాన్ని సందర్శించిన భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు





వెంకటాపూర్ రామప్ప నవంబర్ 22 (పీపుల్స్ న్యూస్) :ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు సందర్శించారు.
ఆయన వెంట వెంకటాపూర్ ఎస్ఐ చల్ల రాజు, సిఐ కరుణాకర్ రామప్ప గైడ్ గోరంటాల విజయ్ ఉన్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ సంపత్ రావు ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రామప్ప గైడ్ గోరంటాల విజయ్ ఆలయ శిల్పకళా విశిష్టతను, రామప్ప చరిత్రను డీఎస్పీ కి వివరించారు. ఫోటోలో కనిపిస్తున్నట్లుగా అర్చకులు, గైడ్ విజయ్ కుమార్ తో కలిసి ఆలయాన్ని తిలకించారు.
ఆలయ పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై డీఎస్పీ ఆరా తీశారు. భక్తులకు, పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందికి సూచించారు.
ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, పోలీస్ సిబ్బంది
పాల్గొన్నారు.

పోలీస్ అంటే భయం కాదు.. భరోసా అని నిరూపిస్తున్న ఆఫీసర్

- విధుల నిర్వహణలో నిబద్ధత – ప్రజా సేవలో మానవత్వం
- మొగుళ్ళపల్లి మండల ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఎస్ఐ ముప్పు సురేష్

మొగుళ్ళ పల్లి ప్రతినిధి నవంబర్ 22 (పీపుల్స్ న్యూస్) :
ఖాకీ దుస్తులు వేసుకుంటేనే కఠినంగా ఉండాలనే రూల్ ఎక్కడా లేదని, ఆ ఖాకీ వెనుక కూడా మానవత్వం, సేవా గుణం ఉంటాయని నిరూపిస్తున్నారు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి ఎస్ఐ ముప్పు సురేష్..పోలీస్ శాఖలో ఉన్న విధులను అత్యంత నిబద్ధతతో నిర్వహిస్తూ, ప్రజలకు సేవ చేసే గుణంతో మండల ప్రజల అభిమానాన్ని చూరగొంటున్నారు. పోలీస్ శాఖలో అప్పగించిన ప్రతి విధిని తు.చ. తప్పకుండా నిర్వహించడంలో ముప్పు సురేష్ ముందుంటారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, అక్రమ కార్యకలాపాల అరికట్టడం, రాత్రి గస్తీ నిర్వహణ వంటి విధులన్నింటినీ అత్యంత అప్రమత్తంగా నిర్వహిస్తున్నారు. ఉదయం నుండి అర్ధరాత్రి వరకు స్టేషన్ కే పరిమితం కాకుండా, ఫీల్డ్ లో ఉంటూ..ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటున్నారు. పోలీస్ ఉద్యోగం అంటే కేవలం కేసులు పెట్టడం కాదు..ప్రజలకు సేవ చేయడం అనే సిద్ధాంతాన్ని ఆయన నమ్ముతారు. అందుకే స్టేషన్ కు వచ్చే ప్రతి బాధితుడిని తన కుటుంబ సభ్యుడిలా ఆదరిస్తారు. వృద్ధులు, మహిళలు, పేదల సమస్యలను ప్రత్యేక శ్రద్ధతో వింటూ, వారికి న్యాయం చేసేందుకు కృషి చేస్తారు. ఆయనలోని ఈ సేవా గుణమే మండల ప్రజలను ఆకట్టుకుంటోంది. నేరస్తుల పట్ల, అసాంఘిక శక్తుల పట్ల ఎక్కడా రాజీపడకుండా కఠినంగా వ్యవహరిస్తారు. అదే సమయంలో అమాయకులు, బాధితుల పట్ల మృదువుగా, మానవత్వంతో వ్యవహరిస్తారు. ఈ సమతుల్య పోలీసింగ్ వల్లనే మొగుళ్ళపల్లి మండలంలో నేరాలు గణనీయంగా తగ్గాయని ప్రజలు చెబుతున్నారు. మండలంలోని యువత మత్తు పదార్థాలు, గంజాయి, పేకాట వంటి చెడు వ్యసనాల బారిన పడకుండా ఆయన ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన సదస్సులు పెట్టి, యువతను చైతన్యవంతులను చేస్తున్నారు. యువతకు ఆయన ఒక మార్గదర్శిగా, ఒక అన్నగా మారారు. ఆయన నిజాయితీ, నిబద్ధత, సేవా గుణాన్ని చూసి జిల్లా ఉన్నతాధికారులు సైతం ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రజల నుండి వస్తున్న అభిమానం, అధికారుల నుండి వస్తున్న మన్ననలు ఆయనను మరింత బాధ్యతగా పనిచేసేలా చేస్తున్నాయి. ఇలాంటి ఆఫీసర్లు ఉంటే పోలీస్ శాఖపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని మండల ప్రజలు కొనియాడుతున్నారు. ఇలా విధులను సక్రమంగా నిర్వహిస్తూ, ప్రజాసేవ గుణంతో ముందుకు సాగుతున్న ఎస్ఐ ముప్పు సురేష్ మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని మొగుళ్ళపల్లి మండల ప్రజలు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.



చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి

- ఫతేనగర్‌లో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ సీనియర్ నాయకుడు కాంచి మహేందర్

బాలానగర్ నవంబర్ 22 (పీపుల్స్ న్యూస్) :
చిన్నారుల ఆరోగ్య పరిరక్షణతో పాటు పోలియో మహమ్మారిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని బీజేపీ సీనియర్ నాయకుడు కాంచి మహేందర్ పిలుపునిచ్చారు. ఫతేనగర్‌లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొని ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడి కార్యక్రమం ప్రాము ఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా కాంచి మహేందర్ మాట్లాడుతూ పోలియో వ్యాధి చిన్నారుల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని, అటువంటి వ్యాధి బారిన పడకుండా ముందస్తు రక్షణ కల్పించేందుకు పల్స్ పోలియో కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా రెండు చుక్కల పోలియో మందు వేయించాలని సూచించారు. గతంలో పోలియో కారణంగా ఎంతోమంది చిన్నారులు అంగవైకల్యానికి గురయ్యారని, భవిష్యత్తులో అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని, ఏ ఒక్క చిన్నారికి కూడా పోలియో చుక్కలు వేయించకుండా వదిలిపెట్టకూడదని అన్నారు. పోలియో రహిత సమాజ నిర్మాణం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలందరి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యమే దేశ భవిష్యత్తుకు పునాది అని, ప్రతి బిడ్డకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించేందుకు ఇటువంటి ఆరోగ్య కార్యక్రమాలకు ప్రజలందరూ సహకరించాలని
కాంచి మహేందర్ విజ్ఞప్తి చేశారు.



చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు పోలియో చుక్కలు ఎంతో కీలకం

- బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోలియో చుక్కల కార్యక్రమం..
- చిన్నారికి స్వయంగా చుక్కలు వేసిన కాంగ్రెస్ అధికార ప్రతినిధి మదన్ మోహన్

బాలానగర్ నవంబర్ 22 (పీపుల్స్ న్యూస్) :చిన్నారులను పోలియో మహమ్మారి బారిన పడకుండా కాపాడటంతో పాటు, ఆరోగ్యవంతమైన భావితరాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మదన్ మోహన్ పిలుపునిచ్చారు. ఆదివారం బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారికి స్వయంగా పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా మదన్ మోహన్ మాట్లాడుతూ.. పోలియో వ్యాధి చిన్నారుల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని, అటువంటి వ్యాధి నుంచి పిల్లలను రక్షించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, గతంలో చుక్కలు వేసినప్పటికీ ఈ కార్యక్రమంలో మరోసారి వేయించడం ద్వారా చిన్నారులకు అదనపు రక్షణ లభిస్తుందని తెలిపారు. పోలియో రహిత సమాజ నిర్మాణం ప్రభుత్వంతో పాటు ప్రజలందరి బాధ్యత అని పేర్కొన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండా తమ పిల్లలకు నిర్దేశిత సమయంలో పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ చిన్నారులకు పోలియో చుక్కలు అందించే కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. చిన్నారుల ఆరోగ్యమే దేశ భవిష్యత్తుకు పునాది అని, ప్రతి బిడ్డ ఆరోగ్యంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు వైద్య ఆరోగ్య శాఖ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ
సహకరించాలని పిలుపునిచ్చారు.



సోమవారం, నవంబర్ 23, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 4

విఖారాబాద్‌లో చిరుత కలకలం.. రైతుపై దాడికి యత్నం..



విఖారాబాద్ జిల్లా, నవంబర్ 22 : పరిగి మండలం నస్కల్ శివారులో ఓ రైతుపై చిరుతపులి దాడికి యత్నించడం తీవ్ర కలకలం రేపుతోంది. కృష్ణ అనే రైతు తన పొలం వద్ద పశువులను మేపుతుండగా చిరుతపులి దాడికి యత్నించింది. దీంతో తీవ్ర భయాంభ్రాంతులకు గురైన రైతు వెంటనే కేకలు వేస్తూ పరుగులు తీశాడు. సమీప పొలాల్లో ఉన్న రైతుల వద్దకు చేరుకుని కుప్పకూలిపోయాడు. దీనిని గమనించిన తోటి రైతులు వెంటనే బాధితుడిని ఆస్పత్రికి తరలించారు. పరిగిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు, అటవీ శాఖ అధికారులు హుటాహుటిన నస్కల్ గ్రామానికి చేరుకున్నారు. చిరుతపులి సంచారంపై ఆరా తీస్తున్నారు. గ్రామస్థులు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. కాగా, అక్టోబర్ 22న ఓ రైతుకు చెందిన లేగదూడపై గుర్తుతెలియని జంతువు దాడి చేసింది. మరోవైపు, రెండు మూడు రోజులుగా దోమ మండలం దిర్సంపల్లి సమీపంలోనూ చిరుత సంచరిస్తోంది. దీంతో స్థానికులు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. చిరుతపులిని త్వరగా పట్టుకోవాలని రైతులు, రైతు కూలీలు, ఆయా గ్రామాల ప్రజలు అటవీ శాఖ అధికారులను కోరుతున్నారు.

హైదరాబాద్‌లో వీకెండ్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.. ఒక్కరోజే 288 మందిపై కేసులు



హైదరాబాద్, నవంబరు 22: నగరంలోని సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఒక్కరోజు చేపట్టిన ఈ ప్రత్యేక తనిఖీల్లో మొత్తం 288 మంది మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వీరిలో 241 మంది బైక్ రైడర్లు, 12 మంది ఆటో డ్రైవర్లు, 34 మంది కార్ డ్రైవర్లు, ఒక హెవీ వెహికల్ డ్రైవర్ ఉన్నారు. బీఏసీ పరీక్షల్లో 231 మందికి 36 నుంచి 200 ఎంజీ, 37 మందికి 201 నుంచి 300 ఎంజీ, మరో 20 మందికి 301 నుంచి 550 ఎంజీ వరకు ఆల్కహాల్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పట్టుబడిన 288 మందిని కోర్టులో హాజరుపరచేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. ముఖ్యంగా మద్యం మత్తులో డ్రైవింగ్ చేసి ప్రమాదాలకు కారణమై ప్రాణనష్టం కలిగిస్తే భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 105 కింద కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. గత వారం రోజుల్లో డ్రంక్ అండ్ డ్రైవ్‌కు సంబంధించిన 218 కేసులను కోర్టులు పరిష్కరించినట్లు వెల్లడించారు. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, మద్యం సేవించిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపవద్దని పోలీసులు సూచించారు.

కోయిల్‌సాగర్ నీటిని కొడంగల్‌కు తరలిస్తే సహించేది లేదు : మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



హైదరాబాద్, నవంబరు 22:కోయిల్‌సాగర్ నీటిని కొడంగల్‌కు తరలిస్తే సహించేది లేదు అని మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ కోసం రెండు జిల్లాల్లో నీళ్ల చిచ్చుపెట్టారు. కొడంగల్ నియోజకవర్గానికి తాగునీటి అవసరాల కోసం ఏకంగా రూ.490 కోట్లతో ప్రత్యేక పైప్‌లైన్ కోసం గుట్టుగా పరిపాలన అనుమతులు మంజూరు కావడం పాలమూరు జిల్లా లో ప్రకంపనలు సృష్టిస్తున్నది.ఈ నేపథ్యంలో ఆదివారం ఆయన మీడియా సమావేశంలో రాజేందర్ రెడ్డి మాట్లాడారు. నారాయణపేట, దేవరకద్ర రైతుల ప్రయోజనాలను దెబ్బతీయొద్దన్నారు. మూడు రోజుల్లో నీటి తరలింపు ప్రక్రియను నిలిపివేస్తున్నట్లు ప్రకటించాలి. లేదంటే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు

యాదగిరిగుట్టకు పోటెత్తిన భక్తజనం.. ధర్మ దర్శనానికి 3 గంటల సమయం



యాదాద్రి భువనగిరి: కార్తీకమాసం.. ఆదివారం సెలవు కలిసిరావడంతో యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసింది. స్వామివారి దర్శనం కోసం ఉదయం నుంచే భక్తులు భారీ సంఖ్యలో భక్తులు పోటెత్తారు. భక్తులు తరలిరావడంతో కొండపై, క్యూలైన్లలో సందడి నెలకొంది. ధర్మ దర్శనానికి సుమారు మూడు గంటల సమయం పడుతుండటంతో భక్తులు వేచి ఉండాల్సి వచ్చింది.రద్దీ కారణంగా కొండపైకి వెళ్లే మార్గంలో వాహనాలు బారులు తీరాయి. రద్దీకి అనుగుణంగా ఎస్పీఎఫ్ సిబ్బంది వాహనాలను కొండపైకి అనుమతిస్తున్నారు. క్యూలైన్లు, ఆలయ పరిసరాలు భక్తులతో నిండిపోయాయి.

కార్తీకమాసం సందర్భంగా సత్యనారాయణస్వామి వ్రత మండపంలోనూ భక్తుల రద్దీ కొనసాగింది. పెద్ద సంఖ్యలో భక్తులు వ్రతాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. కొండపైన దీపారాధన చేసి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు.

సెలవు రోజు కావడంతో యాదాద్రిలో భక్తుల సందడి కనిపించింది.

సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్సీ దాసోజ్ శ్రవణ్ కుమార్ బహిరంగ లేఖ

హైదరాబాద్, నవంబరు 22: తెలంగాణ విద్యార్థుల స్థానికత హక్కులను కాలరాయొద్దని, స్వార్థపూరిత ఇంటర్మీడియట్ రద్దు నిర్ణయాన్ని నిలిపివేయాలని కోరుతూ ఎమ్మెల్సీ దాసోజ్ శ్రవణ్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.ఇంటర్మీడియట్‌ను రద్దు చేసి 9 నుండి 12వ తరగతి వరకు ఒకే బడిగా మారిస్తే తెలంగాణ విద్యార్థుల స్థానికతపై రేవంత్ ప్రభుత్వం దాడి చేసినట్లేనని ఆయన లేఖలో పేర్కొన్నారు. నాలుగేళ్ల కార్పొరేట్ హాస్టల్ ప్యాకేజీ కొంటే ఇతర రాష్ట్రాల విద్యార్థులు సైతం చట్టబద్ధంగా 'తెలంగాణ లోకల్' అయిపోయి, మన బిడ్డల మెడికల్, ఇంజనీరింగ్ సీట్లు తన్నుకుపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.లోకల్ హోదా పుట్టుకతో కాకుండా ప్రవేశ పరీక్షకు ముందు వరుసగా 4 ఏళ్లు ఎక్కడ చదివారనే దానిపైనే ఆధారపడి ఉంటుందని లేఖలో



దాసోజ్ శ్రవణ్ కుమార్ స్పష్టం చేశారు. తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తును శాశ్వతంగా దెబ్బతీసే ఈ చట్టపరమైన ఇంటర్మీడియట్ రద్దు ప్రమాదాన్ని నివారించాలని లేఖలో కోరారు.ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, తల్లిదండ్రులతో కనీస చర్చ లేకుండా తీసుకున్న ఇంటర్మీడియట్ రద్దు నిర్ణయం వెనుక కార్పొరేట్ కాలేజీల ప్రయోజనాలున్నాయని ఆరోపించారు. నవంబర్ 13న రాసిన తాను బహిరంగ లేఖపై వారం గడిచినా ప్రభుత్వం నుండి ఒక్క సమాధానం కూడా రాలేదని, కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూర్చే ఇంటర్మీడియట్ రద్దు నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఎమ్మెల్సీ దాసోజ్ శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ విషయమై దాసోజు శ్రవణ్ కుమార్ సుదీర్ఘ అంశాలను ప్రస్తావించారు.

సీతారామ కాలువ పనులను అడ్డుకున్న కమలాపురం రైతులు

కారేపల్లి, నవంబర్ 22: సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణ పనులను ఖమ్మం జిల్లా సింగరేణి మండలం కమలాపురం రైతులు ఆదివారం అడ్డుకున్నారు. భూసేకరణకు సంబంధించి 2021లో నిర్ణయించిన పరిహారం కాకుండా, ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రస్తుతం సాగులో ఉన్న వరి, పత్తి పంటలు చేతికొచ్చే వరకు కాలువ పనులు చేపట్టవద్దని పట్టుబట్టారు.సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణం కోసం కమలాపురానికి చెందిన సుమారు 45 మంది రైతుల 54 ఎకరాల భూమిని 2021లో అధికారులు సేకరించి పరిహారం అవార్డు ప్రకటించారు. ఎకరానికి రూ.10.50 లక్షల చొప్పున పరిహారం నిర్ణయించినప్పటికీ, చాలాకాలం డబ్బులు అందకపోవడంతో రైతులు ఆ భూముల్లో సాగు కొనసాగించారు. ఈ ఏడాది ఆగస్టు 25న పరిహారం మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వారు తెలిపారు. అయితే, అప్పటికే భూముల్లో వరి, పత్తి పంటలు సాగు చేయగా ప్రస్తుతం అవి దిగుబడికి వచ్చాయి. ఈ సమయంలో కాలువ నిర్మాణానికి కాంట్రాక్టర్ జేసీబీ యంత్రాలను తీసుకురావడంతో రైతులు అడ్డుకున్నారు. 2021లో నిర్ణయించిన పరిహారం కాకుండా 2026 మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఇదే ప్రాజెక్టు పరిధిలోని మరో మండల రైతులకు ఎకరానికి రూ.19.25 లక్షల పరిహారం ప్రకటించారని, తమకు మాత్రం తక్కువ మొత్తం చెల్లించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు కూడా సమాన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంటలు పూర్తిగా కోసుకునే వరకు కాలువ నిర్మాణ పనులు నిలిపివేయాలని రైతులు స్పష్టం చేశారు. పంట చేతికొచ్చే దశలో పనులు చేపడితే తీవ్రంగా నష్టపోతామని పేర్కొన్నారు.



ఆదేశాలు రాలేదు.. పనులు చేపడతాం

భూముల పరిహారం విషయంలో రైతులు కోర్టును ఆశ్రయించారని నీటిపారుదల శాఖ ఏఈ సందీప్ తెలిపారు. 54 ఎకరాల భూమిని రెవెన్యూ శాఖ తమ శాఖకు అప్పగించిందని, ఈ ఏడాది ఆగస్టులో ప్రభుత్వం పరిహారం రైతుల ఖాతాల్లో జమ చేసిందని వివరించారు. పరిహారం సరిపోలేదని రైతులు కోర్టును ఆశ్రయించినప్పటికీ, తమకు ఎలాంటి ఆదేశాలు అందలేదన్నారు. అందుకే కాలువ నిర్మాణ పనులు చేపట్టేందుకు సిద్ధమయ్యామని తెలిపారు. రైతులు సాగు చేసిన పంటలు పూర్తిగా చేతికొచ్చే వరకు ఖాళీగా ఉన్న భూముల్లో పనులు కొనసాగిస్తామని పేర్కొన్నారు. పనులను అడ్డుకునే అధికారం రైతులకు లేదని, యంత్రాలను నిలిపివేయడం వల్ల ప్రభుత్వానికి నష్టం జరుగుతుందని అన్నారు. పరిహారం విషయంలో తమకు అన్యాయం జరిగిందని రైతులు ఆందోళన చేస్తుండగా, పనులు చేపట్టేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. దీంతో కమలాపురంలో సీతారామ కాలువ భూసేకరణ వ్యవహారం ఉద్రిక్తంగా మారింది.

హైదరాబాద్ ఔటర్ పరిధిలో 720 ఎస్టీపీలు.. పనిచేస్తున్నవి 30 శాతమే.. ఎస్టీపీలపై హైడ్రా కొరడా

హైదరాబాద్, నవంబరు 22:హైదరాబాద్‌లోని గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్లలో మురుగునీటి శుద్ధి కేంద్రాల పనితీరుపై హైడ్రా దృష్టి సారించింది. ఔటర్ పరిధిలో గుర్తించిన 720 ఎస్టీపీల్లో కేవలం 30 శాతం మాత్రమే పనిచేస్తున్నట్లు తనిఖీల్లో వెల్లడైంది. పూర్తిస్థాయిలో శుద్ధి చేస్తున్నవి పదిలోపే ఉన్నట్లు అధికారులు అంచనా వేశారు. నల్లగండ్లలో ఓ ఎస్టీపీని పరిశీలించిన కమిషనర్ రంగనాథ్ నమూనాలను పీసీబీకి పంపారు. ఎస్టీపీల పనితీరును గుర్తించేందుకు ప్రత్యేక విద్యుత్తు మీటర్ల ఏర్పాటుపైనా కసరత్తు జరుగుతోంది. క్రమంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శుక్రవారం నల్లగండ్లలోని ఓ గేటెడ్ కమ్యూనిటీలో ఏర్పాటు చేసిన ఎస్టీపీని పరిశీలించారు. అక్కడి నుంచి శుద్ధి చేసిన నీటి నమూనాలను సేకరించి, పరీక్షల కోసం కాలుష్య నియంత్రణ మండలి ప్రయోగశాలకు పంపించారు. నమూనాల పరీక్షల ద్వారా ఎస్టీపీ పనితీరు, నీటిలో కాలుష్య స్థాయిలను అంచనా వేయనున్నారు. మరోవైపు అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీల్లో ఎస్టీపీలు నిజంగా పనిచేస్తున్నాయా లేదా అన్నది నిర్ధారించేందుకు ప్రత్యేక విద్యుత్తు మీటర్లను ఏర్పాటు చేయాలని విద్యుత్తుశాఖ యోచిస్తోంది. ఈ మీటర్ల ద్వారా ఎస్టీపీలకు విద్యుత్తు సరఫరా, వినియోగాన్ని పర్యవేక్షించే అవకాశం ఉంటుంది.ప్రస్తుతం నగరంలో మురుగునీటి శుద్ధి, పునర్వినియోగంపై జలమండలి ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. డిసెంబరు నుంచి ఐటీ కారిడార్ పరిధిలోని



ప్రాంతాలతో పాటు జూబ్లీహిల్స్, పటాన్‌చెరు వరకు తాగునీటి సరఫరాలో 20 నుంచి 30 శాతం మేర కోత విధించాల్సిన పరిస్థితి తలెత్తవచ్చని అంచనా వేస్తు న్నారు. ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో రెండ్రోజులకోసారి తాగునీటిని సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఎస్టీపీల నుంచి పునర్వినియోగానికి అనువైన నీరు రోజుకు కేవలం 7 ఎంఎల్‌డీ మాత్రమే ఉత్పత్తి అవుతోంది. దీంతో ప్రైవేటు ఎస్టీపీల పనితీరును మెరుగుపర చడంపై జలమండలి దృష్టి సారించింది.జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ రికార్డుల ప్రకారం ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో మొత్తం 720 ఎస్టీపీలు ఉన్నట్లు గుర్తించారు. కార్పొరేషన్ల అధికారులు నిర్వహించిన తనిఖీల్లో వీటిలో కేవలం 30 శాతం మాత్రమే పనిచేస్తున్నట్లు తేలింది. పనిచేస్తున్నట్లు కనిపిస్తున్న కేంద్రాల్లోనూ మురుగునీరు పూర్తిస్థాయిలో శుద్ధి కావడం లేదని అధికారులు గుర్తించారు. నిబంధనలకు అనుగుణంగా పందశాతం శుద్ధి చేస్తున్న ఎస్టీపీలు పదిలోపే ఉన్నట్లు అంచనా వేశారు. దీంతో ప్రైవేటు ఎస్టీపీల నిర్వహణపై పర్యవేక్షణ పెంచాల్సిన అవసరం ఏర్పడింది.ఇటీవల హైడ్రా కమిషనర్ తనిఖీ చేసిన ఓ ప్రైవేటు ఎస్టీపీ నుంచి బయటకు విడుదలవుతున్న నీటిలో మలం, ఆహార వ్యర్థాల ఆనవాళ్లు కనిపించాయి. దీనిని బట్టి మరుగుదొడ్ల నుంచి వచ్చే వ్యర్థాలను ప్రత్యేక పైపులైన్ల ద్వారా ఎస్టీపీలకు మళ్లించకుండా నేరుగా నాలాలు, కాలువల్లోకి పంపిస్తున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. వంటగది, స్నానాల గదులు, ఇతర అవసరాల నుంచి వచ్చే నీటిని మాత్రమే ఎస్టీపీలకు తరలించి, దానిని కూడా సరిగా శుద్ధి చేయకుండా రికార్డుల్లో మాత్రం కేంద్రాలు పనిచేస్తున్నట్లు చూపిస్తున్నట్లు తనిఖీల్లో వెల్లడైంది.నగరంలో నీటి కొరత పెరుగుతున్న నేపథ్యంలో మురుగునీటిని శుద్ధి చేసి తిరిగి వినియోగించడం కీలకంగా మారింది. పార్కుల నిర్వహణ, మొక్కల పెంపకం, నిర్మాణ అవసరాలు, ఇతర తాగునీటేతర అవసరాలకు శుద్ధి చేసిన నీటిని వినియోగించుకోవచ్చు. అయితే ప్రైవేటు ఎస్టీపీలు సక్రమంగా పనిచేయకపోతే ఒకవైపు నీటి వృథా, మరోవైపు కాలువలు, చెరువులు కలుషితమయ్యే ప్రమాదం ఉంటుంది. అందువల్ల హైడ్రా తనిఖీలు, పీసీబీ పరీక్షలు, విద్యుత్తు వినియోగ పర్యవేక్షణ ద్వారా ఎస్టీపీల నిర్వహణలో పారదర్శకత తీసుకురావడం కీలకంగా మారనుంది.

తెలంగాణలో 13 ఏళ్ల తర్వాత కొత్త పీఏసీఎస్‌లు.. 32 జిల్లాల్లో 240 సహకార సంఘాలు..!

హైదరాబాద్, నవంబరు 22:తెలంగాణలో 13 ఏళ్ల తర్వాత కొత్త ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతించింది. హైదరాబాద్ మినహా 32 జిల్లాల్లో 240 కొత్త పీఏసీఎస్‌లు ఏర్పాటు చేయనున్నారు. తొలుత 500 సంఘాలకు ప్రతిపా దనలు వచ్చినప్పటికీ పరిపాలనా సౌలభ్యం, ప్రాంతీయ సమతూకం దృష్ట్యా 240కి ఆమోదం తెలిపారు. నల్గొండలో అత్యధికంగా 23, మేడ్చల్-మల్కాజిగిరిలో ఒక్క సంఘం ఏర్పాటు కానుంది. జనవరిలో వీటిని ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది.తెలంగాణలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దాదాపు 13 ఏళ్ల విరామం తర్వాత కొత్త సహకార సంఘాల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేసింది. హైదరాబాద్ మినహా మిగిలిన 32 జిల్లాల్లో కొత్తగా 240 పీఏసీఎస్‌లను ప్రారంభించేందుకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. వచ్చే జనవరిలో కొత్త సంఘాలను ప్రారంభించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం రాష్ట్రంలో 908 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉండగా.. వీటన్నింటినీ 2013కు ముందే ఏర్పాటు చేశారు. ఆ తర్వాత కొత్త సంఘాల ఏర్పాటు జరగలేదు. తాజాగా తీసుకున్న నిర్ణయంతో గ్రామీణ ప్రాంతాల్లో సహకార వ్యవస్థ మరింత విస్తరించనుంది.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన సహకార విధానంలో భాగంగా దేశవ్యాప్తంగా ప్రతి గ్రామంలో సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్దేశించింది. వ్యవసాయ రంగానికి అవసరమైన రుణాలు,



ఎరువులు, విత్తనాలు, ఇతర సేవలను రైతులకు స్థానికంగానే అందుబాటులోకి తీసుకురావడం ఈ విధానం ప్రధాన ఉద్దేశం. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కూడా కొత్త పీఏసీఎస్‌ల ఏర్పాటుపై దృష్టి సారించింది. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 500 సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని తొలుత ప్రతిపాదనలు సిద్ధం చేసింది. అయితే పరిపాలనా సౌలభ్యం, ఇప్పటికే ఉన్న సంఘాల పరిధి, ప్రాంతాల మధ్య సమతూకం తదితర అంశాలను పరిశీలించిన అనంతరం తొలి విడతలో 240 సంఘాల ఏర్పాటుకు మాత్రమే అనుమతించింది.

కొత్తగా ఏర్పాటు చేయనున్న 240 సంఘాల్లో జిల్లాల వారీగా నల్గొండకు అత్యధిక ప్రాధాన్యం లభించింది. అక్కడ 23 కొత్త పీఏసీఎస్‌లు ఏర్పాటు కానున్నాయి. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో అత్యల్పంగా ఒక్క సంఘానికే అనుమతి లభించింది. హైదరాబాద్ జిల్లాను ఈ జాబితా నుంచి మినహాయించారు. మిగిలిన జిల్లాల్లో స్థానిక అవసరాలు, రైతుల సంఖ్య, భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా కొత్త సంఘాలను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు సంబంధించిన పరిపాలనా ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వం సూచించింది.పీఏసీఎస్‌లు గ్రామీణ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తాయి. రైతులకు స్వల్పకాలిక పంట రుణాలు అందించడం, ఎరువులు, విత్తనాల పంపిణీ, వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు, ప్రభుత్వ వ్యవసాయ పథకాల అమలులో సహకరించడం వంటి బాధ్యతలను నిర్వహిస్తాయి. కొత్త సంఘాలు ఏర్పాటైతే ప్రస్తుతం ఉన్న సహకార సంఘాలపై పని భారం తగ్గడంతోపాటు రైతులకు సేవలు మరింత చేరువయ్యే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా మారుమూల గ్రామాల్లోని రైతులు రుణాలు, వ్యవసాయ అవసరాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి తగ్గనుంది. అయితే కొత్త సంఘాల ఏర్పాటుతోపాటు వాటికి అవసరమైన సిబ్బంది, కార్యాలయాలు, ఆర్థిక వనరులు సమకూర్చడం కూడా కీలకం కానుంది. జనవరిలో ప్రారంభించాలన్న ప్రభుత్వ లక్ష్యం మేరకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేస్తే తెలంగాణలో సహకార వ్యవస్థకు కొత్త విస్తరణ లభించనుంది.

ఎన్నికల ఖర్చు తగ్గించేందుకు ఎలక్షన్ కమిషన్ దృష్టి... పోలింగ్ కేంద్రాల విలీనానికి కొత్త మార్గదర్శకాలు

అమరావతి: రాష్ట్ర ఎన్నికల సంఘం కీలకమైన నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యంగా గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, విలీనానికి సంబంధించి సరికొత్త మార్గ దర్శకాలను రిలీజ్ చేసింది. ఈ మేరకు జిల్లా ఎన్నికల అధికారులకు, జిల్లా కలెక్టర్లు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కేవలం సర్పంచ్ పదవికి మాత్రమే ఎన్నికలు జరిగే చోట్ల పోలింగ్ కేంద్రాలను విలీనం చేసుకునే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించింది.ఏపీ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ హోరాహోరీగా కొనసాగుతున్న వేళ రాష్ట్ర ఎన్నికల సంఘం ఒక కీలకమైన నిర్ణయం తీసుకుంది. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, విలీనానికి సంబంధించి సరికొత్త మార్గ దర్శకాలను రిలీజ్ చేసింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగింది.విలీన ప్రక్రియకు ఈసీ విధించిన రూల్స్ ఇవే.::పోలింగ్ కేంద్రాల విలీనం విషయంలో ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం



కలగకుండా ఎన్నికల సంఘం కొన్ని కఠినమైన నిబంధనలు కూడా విధించింది. రెండు లేదా అంతకంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలను విలీనం చేసిన తర్వాత ఆ ఒక్క కేంద్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య ఎట్టి పరిస్థితుల్లోనూ 650కి మించకూడదని రూల్ పెట్టింది.అలాగే వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న కేంద్రాలను కాకుండా కేవలం ఒకే ప్రాంగణంలో లేదా ఒకే భవనంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను మాత్రమే విలీనం చేయాలని పెట్టుకుంది. అదేవిధంగా పోలింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగుతుంది. విలీనం తర్వాత పెరిగిన ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారమే పోలింగ్ సిబ్బందిని నియమించాల్సి ఉంటుంది.పోలింగ్ కేంద్రాల మార్పు వల్ల ఓటర్లు గందరగోళానికి గురికాకుండా ఉండేందుకు విలీనం జరిగిన ప్రతి చోటా తప్పనిసరిగా ఒక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని ఎలక్షన్ కమిషన్ ఆదేశించింది. అంతేకాకుండా బూత్‌ల విలీనానికి సంబంధించిన వివరాలను స్థానికంగా విస్తృతంగా ప్రచారం చేయాలని, ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులందరికీ ముందస్తుగా సమాచారం అందించాలని స్పష్టం చేసింది. రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఈ గైడ్‌లైన్స్‌ని క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేయాలని కలెక్టర్లకు సూచించడం జరిగింది.

డిసెంబర్ 1 నుంచి ఆ దుస్తులతో ఆలయానికి వెళ్తే నో ఎంట్రీ... సింహాచలం దేవస్థానం కీలక నిర్ణయం

సింహాచలం : అప్పన్న భక్తులకు దేవస్థానం కీలక ప్రకటన చేసింది. దీని ప్రకారం ఆలయానికి వెళ్లే భక్తులు ఇకపై తమ దుస్తుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. మగవాళ్లైనా, ఆడవాళ్లైనా సరే మోడ్రన్ వెస్ట్రన్ దుస్తులతో వెళ్తే ఇకపై గుడిలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని ఆలయ అధికారులు స్పష్టం చేశారు. ఈ మేరకు కొత్త డ్రెస్ కోడ్ నిబంధనలను దేవస్థానం రూపొందించింది. డిసెంబర్ ఒకటో తేదీ నుంచి వీటిని కఠినంగా అమలు చేయనున్నట్టు అధికారికంగా ప్రకటించడం జరిగింది.ప్రముఖ పుణ్యక్షేత్రం సింహాచలం అప్పన్న భక్తులకు అలర్ట్. శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకునేందుకు ఆలయానికి వెళ్లే భక్తులు ఇకపై తమ దుస్తుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే భక్తుల వస్త్రధారణ విషయంలో ఆలయ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. మోడ్రన్ వెస్ట్రన్ దుస్తులతో వెళ్తే ఇకపై గుడిలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు కొత్త డ్రెస్ కోడ్ నిబంధనలను దేవస్థానం రూపొందించింది. డిసెంబర్ ఒకటో తేదీ నుంచి వీటిని కఠినంగా అమలు చేయనున్నట్టు అధికారికంగా ప్రకటించడం జరిగింది.ఈ దుస్తులకు పూర్తిగా నిషేధం...సనాతన ధర్మ సంప్రదాయాలను పరిరక్షించడం, ఆలయ పవిత్రతను, ఆధ్యాత్మిక వాతావరణాన్ని కాపాడటమే లక్ష్యంగా ఈ నియమావళిని తీసుకొచ్చినట్టు ఆలయ అధికారులు తెలియజేశారు. కొత్త రూల్స్ ప్రకారం జీన్స్, టీషర్టులు, షార్ట్స్, స్లీవ్‌లెస్ టాప్స్ వంటి ఆధునిక వస్త్రాలు ధరించి వెళ్లే భక్తులకు ఆలయంలోకి నో ఎంట్రీ బోర్డు పెట్టనున్నారు. దైవ సన్నిధికి తగ్గట్టుగా భక్తులు హుందాగా,



సంప్రదాయబద్ధంగా రావాలని దేవస్థానం కోరింది.మగవాళ్లకి, మహిళలకు ప్రత్యేక డ్రెస్ కోడ్...స్వామి దర్శనార్థం వెళ్లే భక్తుల కోసం ఆలయ అధికారులు స్పష్టమైన వస్త్రధారణ మార్గదర్శకాలను రిలీజ్ చేశారు. మగవాళ్లైతే తప్పనిసరిగా ధోతీ (పంచె)తో పాటు అంగవస్త్రం గానీ, కుర్తా పైజామా గానీ ధరించాలి. ఒకవేళ అవి అందుబాటులో లేని పక్షంలో సంప్రదాయబద్ధమైన ఫార్మల్ ప్యాంట్, షర్ట్ వేసుకుని వెళ్లాల్సి ఉంటుంది. అలాగే మహిళలైతే చీర, లంగావోణీ లేదా కచ్చితంగా దుపట్టా (చున్నీ) కలిగిన చుడీదార్ మాత్రమే ధరించాల్సి ఉంటుంది.సాధారణ దర్శనాలతో పాటు ఆలయంలో నిత్యం జరిగే కళ్యాణం, ఇతర ఆర్జిత సేవల్లో పాల్గొనే భక్తులకు ఈ నియమాలు మరింత కఠినంగా అమలు కానున్నాయి. సేవల్లో కూర్చునే మగ భక్తులు కచ్చితంగా ధోతీ అంగవస్త్రం లేదా సంప్రదాయ కుర్తా, పైజామా మాత్రమే ధరించాలని అధికారులు తెలియజేశారు. డిసెంబర్ 1 నుంచి ఈ రూల్స్ పూర్తిస్థాయిలో అమల్లోకి రానున్న నేపథ్యంలో.. సింహాద్రి అప్పన్న దర్శనానికి వచ్చే భక్తులు ఈ మార్పులను గమనించి సహకరించాలని దేవస్థానం విజ్ఞప్తి చేసింది.

తెలుగు రాష్ట్రాలకు మూడు కొత్త రైల్వే లైన్లు.. శ్రీశైలం మీదుగా సికింద్రాబాద్‌కు రైలు మార్గం..!

శ్రీశైలం : మార్కాపురం--శ్రీశైలం--సికింద్రాబాద్, రాజంపేట--నెల్లూరు, సామర్లకోట--చింతూరు మధ్య మూడు కొత్త రైల్వే లైన్ల నిర్మాణానికి దక్షిణ కోస్తా రైల్వేజోన్ అధికారులు రైల్వే బోర్డుకు ప్రతిపాదనలు పంపారు. మొత్తం 560 కిలోమీటర్ల మేర ప్రతిపాదించిన ఈ మార్గాలకు ఎఫ్ఎల్ఎస్, డీపీఆర్ తయారీకి అనుమతి కోరారు. శ్రీశైలం మల్లన్న ఆలయానికి రైలు సదుపాయం, ఏజెన్సీ ప్రాంతాలకు కనెక్టివిటీ, పోర్టులకు సరకు రవాణా, రాయలసీమ--కోస్తా మధ్య ప్రయాణ సౌలభ్యం ఈ ప్రాజెక్టుల ప్రధాన ప్రయోజనాలుగా ఉన్నాయి.రాష్ట్రంలో రైల్వే కనెక్టివిటీని మరింత విస్తరించేందుకు మూడు కొత్త రైల్వే మార్గాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. మార్కాపురం--శ్రీశైలం--సికింద్రాబాద్, రాజంపేట--నెల్లూరు, సామర్లకోట--చింతూరు మార్గాల్లో కొత్త లైన్లు ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని దక్షిణ కోస్తా రైల్వేజోన్ అధికారులు రైల్వే బోర్డుకు తాజాగా ప్రతిపాదనలు పంపారు. ఈ మూడు మార్గాల అవసరం, ప్రయాణికులకు కలిగే ప్రయోజనాలు, సరకు రవాణాకు ఉన్న అవకాశాలను వివరించారు. వీటికి ఆమోదం లభిస్తే ఫైనల్ లొకేషన్ సర్వే చేపట్టడంతోపాటు సమగ్ర ప్రాజెక్టు నివేదిక రూపొందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు రైల్వే బోర్డుకు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ ప్రాజెక్టుల ఆవశ్యకతను వివరిస్తూ రైల్వేశాఖకు లేఖలు రాసింది.
సామర్లకోట నుంచి జగ్గంపేట, రంపచోడవరం, మారేడుమిల్లి మీదుగా పోలవరం జిల్లా చింతూరు సమీపం వరకు సుమారు 150 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే లైన్ నిర్మించాలని ప్రతిపాదించారు. ప్రస్తుతం ఏజెన్సీ ప్రాంతంలోని అనేక మండలాలకు రైలు సదుపాయం అందుబాటులో లేదు. ఈ మార్గం నిర్మిస్తే సామర్లకోట, రాజమహేంద్రవరం వైపు నుంచి ఏజెన్సీ ప్రాంతానికి రైల్వే కనెక్టివిటీ ఏర్పడుతుంది. ఇప్పటికే ఒడిశాలోని మల్కన్‌గిరి నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని చింతూరు,



కూనవరం, వరరామచంద్రపురం మీదుగా తెలంగాణలోని భద్రాచలం, పాండురంగాపురం వరకు 173 కిలోమీటర్ల కొత్త రైల్వే లైన్ మంజూరైంది. తాజాగా ప్రతిపాదించిన సామర్లకోట--చింతూరు మార్గం ఈ లైన్‌తో అనుసంధానమైతే మూడు రాష్ట్రాల మధ్య రైల్వే రవాణా మరింత విస్తరించనుంది. ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ ప్రాంతాల నుంచి బొగ్గు, ఇనుప ఖనిజాన్ని కాకినాడ పోర్టుకు తరలించేందుకు కూడా ఈ మార్గం ఉపయోగపడుతుందని అధికారులు భావిస్తున్నారు.
రాజంపేట నుంచి నెల్లూరు వరకు 120 కిలోమీటర్ల మేర మరో కొత్త రైల్వే లైన్ నిర్మించాలని ప్రతిపాదించారు. ప్రస్తుతం రాజంపేట పరిసర ప్రాంతాల నుంచి నెల్లూరుకు నేరుగా రైలు మార్గం లేకపోవడంతో రేణిగుంట మీదుగా ప్రయాణించాల్సి వస్తోంది. ఓబుళవారిపల్లె నుంచి కృష్ణపట్నం పోర్టుకు ఇప్పటికే రైల్వే లైన్ ఉన్నప్పటికీ అది కృష్ణపట్నం రైల్ కంపెనీ లిమిటెడ్ ఆధీనంలో ఉంది. ఈ మార్గంలో ప్రయాణికుల రైళ్లు నడపాలనే డిమాండ్ ఉన్నా.. మధ్యలో ఉన్న పొడవైన సొరంగం భద్రతాపరమైన సమస్యగా మారుతోంది. ప్రమాదం సంభవిస్తే ప్రయాణికులను బయటకు తీసుకురావడం కష్టమనే ఆందోళనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో రాజంపేట నుంచి నెల్లూరుకు ప్రత్యేకంగా కొత్త లైన్ నిర్మించాలని ప్రతిపాదించారు. ఇది అందుబాటులోకి వస్తే ప్రయాణికుల రాకపోకలతోపాటు కృష్ణపట్నం, రామాయపట్నం పోర్టులకు సరకు రవాణా కనెక్టివిటీ మెరుగుపడనుంది.మార్కాపురం నుంచి శ్రీశైలం మీదుగా సికింద్రాబాద్ వరకు సుమారు 290 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే లైన్ నిర్మించాలనేది మరో కీలక ప్రతిపాదన. ప్రస్తుతం శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయానికి నేరుగా రైల్వే సదుపాయం లేదు. ఈ మార్గం నిర్మిస్తే సికింద్రాబాద్ వైపు నుంచి తెలంగాణతోపాటు ఉత్తరాది రాష్ట్రాల భక్తులు, మార్కాపురం వైపు నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలు, దక్షిణాది రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులు రైలులో శ్రీశైలం చేరుకునేందుకు వీలవుతుంది. యాత్రికుల రాకపోకలు పెరగడంతో స్థానిక పర్యాటక, వాణిజ్య రంగాలకు కూడా ప్రయోజనం కలగనుంది. మరోవైపు దొనకొండ--ఒంగోలు మధ్య కొత్త రైల్వే లైన్‌కు సంబంధించి ఇప్పటికే సర్వే, డీపీఆర్ తయారీ ప్రక్రియ కొనసాగుతోంది. మార్కాపురం--శ్రీశైలం--సికింద్రాబాద్ మార్గం కూడా నిర్మితమైతే కృష్ణపట్నం, రామాయపట్నం నౌకాశ్రయాలకు రైల్వే కనెక్టివిటీ మరింత మెరుగుపడుతుందని అంచనా వేస్తున్నారు.ఈ మూడు ప్రతిపాదిత రైల్వే మార్గాలు అందుబాటులోకి వస్తే ప్రయాణికుల రవాణాతోపాటు పారిశ్రామిక అవసరాలు, ఖనిజాల తరలింపు, పోర్టుల అనుసంధానానికి కొత్త అవకాశాలు ఏర్పడనున్నాయి. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలకు రైలు సదుపాయం కల్పించడం, శ్రీశైలం క్షేత్రాన్ని రైల్వే నెట్‌వర్క్‌లోకి తీసుకురావడం, రాయలసీమ--కోస్తా మధ్య ప్రయాణ దూరాన్ని తగ్గించడం ఈ ప్రాజెక్టుల ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయి. అయితే ప్రస్తుతం ఇవి రైల్వే బోర్డు పరిశీలనకు వెళ్లిన ప్రతిపాదనల దశలోనే ఉన్నాయి. ఎఫ్ఎల్ఎస్, డీపీఆర్‌కు అనుమతులు లభించి, ఆ తర్వాత నిధులు, నిర్మాణానికి ఆమోదం లభిస్తేనే పనులు ముందుకు సాగనున్నాయి.

'పవన్ కళ్యాణ్ గారూ చూడండి'.. బూటుతో కొట్టుకున్న జనసేన నేత..

కడప జిల్లా: పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్క్రూటినీ సమయంలో జరిగిన ఉద్రిక్తతలు ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకున్నాయి. కడప జిల్లా చక్రాయపేట మండలం, నాగులగుట్టపల్లిలో రామాంజులు అనే జనసేన కార్యకర్త ప్రాణాలు కోల్పోయారు. దీంతో భౌతిక కాయాన్ని రోడ్డుపై ఉంచి జనసేన కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి కారణంగానే ఆయన చనిపోయాడని జనసైనికులు ఆరోపిం చారు.కడప జిల్లా చక్రాయపేట మండలం నాగులగుట్టపల్లిలో విషాదం నెలకొంది. గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన సమయంలో జరిగిన గొడవలో ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ఈ ఘర్షణలో జనసేన కార్యకర్త ముంతల రామంజులు (వీరాంజనేయులు) మరణించారు. దీంతో ఆగ్రహానికి లోనైన



జనసేన శ్రేణులు రామంజులు మృతదేహంతో రోడ్డుపై ధర్నాకు దిగాయి. అతడి మరణం పట్ల సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.రామాంజులు మృతికి జనసేన నాయకులే కారణమని డీఎస్పీ ఆరోపించారు. అయితే పోలీసుల అసమర్థత కారణంగానే వీరాంజనేయులు మృతి చెందాడని జనసేన జిల్లా అధ్యక్షుడు సుంకర శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. దీంతో సుంకర శ్రీనివాస్, డీఎస్పీ మురళి నాయక్ మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. తమ సర్పంచ్ అభ్యర్థిని స్క్రూటినీకి రాకుండా అడ్డుకుంటున్నారని ఎన్ని సార్లు పిర్యాదు చేసినా పట్టించుకోలేదని జనసేన నేత ఆరోపించారు. జిల్లా ఎస్పీకి, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా స్పందన లేదని సుంకర శ్రీనివాస్ ఆరోపించారు.టీడీపీ నేతల వేధింపులతోనే జనసేన కార్యకర్త మరణించాడని.. పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి, చక్రాయపేట మండల టీడీపీ అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి పాత్రపై విచారణ జరిపించాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు. కాగా జనసేన ఉమ్మడి కడప జిల్లా కోఆర్డినేటర్ సుంకర శ్రీనివాస్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

కొండాపురంలో టీడీపీ గూండాల బరితెగింపు.. వైసీపీ నేతలు నామినేషన్లు వేయనీయకుండా అడ్డగింత



అమరావతి: ఏపీలో మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ గుండాలు రెచ్చిపతున్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ వైఎస్ఆర్ కడప జిల్లా3 కొండాపురంలో టీడీపీ గూండాల బరితెగించారు. మొదటి నుంచి గుండాగిరి పాల్పడుతున్న కూటమి ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ సానుభూతిపరుల నామినేషన్లను టీడీపీ గూండాలు అడ్డుకున్నారు. ఈ క్రమంలో వైసీపీ మద్దతుదారులపై టీడీపీ గూండాలు రాళ్లతో దాడిచేశారు. అలాగే ర్రలు, రాళ్లతో పోలీసులపైనా కూడా నిర్భయంగా దాడులకు పాల్పడ్డారు. అడ్డు వచ్చిన వారిని అంతు చూస్తామని బెదిరిస్తున్నారు.మరోవైపు సీఎం రమేష్ స్వగ్రామం పోట్లదుర్తిలో నామినేషన్ కేంద్రాన్ని కూటమి మూకలు ఆక్రమించారు. నామినేషన్ వేసేందుకు వెళ్లిన వైఎస్సార్‌సీపీ నేతలను ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. అధికారం మాదంటూ ఎవరూ నామినేషన్ వేయడానికి వీల్లేదంటూ హుకుం జారీ చేశారు. హనుమాన్ గుత్తి పంచాయతీ వైఎస్సార్సీపీ సర్పంచ్, వార్డు అభ్యర్థులను కూటమి గూండాలు అడ్డుకున్నారు. ఇంత జరుగుతున్న పోలీసులు చోద్యం చూస్తుండటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చస్తున్నారు.

టీడీపీ ఎమ్మెల్యే జయరాం వర్గీయుల దౌర్జన్యం.. వైఎస్సార్‌సీపీ నేత రామాంజనేయరెడ్డి కిడ్నాప్



అనంతపురం జిల్లా : ఏపీలో కూటమి ప్రభుత్వ ఆగడాలు కొనసాగుతూనే ఉన్నాయి. వైఎస్సీపీ నేతలే లక్ష్యంగా దాడులకు పాల్పడుతున్నారు. తాజాగా అనంతపురం జిల్లా గుంతకల్లు టీడీపీ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వర్గీయుల దాష్టీకానికి దిగారు. వైఎస్సార్‌సీపీ నేత రామాంజనేయరెడ్డిని తెలుగు దేశం పార్టీ మూకలు కిడ్నాప్ చేశారు. గుత్తి మండలం ఊబిచర్ల గ్రామానికి చెందిన రామాంజనేయ రెడ్డి.. సర్పంచ్ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మద్దతుదారులతో నామినేషన్లు వేయించారు. వైఎస్సార్‌సీసీకి మద్దతు ఇచ్చారన్న కారణంతో కిడ్నాప్‌కు పాల్పడ్డారు.అలాగే పాతకొత్తచెరువు గ్రామంలో వైఎస్సార్‌సీపీ సర్పంచ్ అభ్యర్థి వెంకటేశ్వర్లు ఇంటిపై దౌర్జ న్యానికి దిగారు. వెంకటేశ్వర్లు ఇంట్లో లేకపోవడంతో టీడీపీ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వర్గీయులు వార్నింగ్ ఇచ్చి వెళ్లారు. కాగా, జయరాం వర్గీయుల గూండాగిరిపై ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తున్నది. ఎమ్మెల్యే జయరాం వర్గీయుల గూండాగిరి దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

వైసీపీకి మిగిలేది కక్షలు, అప్పులే.. సోమిరెడ్డి సెటైర్లు



నెల్లూరు జిల్లా, నవంబరు 22 : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి మాటలు వింటే చివరకు మిగిలేది కక్షలు, అప్పులేనని విమర్శించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఈవీఎంలతో గెలిచామని కూటమి గురించి వైసీపీ నేతలు గగ్గోలు పెట్టారని, ఇప్పుడు బ్యాలెట్లతో జరిగిన ఎన్నికల ఫలితాలపై ఏమంటారు..? అని ప్రశ్నించారు. ఈరోజు (ఆదివారం) నెల్లూరు జిల్లా వేదికగా మీడియాతో సోమిరెడ్డి మాట్లాడారు.పారదర్శకంగా స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయని.. కడప, పులివెందుల ప్రాంతంలోనూ ప్రజాస్వామ్యం గెలిచిందని సోమిరెడ్డి తెలిపారు. పులివెందుల నుంచి శ్రీకాకుళం వరకు వైసీపీ తుడిచిపెట్టుకుపోయి కూటమి క్లీన్ స్వీప్ చేసిందని ఉద్ఘాటించారు. పంచాయతీల్లో పోటీ వద్దని.. ఏకగ్రీవాలకే మొగ్గు చూపాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా ఏకాభిప్రాయంతో సర్పంచ్‌లను ఎన్నుకోవాలని కోరారు. ఏకగ్రీవ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.15 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు.

ఏపీలో మేయర్లు, ఛైర్‌పర్సన్ల ప్రమాణ స్వీకారానికి వేళాయే..



విజయవాడ, నవంబరు 22: ఏపీలోని 100 పట్టణ స్థానిక సంస్థల నూతన పాలకవర్గాల తొలి సమావేశాలు రేపు (నవంబర్ 23) రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 87 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలో తొలి సమావేశాలు జరగనున్నాయి. తొలి సమావేశాల్లో కొత్తగా ఎన్నికైన మేయర్లు, ఛైర్‌పర్సన్లు, వార్డు సభ్యులతో ఎన్నికల సంఘం అధికారులు ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం అదే రోజు డిప్యూటీ మేయర్లు, వైస్ ఛైర్‌పర్సన్ల ఎన్నికల ప్రక్రియ జరగనుంది.విశాఖపట్నం, విజయవాడ, విజయనగరం, ఏలూరు, మచిలీపట్నం, గుంటూరు, ఒంగోలు కార్పొరేషన్లలో తొలి సమావేశాలు జరగనున్నాయి. నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం కార్పొరేషన్లలోనూ రేపే (సోమవారం) డిప్యూటీ మేయర్ ఎన్నికలను నిర్వహించనున్నారు. రేపటి తొలి సమావేశం నుంచే రాష్ట్రంలోని 100 పట్టణ స్థానిక సంస్థల పాలకవర్గాల ఐదేళ్ల పదవీకాలం ప్రారంభం కానుంది. ఈ సమావేశాల నిర్వహణ, ఈ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్లకు ఏపీ ఎన్నికల సంఘం అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

బెంగాల్ బీజేపీ ఎమ్మెల్యే రేఖా పాత్ర పరిస్థితి విషమం.. వెంటిలేటర్ సపోర్ట్‌పై చికిత్స



పశ్చిమ బెంగాల్‌లోని హింగల్‌గంజ్ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే రేఖా పాత్ర ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నది. ప్రస్తుతం వెంటిలేటర్ సపోర్ట్‌పై ఆమెకు చికిత్స అందిస్తున్నారు. అయితే ఎమ్మెల్యే రేఖా పాత్రపై విషప్రయోగం జరిగినట్లు తెలుస్తున్నది. శనివారం రాత్రి 9 గంటల సమయంలో హింగల్‌గంజ్‌లోని తన నివాసంలో ఉన్నప్పుడు బీజేపీ ఎమ్మెల్యే రేఖా పాత్ర అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యారు. ఆమె ఆరోగ్య పరిస్థితి వేగంగా క్షీణించడంతో కుటుంబ సభ్యులు స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించినప్పటికీ ఆరోగ్య పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించలేదు. దీంతో బసిర్‌హత్‌లోని ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు.కాగా, బసిర్‌హత్ ఆసుపత్రిలోని క్రిటికల్ కేర్ యూనిట్ (సీసీయూ)లో చికిత్స అందించినప్పటికీ ఎమ్మెల్యే రేఖా పాత్ర ఆరోగ్య పరిస్థితిలో మార్పు రాలేదు. దీంతో శనివారం రాత్రి వేళ ఆమెను కోల్‌కతాకు తరలించి ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ ఇంటెన్సివ్ థెరపీ యూనిట్ (ఐటీయూ)లో వెంటిలేటర్ సపోర్ట్‌పై ఆమెకు చికిత్స అందిస్తున్నారు.మరోవైపు బీజేపీ ఎమ్మెల్యే రేఖా పాత్రపై విషప్రయోగం జరిగినట్లు తెలుస్తున్నది. విష పదార్థం ఆమె శరీరంలోకి ఎలా ప్రవేశించిందనే దానిపై ఇంకా ఎలాంటి సమాచారం తెలియలేదు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. బీజేపీ జిల్లా నాయకత్వంతో పాటు రేఖా పాత్ర కుటుంబ సభ్యులు కూడా ఇప్పటి వరకు ఎటువంటి బహిరంగ ప్రకటన చేయలేదు.అయితే పలు ఇళ్లల్లో ఇంటి పనులు చేసి జీవించిన రేఖా పాత్ర, 2024లో బెంగాల్‌లోని సందేశ్‌ఖాలీ ఉద్యమంలో పాల్గొని అందరి దృష్టిని ఆకట్టుకున్నారు. నాడు అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) నాయకులు మహిళలపై హింసకు పాల్పడ్డారని ఆమె ఆరోపించారు. ఆ నిరసనల్లో కీలక పాత్ర పోషించారు. ఈ ఉద్యమంతో జాతీయస్థాయి రాజకీయాల్లో కూడా ఆమె పాపులర్ అయ్యారు.కాగా, 2024 లోక్‌సభ ఎన్నికల్లో బసిర్‌హత్ నియోజకవర్గం నుంచి అభ్యర్థిగా రేఖా పాత్రను బీజేపీ బరిలోకి దింపింది. ఆ ఎన్నికల్లో ఆమె ఓడిపోయారు. అయితే 2026 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో హింగల్‌గంజ్ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. ఆ నియోజక వర్గం ఎమ్మెల్యే అయ్యారు.అయితే బీజేపీ ఎమ్మెల్యే రేఖా పాత్ర ఇటీవల పార్టీ జిల్లా నాయకత్వంపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. తన రాజకీయ వైఖరి గురించి, బీజేపీ అంతర్గత సమస్యల గురించి ఆమె బహిరంగంగా మాట్లాడారు. ఈ తరుణంలో రేఖా పాత్రపై విషప్రయోగం
జరుగడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

డిమాండ్ చేసిన కారు కనిపించకపోవడంతో.. పెళ్లి రద్దు చేసిన పోలీస్ అధికారి



ఒక పోలీస్ అధికారికి పెళ్లి సంబంధం కుదిరింది. అయితే కట్నకానుకలుగా రూ.13 లక్షల విలువైన 'మారుతి బ్రెజ్జా' కారు కావాలని డిమాండ్ చేశాడు. పెళ్లి మండపం వద్ద ఆ కొత్త కారు కనిపించకపోవడంతో వధువు కుటుంబ సభ్యులతో గొడవ పడి పెళ్లి రద్దు చేశాడు దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఢిల్లీ పోలీస్ విభాగంలో పోలీస్ అధికారిగా కుల్‌దీప్ పనిచేస్తున్నాడు. హర్యానాలోని సోనిపట్‌కు చెందిన సుభాష్ కుమార్తె హీనాతో ఆరు నెలల కిందట ఆయన వివాహం నిశ్చయమైంది. నవంబర్ 20న వీరిద్దరికి పెళ్లి జరుగాల్సి ఉన్నది.కాగా, పెళ్లి సంబంధం ఖరారైనప్పటి నుంచి కారు, బంగారు నగలు కావాలని వరుడి కుటుంబం డిమాండ్ చేసినట్లు వధువు తండ్రి సుభాష్ ఆరోపించారు. వరుడి కోసం రూ. 9.5 లక్షల విలువైన కారును బుక్ చేసినట్లు చెప్పారు. అయితే వివాహానికి ఒక రోజు ముందు కుల్‌దీప్‌కు ఆ కారు నచ్చలేదని, దానికి బదులుగా 'మారుతి బ్రెజా' కావాలని మధ్యవర్తుల ద్వారా తెలిసిందన్నారు. దీంతో ముందుగా బుక్ చేసిన కారును రద్దు చేసి, బ్రెజా కారు బుకింగ్ కోసం ప్రయత్నించినా నిర్ణీత సమయానికి ఏర్పాటు చేయడం సాధ్యం కాలేదని ఆయన వివరించారు. మరోవైపు వరుడి కోసం రెండు తులాల బంగారు గొలుసు, అతడి తల్లి కోసం నాలుగు తులాల బంగారు చెవిపోగులు, వెండి పట్టీలు ఇచ్చేందుకు తమ కుటుంబం అంగీకరించిందని సుభాష్ తెలిపారు. అయితే వరుడి అన్నయ్య, వదినకు కూడా ఆభరణాలు కావాలని డిమాండ్ చేయడంతో వాటి కోసం కూడా ఆర్డర్లు ఇచ్చినట్లు చెప్పారు. వీటితో పాటు రూ.1.32 లక్షల విలువైన ఫర్నిచర్, ఇతర గృహోపకరణాలను కూడా కొనుగోలు చేసినట్లు వివరించారు.అయితే నవంబర్ 20న పెళ్లి రోజున వివాహ వేదిక వద్దకు పెళ్లి ఊరేగింపుతో రావడానికి బదులుగా, వరుడు కుల్‌దీప్ తన తల్లితో కలిసి సాధారణ దుస్తుల్లో అక్కడికి చేరుకుని 'బ్రెజా' కారు కోసం వెతికినట్లు వధువు తండ్రి సుభాష్ తెలిపారు. బుకింగ్ చేసిన ఆ కారు ఇంకా సమకూరకపోవడంతో ఇరు కుటుంబాల మధ్య వాగ్వాదం జరిగినట్లు చెప్పారు. వరుడు తమ కుటుంబ సభ్యులను దూషించడంతో పాటు వధువు హీనా సోదరుడు సాహిల్‌తో గొడవకు దిగాడని సుభాష్ ఆరోపించారు. చేతులు జోడించి, వివాహ తంతును పూర్తి చేయమని కుల్‌దీప్‌ను, అతడి తల్లిని తమ బంధువులు వేడుకున్నప్పటికీ వారు వినకుండా అక్కడి నుంచి వెళ్లి పోయినట్లు ఆరోపించారు. వధువు హీనా పెళ్లి దుస్తుల్లో మండపం వద్ద కూర్చుని ఎదురుచూస్తూ ఉండిపోయిందని వాపోయారు.కాగా, వివాహ ఏర్పాట్ల కోసం సుమారు రూ. 30 లక్షల వరకు తాను ఖర్చు చేశానని వధువు తండ్రి సుభాష్ తెలిపారు. అయితే పెళ్లి సమయానికి 'మారుతి బ్రెజ్జా' కారు అందుబాటులో లేకపోవడంతో వరుడు కుల్‌దీప్ పెళ్లిని రద్దు చేసినట్లు ఆయన ఆరోపించారు. కుల్దీప్, అతడి కుటుంబంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పోలీసులకు ఆయన ఫిర్యాదు చేశారు. అయితే వరుడు కుల్‌దీప్ కుటుంబం కూడా ప్రతిగా ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో ఇరు కుటుంబాల
ఫిర్యాదులపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

డేంజర్.. డేటింగ్ విషయంలో జాగ్రత్త! తనయుడితో మెలానియా ట్రంప్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భార్య, దేశ ప్రథమ మహిళ మెలానియా ట్రంప్ తమ తనయుడు బారెన్ ట్రంప్‌నకు డేటింగ్ విషయంలో పలు సూచనలు చేశారు. డేటింగ్ ప్రపంచంలో ప్రమాదాలు పొంచి ఉన్నాయని హెచ్చరించారు. అప్రమత్తంగా ఉండాలని తనయుడికి సలహా ఇచ్చారు. అయితే, తాను మాత్రం అన్ని వేళలా అండగా ఉంటానని బిడ్డకు భరోసా ఇచ్చారు. బారెన్ ట్రంప్‌నకు ఇచ్చిన సలహాల గురించి మెలానియా ట్రంప్ స్వయంగా ఓ డాక్యూసీరిస్‌లో తాజాగా వెల్లడించారు. 'బయటి ప్రపంచం ప్రమాదకరం, జాగ్రత్తగా ఉండాలని ఎప్పుడూ నేను చెబుతూ ఉంటా' అని మెలానియా ట్రంప్ అన్నారు.తన బిడ్డతో ఏ విషయంపైనైనా దాపరికాలు లేకుండా మాట్లాడతానని మెలానియా ట్రంప్ చెప్పారు. జీవితంలో సవాళ్లు ఎదుర్కొనే సమయంలో అతడికి అండగా ఉంటానని అన్నారు. ట్రంప్ సంతానంలో చిట్టచివరి వాడైన బారెన్ ట్రంప్ సాధారణంగా మీడియాకు దూరంగా ఉంటాడన్న విషయం తెలిసిందే. అయితే, గతేడాది బారెన్ తన ప్రేయసిని ట్రంప్ టవర్‌కు డేట్‌పై తీసుకెళ్లినట్లు అమెరికా మీడియాలో వార్తలు వైరల్‌గా మారింది. తనకు అడ్డంకులు లేకుండా ఆ రోజు బారెన్ వారి టేబుల్ ఉన్న అంతస్తు మొత్తాన్ని మూసేయించినట్లు కూడాతెలిసింది. అయితే, తన వ్యక్తిగత వ్యవహారాల గురించి బారెన్ ఎప్పుడూ బహిరంగంగా చర్చించలేదు. తను రిలేషన్‌షిప్‌లో ఉన్నాడా? లేదా? అనే విషయంపై ఎప్పుడూ బయటపడలేదు. ప్రస్తుతం బారెన్ న్యూయార్క్ యూనివర్సిటీ స్టర్న్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో
జూనియర్ సంవత్సరంలో ఉన్నాడు.

అరుణాచల్ సరిహద్దులో LAC వద్ద మళ్లీ టెన్షన్.. చైనా ఆర్మీతో భారత సైనిక కమాండర్ల కీలక చర్చలు



అరుణాచల్ ప్రదేశ్‌లో వాస్తవాధీన రేఖ వెంబడి భారత, చైనా సైనికుల మధ్య పలు ప్రాంతాల్లో ముఖాముఖి పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో ఇరు దేశాల సైనిక ఉన్నతాధికారులు మరో విడత చర్చలు జరిపారు. భారత కార్ప్స్ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ గిరీష్ కాళియా భారత బృందానికి నాయకత్వం వహించారు. గస్తీ బృందాల మధ్య ఘర్షణలు నివారించడం, సమాచార మార్పిడిని కొనసాగించడం, స్థానిక వివాదాలు పెద్ద సైనిక ఘర్షణలుగా మారకుండా చూడటంపై చర్చించారు. మెక్‌మహాన్ రేఖను చైనా అంగీకరించకపోవడం, వాస్తవాధీన రేఖపై ఇరు దేశాల భిన్న అభిప్రాయాలు ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలకు ప్రధాన కారణాలుగా ఉన్నాయి.భారత్–చైనా సరిహద్దులో మరోసారి ఉద్రిక్తతలు తెరపైకి వచ్చాయి. అరుణాచల్ ప్రదేశ్‌లోని వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి పలు ప్రాంతాల్లో ఇరు దేశాల సైనికుల మధ్య ముఖాముఖి పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో.. ఉద్రిక్తతలను తగ్గించేందుకు భారత్, చైనా సైనిక ఉన్నతాధికారులు మరోసారి సమావేశం అయ్యారు. గస్తీ బృందాల మధ్య ఘర్షణలు తలెత్తకుండా స్పష్టమైన విధివిధానాలు రూపొందించడం, సమాచార మార్పిడిని కొనసాగించడం, చిన్నపాటి వివాదాలు పెద్ద సైనిక ఘర్షణలుగా మారకుండా చూడటం ఈ చర్చల ప్రధాన ఉద్దేశం. శీతాకాలం సమీపిస్తున్న వేళ ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది.భారత సైన్యానికి చెందిన ××× కార్ప్స్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ లెఫ్టినెంట్ జనరల్ గిరీష్ కాళియా భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించారు. చైనా సైనిక అధికారులతో జరిగిన ఈ సమావేశంలో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖకు చెందిన అధికారి కూడా పాల్గొన్నారు. ఇరు దేశాల సైనికులు సరిహద్దులో ఎదురుపడినప్పుడు అనుసరించాల్సిన నిబంధనలను స్పష్టం చేయడం, పెట్రోలింగ్ బృందాల మధ్య ఘర్షణలు జరగకుండా నిరోధించడం, పరస్పర సమాచార మార్గాలను అందుబాటులో ఉంచడం వంటి అంశాలపై చర్చించినట్లు సమాచారం. స్థానిక స్థాయిలో తలెత్తే వివాదాలు పెద్ద సైనిక ప్రతిష్టంభనకు దారితీయకుండా చర్యలు తీసుకోవడంపైనా దృష్టి సారించారు.తూర్పు సెక్టార్‌లో ఇరు దేశాల కార్ప్స్ కమాండర్ల స్థాయిలో జరిగిన రెండో విడత చర్చలు ఇవి. అంతకుముందు సెప్టెంబర్ 6, 7వ తేదీల్లో వాచా–దమై బోర్డర్ పర్సనల్ మీటింగ్ పాయింట్ల వద్ద తొలి విడత సమావేశం జరిగింది. అరుణాచల్ ప్రదేశ్‌లోని కిబితూ సెక్టార్‌లో ఉన్న వాచా.. భారత్‌కు తూర్పు దిశలో అత్యంత చివరన ఉన్న అధికారిక సరిహద్దు సమావేశ కేంద్రంగా గుర్తింపు పొందింది. అరుణాచల్ ప్రదేశ్‌లోని వాస్తవాధీన రేఖ వెంబడి పలు ప్రాంతాల్లో భారత, చైనా సైనికులు ఎదురుపడుతున్నట్లు ఇటీవల వెల్లడైంది. అక్టోబర్ 31వ తేదీన పదవీ విరమణ చేసిన ఐటీబీపీ డైరెక్టర్ జనరల్ శత్రుజీత్ కపూర్ ఈ విషయాన్ని ప్రస్తావించారు.అక్టోబర్ 22వ తేదీన రాజస్థాన్‌లోని అల్వార్‌లో ఐటీబీపీ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. సరిహద్దులోని పలు ప్రాంతాల్లో ఇలాంటి ముఖాముఖి పరిస్థితులు చోటుచేసుకున్నాయని, అవి కొనసాగు తున్నాయని పేర్కొన్నట్లు కథనం తెలిపింది. ఈ వ్యాఖ్యలపై స్పందించిన భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ.. చైనా దళాలు తమకు నిర్దేశించుకున్న సాధారణ గస్తీ విధానాల నుంచి వైదొలిగినప్పుడు వాస్తవాధీన రేఖ వెంబడి పరిస్థితులు అప్పుడప్పుడు ఉద్రిక్తంగా మారుతున్నాయని తెలిపింది. సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, ప్రశాంతత నెలకొనడం భారత్–చైనా ద్వైపాక్షిక సంబంధాల అభివృద్ధికి కీలకమని స్పష్టం చేసింది. వాస్తవాధీన రేఖ వెంబడి యథాతథ స్థితిని ఏకపక్షంగా పునరుద్ఘాటించింది.

డార్క్ వెబ్‌లో అగ్నివీర్ డేటా.. 500 డాలర్లకు అమ్మేందుకు యత్నం.. 14 ఏళ్ల బాలుడిని పట్టుకున్న ఢిల్లీ పోలీసులు



కేంద్ర హోంశాఖకు చెందిన అగ్నివీర్ కెరీర్ ప్రోగ్రెషన్ పోర్టల్ డేటాను డార్క్ వెబ్‌లో విక్రయించేందుకు 14 ఏళ్ల బాలుడు ప్రయత్నించినట్లు ఆరోపణలు రావడం సంచలనం రేపుతున్నాయి. ఢిల్లీ పోలీసుల ప్రత్యేక విభాగం సెప్టెంబర్‌లో డార్క్ వెబ్‌ను పర్యవేక్షిస్తున్న సమయంలో ఈ వ్యవహారాన్ని గుర్తించింది. సుమారు 2,500 మందికి పైగా అగ్నివీర్ల రికార్డులు, 47 ప్రభుత్వ విభాగాలకు సంబంధించిన సమాచారం, అడ్మిన్ యాక్సెస్ వివరాలు తన వద్ద ఉన్నాయని బాలుడు ఒక ప్రకటనలో పేర్కొన్నట్లు సమాచారం. ఇందుకు 500 డాలర్లు క్రిప్టోకరెన్సీ రూపంలో కోరినట్లు దర్యాప్తు వర్గాలు తెలిపాయి. పోలీసులు బాలుడిని గుర్తించి విచారించగా.. పోర్టల్‌ను హ్యాక్ చేసి డేటా సేకరించాడా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. ఈ వ్యవహారంపై ఢిల్లీ పోలీసులు కేంద్ర హోంశాఖకు నివేదిక పంపించింది.దేశ భద్రతకు సంబంధించిన కీలక సమాచారాన్ని సైబర్ నేరగాళ్లు లక్ష్యంగా చేసుకుంటున్న వేళ.. కేవలం 14 ఏళ్ల బాలుడు ఏకంగా అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ పోర్టల్‌లోని డేటాను హ్యాక్ చేసి డార్క్ వెబ్‌లో అమ్మకానికి పెట్టినట్లు ఆరోపణలు రావడం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ వ్యవహారాన్ని గుర్తించిన ఢిల్లీ పోలీసుల ప్రత్యేక విభాగం బాలుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. సుమారు 2500 మందికి పైగా అగ్నివీర్ సిబ్బందికి సంబంధించిన రికార్డులు తన వద్ద ఉన్నాయని చెబుతూ వాటిని క్రిప్టోకరెన్సీ రూపంలో డబ్బు తీసుకుని విక్రయించేందుకు ప్రయత్నించినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఈ వ్యవహారం సెప్టెంబర్‌లో వెలుగులోకి వచ్చినట్లు సమాచారం.ఢిల్లీ పోలీసుల ప్రత్యేక సైబర్ విభాగం డార్క్ వెబ్‌ను పర్యవేక్షిస్తున్న సమయంలో ఓ ఖాతా అనుమానాస్పదంగా కనిపించింది. కేంద్ర హోంశాఖకు చెందిన అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ పోర్టల్ అడ్మిన్ లాగిన్ వివరాలను విక్రయిస్తామంటూ అందులో ప్రకటన కనిపించింది. దీంతో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆ ప్రకటన వెనుక ఉన్నది 14 ఏళ్ల బాలుడిగా గుర్తించి అతడిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారిక వర్గాలను ఉటంకిస్తూ వార్తా కథనాలు పేర్కొన్నాయి. సదరు బాలుడు డార్క్ వెబ్‌లో డేటాను విక్రయించేందుకు క్రిప్టోకరెన్సీ రూపంలో 500 డాలర్లు (సుమారు రూ.50 వేలు) ధర నిర్ణయించినట్లు సమాచారం. కొనుగోలుదారులు తనను సంప్రదించేందుకు డిస్కార్డ్, టెలిగ్రామ్ అకౌంట్ వివరాలను కూడా అందులో పొందుపరిచినట్లు దర్యాప్తు వర్గాలు తెలిపాయి.బాలుడు విక్రయానికి పెట్టినట్లు చెబుతున్న డేటా అత్యంత కీలకమైనదిగా తెలుస్తోంది. సుమారు 47 ప్రభుత్వ విభాగాలకు చెందిన 2,500 మందికి పైగా అగ్నివీర్ సిబ్బంది రికార్డులు తన వద్ద ఉన్నాయని ఆ బాలుడు పేర్కొన్నట్లు సమాచారం. అంతేకాకుండా పోర్టల్ అడ్మిన్ ప్యానెల్‌కు పూర్తి యాక్సెస్, ఏపీఐ డీక్రిప్షన్ కీ, సింగిల్ సైన్-ఆన్ (ఎస్ఎస్ఓ) ఇంటిగ్రేషన్ వివరాలు, బ్యాక్‌ఎండ్ రూట్ మ్యాప్, డేటా నిర్వహణకు అవసరమైన స్క్రిప్టులు కూడా అందిస్తానని ప్రకటనలో పేర్కొన్నట్లు వార్తా కథనాలు వెల్లడించాయి.
అడ్మిన్ ప్యానెల్‌లో యూజర్ మేనేజ్‌మెంట్, సంస్థల వివరాలు, పోలీస్ స్టేషన్లు, నివేదికలు, ఫిర్యాదులు, ఉద్యోగ దరఖాస్తులు, లేఖలు, డేటా దిగుమతి, ఎగుమతి వంటి విభాగాలకు యాక్సెస్ ఉంటుందని పేర్కొన్నట్లు సమాచారం. కేంద్ర హోంశాఖకు చెందిన కెరీర్ ప్రోగ్రెషన్ పోర్టల్‌లోని లోపాలను గుర్తించి బాలుడు అనధికారికంగా ప్రవేశించి ఉండొచ్చని దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ పోర్టల్ ప్రధానంగా నాలుగేళ్ల అగ్నివీర్ సేవ పూర్తి చేసుకున్న తర్వాత ఇతర ఉద్యోగ అవకాశాలను పొందేందుకు ఉపయోగపడేలా రూపొందించారు. కేంద్ర సాయుధ పోలీసు బలగాలు (సీఏపీఎఫ్), అస్సాం రైఫిల్స్, రాష్ట్ర పోలీసు విభాగాలు, ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీల్లో ఉద్యోగ అవకాశాల సమాచారాన్ని అందించడం దీని ఉద్దేశం.

అదానీకి మహారాష్ట్రలో డబుల్ షాక్.. రూ.5,675 కోట్ల ప్రాజెక్టు పనులు నిలిపివేయాలని ఆదేశాలు!



అదానీ సంస్థకు మహారాష్ట్రలో వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. అదానీ గ్రీన్ ఎనర్జీ అనుబంధ సంస్థ చేపడుతున్న తవ్వకాలు, నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని మహారాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆదేశించింది. రూ.5,675 కోట్లతో ప్రతిపాదించిన 1,500 మెగావాట్ల తరళి పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు కోసం తాత్కాలిక కార్మిక శిబిరం, నిల్వ కేంద్రాల ఏర్పాటుకు అనుమతులు లేకుండా పనులు చేపట్టినట్లు తనిఖీలో గుర్తించింది. అనుమతి లేకుండా పనులు తిరిగి ప్రారంభించవద్దని స్పష్టం చేసింది. తాత్కాలిక సదుపాయాల పనులు నిలిపివేసినట్లు అదానీ సంస్థ తెలిపింది. అంతకుముందు జాతీయ వన్యప్రాణి మండలి అనుమతి లేకుండా పనులు ప్రారంభించారనే ఆరోపణలపై అటవీ శాఖ కూడా నోటీసు జారీ చేసింది.మహారాష్ట్రలో అదానీ గ్రూప్‌కు చెందిన భారీ విద్యుత్ ప్రాజెక్టు పనులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పర్యావరణ నిబంధనలు, అవసరమైన అనుమతులు పాటించకుండా తవ్వకాలు, నిర్మాణ పనులు చేపట్టినట్లు గుర్తించిన మహారాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (ఎంపీసీబీ) వాటిని వెంటనే నిలిపివేయాలని ఆదేశించింది. సతారా జిల్లాలోని సావర్‌ఘర్ గ్రామంలో జరుగుతున్న పనులకు సంబంధించి అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ అనుబంధ సంస్థ అదానీ రెన్యూవబుల్ ఎనర్జీ వన్ లిమిటెడ్‌కు ఈ మేరకు స్టాప్ వర్క్ నోటీసు జారీ చేసింది. రూ.5,675 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న 1,500 మెగావాట్ల తరళి ఓపెన్ లూప్డ్ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకు సంబంధించిన పనులపై ఈ చర్య తీసుకుంది.
సతారా జిల్లా పటాన్ తాలూకాలోని సావర్‌ఘర్ గ్రామంలో సర్వే నంబర్లు (గట్ నంబర్లు) 33, 34లో తవ్వకాలు, భూమి అభివృద్ధి పనులు చేపట్టినట్లు కాలుష్య నియంత్రణ మండలి తనిఖీలో గుర్తించింది. తరళి ప్రాజెక్టు కోసం తాత్కాలిక కార్మిక శిబిరం, నిల్వ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ఈ పనులు చేపట్టినట్లు సంస్థ గతంలో తెలిపింది. అయితే ఈ కార్యకలాపాల గురించి కాలుష్య నియంత్రణ మండలికి ముందస్తు సమాచారం ఇవ్వలేదని.. అవసరమైన అనుమతులు కూడా పొందలేదని తనిఖీ నివేదిక పేర్కొంది. అంతేకాకుండా తవ్వకాలు, భూమి అభివృద్ధి పనులకు సంబంధిత అధికారుల నుంచి పర్యావరణ అనుమతి కూడా తీసుకోలేదని గుర్తించింది.సావర్‌ఘర్‌లో పెద్ద ఎత్తున అనధికారిక తవ్వకాలు, నిర్మాణాలు జరుగుతున్నాయని సతారా వన్యప్రాణి సంరక్షణ అధికారి రోహన్ భాటే ఈనెల 19వ తేదీన ఎంపీసీబీ మెంబర్ సెక్రటరీ రాహుల్ రేఖావర్‌కు లేఖ రాశారు. వెంటనే జోక్యం చేసుకుని స్వతంత్ర విచారణ జరిపించాలని కోరారు. కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ 2025 ఫిబ్రవరి 11వ తేదీన జారీ చేసిన పర్యావరణ అనుమతిలో ప్రభావిత గ్రామాలుగా నివాడే, తొండోషి, కలంబే, జాలు మాత్రమే ఉన్నాయని.. సావర్‌ఘర్ పేరు లేదని ఆయన తన ఫిర్యాదులో ప్రస్తావించారు.
ఈ ఫిర్యాదు తర్వాత ఎంపీసీబీ అధికారులు తనిఖీ నిర్వహించారు. సబ్ రీజినల్ అధికారి (సతారా) అమోల్ సత్పుటే తనిఖీ నివేదిక ఆధారంగా చట్టపరమైన చర్యలకు ప్రతిపాదన సమర్పించారు. దీంతో ప్రాంతీయ అధికారి కిరణ్ హసబ్నిస్ ఈనెల 20వ తేదీన స్టాప్ వర్క్ నోటీసు జారీ చేశారు. నీటి కాలుష్య నివారణ, నియంత్రణ చట్టం–1974లోని సెక్షన్ 33ఏ, వాయు కాలుష్య నివారణ, నియంత్రణ చట్టం–1981లోని సెక్షన్ 31ఏ కింద ఎంపీసీబీ ఈ ఆదేశాలు జారీ చేసింది.

ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం



● ఆందోల్ జోగిపేట మునిసిపాలిటీ వైస్ చైర్మన్ చిట్టిబాబు ఆధ్వర్యంలో

అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 22 సంగారెడ్డి జిల్లా:అందోల్ –జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకులసత్య నారాయణ(చిట్టిబాబు) ఆధ్వర్యంలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం చిన్నారులకు రెండు చుక్కల పోలియో మందులు వేయించారు అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని, 15,16,17,వ వార్డులలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరికీ పోలియో వ్యాధి నుంచి రక్షణ కల్పించేందుకు, చిన్నారులకు రెండు చుక్కల పోలియో మందులు వేయించడం జరిగింది, ఈ కార్యక్రమంలో అందోల్– జోగిపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆకుల సత్యనా రాయణ(చిట్టిబాబు) పాల్గొని ఆయన మాట్లా డుతూ, తల్లిదండ్రులు తప్పకుండా తమ ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు, పోలియో చుక్కల మందులు వేయించాలని, కోరారు, పోలియో రహిత సమాజ నిర్మాణానికి, ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా సహకరి ంచా లని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, డాక్టర్ శంకర్, హెడ్ నర్స్ సుజాత, ఏఎన్ఎం వర్కర్ శాంత, అంగన్వాడి టీచర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ కాలేదు, నాయకులు అశోక్,వీరేశం, చెన్నయ్య, విజయ్, భరత్, విన య్, చంటి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.....

ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయాలి



● ఉప్పల్‌లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి , నవంబర్ 22: ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించి వారి ఆరోగ్య పరిం క్షణకు తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచి ంచారు. ఆదివారం ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సబ్ నేషనల్ ఇమ్యునైజేషన్ డే (ఎస్ఎన్ఐడీ) కార్యక్రమంలో భాగంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు రెండు చుక్కల పోలియో మందులు వేయించారు.జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ఆనంద్ ఉప్పల్ బస్ స్టాప్, మెట్రో స్టేషన్, ఇతర రద్దీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను సందర్శిం చారు. టీకాల నిల్వ విధానం, చిన్నారులకు టీకా లు వేసిన అనంతరం వేలికి గుర్తు వేయ డం, వివరాల నమోదు ప్రక్రియను క్షేత్రస్థా యిలో పరిశీలించారు. కేంద్రాల్లో సిబ్బంది పనితీరు, అవసరమైన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా టీకాల అధికారి డాక్టర్ కౌశిక్, జిల్లా అధికారి డాక్టర్ గీత ప్రసాద్, ఉప్పల్ వైద్యాధికారి శౌశీల్య, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

గణేష్పూర్‌లో అక్రమ తవ్వకాలపై పోలీసుల దాడి.. 9 మంది అరెస్ట్



●రెండు స్టోన్ కటింగ్ మిషన్లు స్వాధీనం

జహీరాబాద్, నవంబర్ 22

న్యాల్కల్ మండలం గణేష్పూర్ గ్రామంలో అక్రమ తవ్వకాలపై పోలీసులు దాడి చేసి 9 మందిని అరెస్టు చేశారు. అక్రమ తవ్వకాలపై నిమ్జ్ అధికారుల ఫిర్యాదు మేరకు 15 మందిపై కేసు నమోదు చేసినట్లు పోలీ సులు తెలిపారు. జహీరాబాద్ డీఎస్పీ సైదా, జహీరాబాద్ రూరల్ సర్కిల్ సీఐ నర్సింలు ఆధ్వర్యంలో హద్నూర్ ఎస్ఐ సుజిత్, పోలీసు సిబ్బంది గణేష్పూర్‌లోని గని ప్రాంతంలో తనిఖీలు నిర్వహించి తొమ్మిది మందిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రెండు స్టోన్ కటింగ్ మిషన్లను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వెల్లడిం చారు. అక్రమంగా తవ్వకాలు చేపట్టినా, ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే మాణిక్‌రావు



జహీరాబాద్, నవంబర్ 22 ప్రతినిధి: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ప్రారంభించారు. చిన్నారులకు పోలియో చుక్క లు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా తల్లిదండ్రులు బాధ్యత తీసుకో వాలని సూచించారు. పోలియో నిర్మూలనతో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమ వుతుందని పేర్కొన్నారు. వైద్య సిబ్బంది, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు తంజిం, యాకూబ్, కౌన్సిలర్లు సుజిత విశ్వే శ్వర్, అబ్దు ల్లా, మహిపాల్, జాకీర్, దీపక్, జాహెద్, రాజు, శంకర్‌రెడ్డి, ప్రవీణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు కెరీర్‌పై అవగాహన

●ఉద్యోగ అవకాశాలు, ఉన్నత విద్యపై ప్రత్యేక సదస్సు



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి,నవంబర్ 22: గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు చదువు తోపాటు భవిష్యత్తు లక్ష్యాలపై స్పష్టమైన అవగాహన పెంపొ ందించుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి పద్మజ సూచించారు. మేడ్చల్‌లోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు ఆదివారం కెరీర్ కౌన్సెలింగ్, ఉద్యోగ అవకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.
జిల్లా గిరిజన సంక్షేమ అధికారి పద్మజ అభ్యర్థన మేరకు జిల్లా ఉపాధి అధికారి ఎం. రాధిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న పద్మజ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశిం చుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు.సదస్సులో పదో తరగతి అనంతరం ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ, డిప్లొమా కోర్సుల్లో అవకాశాలను వివరించారు. ఇంటర్ తర్వాత బీఏ, బీకాం, బీఎస్సీ, బీటెక్, బీబీఏ, బీసీఏ తదితర కోర్సుల ఎంపిక, వాటి ద్వారా లభించే ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు. మంచి ఉద్యోగిగా ఎదగడానికి అవసరమైన క్రమశిక్షణ, సమయపాలన, నిజాయితీ, కష్టపడే తత్వం, బృంద స్ఫూర్తి వంటి లక్షణాలను వివరించారు.తెలంగాణ ఉపాధి శాఖ వెబ్‌సైట్ ద్వారా ఉపాధి కార్డు నమోదు చేసుకునే విధానాన్ని, మొబైల్, మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకునే ప్రక్రియను వివరించారు. విద్యార్థులకు పోస్టర్లు, అధ్యయన సామగ్రిని అందజేశారు.కార్యక్రమానికి సహకరించిన జిల్లా గిరిజన సంక్షేమ అధికారి పద్మజ, వసతి గృహ వార్డెన్‌కు జిల్లా ఉపాధి అధికారి ఎం. రాధిక కృతజ్ఞతలు తెలిపారు.

పట్లూర్ సిరిపురం శ్రీశైలం మన్మల పుట్టు పంచల కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ డీజీపీ గోపీనాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఇందిరా అశోక్



వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 22: మర్పల్లి మండలం వికారాబాద్ జిల్లా:పట్లూర్ సిరిపురం శ్రీశైలం మన్మల పుట్టు పంచల కార్యక్రమం శుభం ప్రైవేట్ ఫంక్షన్ హాల్ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ డిజిపి గోపీనాథ్ రెడ్డి,పట్లూర్ మాజీ సర్పంచ్ ఇందిరా అశోక్ బ్రదర్స్ సిరిపురం శ్రీశైలం మంచి మన



సున్న మా ఊరి పెద్దలు మరియు వారి కుమారులు అందరితో కలిసిమెలిసి ఆప్యాయంగా ఆనందంగా సంతోషంగా అందరితో కలిసి ఉండే మంచి మమతాను రాగాలు ఉన్న వ్యక్తులు ఈరోజు వారి కుమారుల పుట్టుపంచల కార్యక్రమానికి వెళ్లి చిన్నారి పొ న్నారి బాల లను ఆశీర్వదించి వారిచ్చిన ఆదిత్యం స్వీకరించి రావడం జరిగిందని మాజీ సర్పంచ్ ఇందిరా అశోక్ తెలిపారు

వరిగుంతం గ్రామానికి గర్వకారణం.. హైకోర్టు న్యాయవాదిగా నీరుడి ప్రశాంత్

● తెలంగాణ హైకోర్టులో అడ్వకేట్‌గా ప్రమాణ స్వీకారం



కొల్చారం, నవంబర్ 22 .కఠోర శ్రమ, పట్టుదల, లక్ష్యంపై అచంచలమైన నమ్మకం ఉంటే ఏ స్థాయికైనా ఎదగవచ్చని వరిగుంతం గ్రామానికి చెందిన నీరుడి ప్రశాంత్ నిరూపించారు. మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని మారుమూల గ్రామం నుంచి ప్రస్థానం ప్రారంభించిన ఆయన, ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ లా కాలేజీలో న్యాయశాస్త్ర పట్టా (ఎల్ఎల్బీ) పూర్తి చేసి, తాజాగా తెలంగాణ హైకోర్టులో న్యాయవాదిగా ప్రమాణ స్వీకారం చేశారు.
ప్రశాంత్ తన విద్యాభ్యాసాన్ని వరిగుంతం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పదో తరగతి వరకు పూర్తి చేశారు. అనంతరం కొల్చారంలో ఇంటర్మీడియట్ చదివి, సిద్దిపేట లోని ఎస్ ఎం హెచ్ కళాశాలలో డిగ్రీ పట్టా పొందారు. ఆ తర్వాత న్యాయవిద్యపై ఆసక్తితో ఉస్మానియా యూనివర్సిటీ లా కాలేజీలో ఎల్.ఎల్.బి పూర్తిచేసి, న్యాయవాద వృత్తిలో అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ.. మార్మూల గ్రామం నుంచి వచ్చి ఉస్మానియా లా కాలేజీలో చదవడం, నేడు ప్రతిష్టాత్మక తెలంగాణ హైకోర్టులో న్యాయవాదిగా ప్రమాణ స్వీకారం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ స్థాయికి చేరుకోవడానికి ప్రోత్సహించిన నాకు నా తల్లిదండ్రులు, గురువులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను అన్నారు. సామాన్య ప్రజలకు, పేదలకు న్యాయం అందించడం నా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. గ్రామీణ నేపథ్యం నుంచి అంచలంచలుగా ఎదిగి హైకోర్టు న్యాయవాదిగా బాధ్యతలు చేపట్టిన ప్రశాంత్ గ్రామీణ నేపథ్యం నుంచి అంచలంచలుగా ఎదిగి హైకోర్టు న్యాయవాదిగా బాధ్యతలు చేపట్టిన నీరుడి ప్రశాంత్ విజయంపై వరిగుంతం గ్రామస్తులు, కొల్చారం మండల ప్రజలు, మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. భవిష్యత్తులో న్యాయవాద రంగంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, పేదలకు న్యాయం అందించే దిశగా ఆయన సేవలు కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నారు.

చిన్నారి హన్వికాకు ఎమ్మెల్యే రాగమయి, దయాకర్ రెడ్డి ఆశీర్వాదం

● అడపా అనిల్ దంపతులకు శు భాకాంక్షలు



ఖమ్మం జిల్లా బ్యూరో నవంబర్ 22: కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు, తల్లాడ మండలంలోని నూతనకల్ గ్రామానికి చెందిన యువనేత అడపా అనిల్ చౌదరి, నవ్య దంపతుల ముద్దుల కూతురు హన్విక అన్న ప్రాసన్న వేడుక ఆదివారం ఆర్బి గార్డెన్లో వైభవపేతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ తుం బురు దయాకర్ రెడ్డి, ప్రముఖ వైద్యులు కెవి కృష్ణారావు, జిల్లా, మండలాల, నాయకులు హాజరై చిన్నారిని అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అనిల్ చౌదరి దంపతులకు వారు శుభాకాంక్షలు తెలిపి దీవించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు,



రామప్ప నందీశ్వర స్వామి అభిషేకం వాయిదా..
భక్తులు గమనించగలరు..!



వెంకటాపూర్ రామప్ప నవంబర్ 12 (పీపుల్స్ న్యూస్) :వెంకటాపూర్ మండలం పాలం పేటలోని ప్రపంచ ప్రసిద్ధి చెందిన రామప్ప దేవాలయంలో ఆదివారం సాయంత్రం 4:30 గంటలకు నిర్వహించ తలపెట్టిన నందీశ్వర స్వామి ప్రకాల దోష అభిషేక కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా పడినట్లు ఆలయ ఈఓ ఇమ్మడి భాస్కర్ తెలిపారు.
అనివార్య కారణాల వల్ల కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నామన్నారు. మరల కార్యక్ర మాన్ని నిర్వహించే తేదీని ప్రకటిస్తామని అన్నారు. భక్తులు ఈ విషయాన్ని గమనిం చాలని ఈఓ సూచించారు.

కొనసాగుతున్న చరిత్ర అన్వేషణ





ఖమ్మం/నవంబర్ 22/(పీపుల్స్ న్యూస్) :
తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఆదేశానుసారం నేలకొండపల్లి బౌద్ధ స్తూపం, బైరాగి గుట్ట పరిసర ప్రాంతాల్లో బౌద్ధ ఆరామాలు, ప్రాచీన మానవుని గూర్చి, వారి జీవనశైలిని గూర్చి గత నెల రోజుల నుంచి భావి తరాలకు తెలియజేసే విధంగా,పురాతత్వ శాస్త్రవేత్తలు ఎంతో శ్రమించి చారిత్రిక ఆనవాళ్లను వెలికి తీసే పనిలో నిమగ్న మయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పురా వస్తు శాఖ డాక్టర్ సక్రు, డిప్యూటీ డైరెక్టర్ పి నాగరాజు, గ్రీన్ ఎన్విరాన్మెంట్ సొసైటీ డైరెక్టర్ డి. రవికుమార్ అసిస్టెంట్ డైరెక్టర్ మల్లు నాయక్, రమాదేవి యువ శాస్త్రవేత్తలు అశ్విన్ కుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా పోలీస్ బ్యాండ్ పోటీల్లో తెలంగాణ పోలీస్‌కు రజతం!



- బిగిల్ విభాగంలో జాతీయ స్థాయిలో సత్తాచాటిన పోలీస్ బృందం
- విజేతలను అభినందించిన డీజీపీ సీవీ ఆనంద్

హైదరాబాద్, క్రైమ్ బ్యూరో నవంబర్ 22 (పీపుల్స్ న్యూస్) : జాతీయ స్థాయిలో తెలంగాణ పోలీస్ సత్తాచాటింది. 27వ ఆల్ ఇండియా పోలీస్ బ్యాండ్ పోటీలు (2026--27)లో బిగిల్ విభాగంలో తెలంగాణ పోలీస్ బృందం రజత పతకం సాధించింది. ఈ ఘనత సాధించిన పోలీస్ సిబ్బందిని డీజీపీ సీవీ ఆనంద్ అభినందించారు.నవంబర్ 16 నుంచి 20 వరకు హైదరా బాద్‌లోని సీఆర్‌పీఎఫ్ గ్రూప్ సెంటర్‌లో నిర్వహించిన ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల పోలీసులు, కేంద్ర పోలీస్ బలగాలకు చెందిన బ్యాండ్, బిగిల్ బృందాలు పాల్గొన్నాయి. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి రజత పతకం సాధించడం తెలంగాణ పోలీస్‌కు గర్వకారణమని డీజీపీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా డీజీపీ మాట్లా డుతూ.. తెలంగాణ పోలీస్ బిగిల్, బ్యాండ్ బృం దాలను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దే ందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో మరిన్ని విజ యాలు సాధించేలా అవసరమైన ప్రోత్సాహం, శిక్షణ అందిస్తామని వెల్లడించారు.
రజత పతకం సాధించిన బృందంలో ఎస్. సంతోష్ (హెచ్‌సీ 1967) ఇన్‌చార్జ్, కెప్టెన్‌గా వ్యవహరించగా, కె. స్వామి (హెచ్‌సీ 2562), ఎస్. వెంకటయ్య (హెచ్‌సీ 873), జి. వెంకటస్వామి (హెచ్‌సీ 1427), ఏవీఎస్ భావన రుషి (హెచ్‌సీ 197), కె. రామ్‌లాల్ (పీసీ 3361), ఎస్. ప్రవీణ్ కుమార్ (పీసీ 10250) సభ్యులుగా ఉన్నారు.వీరంతా రాష్ట్రం లోని వివిధ పోలీస్ బెటాలియన్లు, పోలీస్ శిక్షణ సంస్థలు, హైదరాబాద్ సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఐజీ డా. గజరావు భూపాల్, స్పోర్ట్స్ డీఎస్పీ డా. రామారావుతో పాటు పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

వంటగదిలో బొద్దింకలు + చీమలు నివారణకు సులభమైన చిట్కాలు!

ఇంట్లో ఎంత శుభ్రంగా ఉన్నా, వంటగదిలో బొద్దింకలు, చీమల బెడద చాలామందిని వేధిస్తుంటుంది. ఆహార పదార్థాలు, తేమ, చీకటి ప్రదేశాలు ఉండటం వల్ల ఇవి వంటగదిని తమ ఆవాసంగా మార్చుకుంటాయి. బొద్దింకలు, చీమల వల్ల ఆహారం కలుషితం కావడమే కాకుండా, వివిధ రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం కూడా ఉంటుంది. ఇంట్లో ఉండే సహజ సిద్ధమైన వస్తువులతోనే వీటిని సులభంగా తరిమికొట్టవచ్చు. వంటగదిలో బొద్దింకలు, చీమలు అడుగుపెట్టకుండా ఉండాలంటే ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.. వంటగది ఎంత శుభ్రంగా ఉంచుకున్నా ఒక్కోసారి బొద్దింకలు, చీమలు కనిపిస్తుంటాయి. రాత్రివేళ వంటగదిలో లైట్లు వేయగానే బొద్దింకలు పరుగులు తీయడం, తీపి పదార్థాలు బయట పెడితే చీమలు గుంపులుగా చేరడం చాలామంది ఇళ్లలో



కనిపించే సమస్యే. ముఖ్యంగా ఆహార పదార్థాలు ఉంచే డబ్బాల దగ్గర, సింక్ కింద, గ్యాస్ స్టవ్ మూలల్లో ఇవి ఎక్కువగా కనిపిస్తుంటాయి. ఎంత జాగ్రత్తగా ఉన్నా ఏదో ఒక మూల నుంచి వచ్చి చేరుతుంటాయి. చీమలు చక్కెర, బెల్లం వంటి తీపి పదార్థాల కోసం గుంపులుగా వస్తే..
బొద్దింకలు ఆహార వ్యర్థాలు, తేమ ఉన్న ప్రదేశాల్లో చేరి అక్కడే గుడ్లు పెట్టి వాటి సంఖ్యను పెంచుకుంటాయి. ఇవి ఆహార పదార్థాలపై తిరగితే ప్రమాదం ఉంది.

డిప్యూటీ కమిషనర్ కుర్చీలో ఉండి ఏం ప్రయోజనం?
అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోలేని అధికారానికి అర్థమేంటి?

- ముడుపులు అందుతున్నాయనే ఆరోపణలు.. అందుకే అక్రమ నిర్మాణాలపై చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారా?
- కిందిస్థాయి సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారా? లేక అక్రమ నిర్మాణాలకు పరోక్షంగా వెసులుబాటు కల్పిస్తున్నారా?
- అక్రమ నిర్మాణాలు కళ్లముందే వెలుస్తుంటే టౌన్‌ప్లానింగ్ సిబ్బంది కళ్లు మూసుకున్నారా?
- బిల్డర్లకు అభయహస్తం.. సామాన్యులకు నిబంధనల చురకలు! సర్కిల్--59లో ఇదేనా పాలనా తీరు?
- ఫిర్యాదులు వస్తున్నా చర్యలు శూన్యం.. డిప్యూటీ కమిషనర్ మౌనం వెనుక అంతర్యమేమిటి?
- అక్రమ నిర్మాణాలకు బాధ్యులెవరు? నిర్లక్ష్యపు అధికారులపై చర్యలు తీసుకునేదెవరు?
- ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్నా పట్టించుకోరా? అక్రమ నిర్మాణాల వెనుక ఆర్థిక లావాదేవీలపై విచారణ ఏది?
- సిబ్బందిపై పర్యవేక్షణ లేని డిప్యూటీ కమిషనర్.. సర్కిల్‌లో బాధ్యతలు నిర్వహిస్తున్నదెవరు?
- నిర్మాణం పూర్తయ్యే వరకు నిద్రపోతారా? కూల్చివేతల సమయానికే అధికారులకు చట్టాలు గుర్తొస్తాయా?



కుత్బుల్లాపూర్, నవంబర్ 23 (పీపుల్స్ న్యూస్) :దుండిగల్ సర్కిల్--59 పరిధిలో అక్రమ నిర్మాణాల వ్యవహారం రోజురో జుకూ చర్చనీ యాంశంగా మారుతోంది. ప్రభుత్వ నిబంధ నలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగు తున్నా యన్న ఫిర్యాదులు వినిపిస్తున్నా సంబంధిత టౌన్‌ప్లానింగ్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది స్పందన ఏమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలు జరుగుతున్న సమయంలో వాటిని గుర్తించి అడ్డుకోవాల్సిన బాధ్యత అధికారులపై లేదా? ఫిర్యాదులు అందిన తర్వాత కూడా చర్యలు తీసుకోకపోతే అందుకు బాధ్యత వహించేది ఎవరు?

డిప్యూటీ కమిషనర్ బాధ్యత ఏమిటి?

సర్కిల్ పరిధిలో పరిపాలన, పర్యవేక్షణ బాధ్య తలు నిర్వహించాల్సిన డిప్యూటీ కమి షనర్ అక్రమ నిర్మాణాల విషయంలో ఎలాంటి చర్య లు తీసుకుంటున్నారు? కిందిస్థాయి సిబ్బంది విధుల నిర్వహణను పర్యవేక్షించాల్సిన బాధ్యత లేదా? అక్రమ నిర్మాణాలు జరుగుతున్న విషయం తెలిసినా సంబంధిత సిబ్బందిపై



చర్యలు తీసుకోకపోవడానికి కారణమేమిటి? కేవ లం ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రమే స్పందిస్తారా? లేక నిర్మాణం ప్రారంభమైనప్పటి నుంచే పర్యవేక్షణ ఉంటుందా? అన్న ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

ముడుపుల ఆరోపణలపై విచారణ ఏది?

అక్రమ నిర్మాణాలకు సంబంధించి కొందరు అధికారులకు ముడుపులు అందుతున్నాయనే అనుమానాలు, ఆరోపణలు స్థానికంగా వినిపి స్తున్నాయి. ఈ ఆరోపణల్లో డిప్యూటీ కమిషనర్ ప్రమేయం ఉందా? ముడుపులు అందుతు న్నాయనే కారణంతోనే అక్రమ నిర్మాణాలపై మౌనం పాటిస్తున్నారా? అన్న ప్రశ్నలు తలె త్తుతున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి ఇప్పటివరకు బహిరంగంగా నిర్ధా రణ అయిన ఆధారాలు లేవు. అందువల్ల ఉన్న తాధికారులు నిష్పక్షపాత విచారణ జరిపించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది.



కిందిస్థాయి సిబ్బందిపై చర్యలు ఎందుకు లేవు?

సర్కిల్‌లో అక్రమ నిర్మాణాలను గుర్తించడం, క్షేత్రస్థాయిలో పరిశీలించడం, నోటీసులు జారీ చేయడం, నిబంధనల ప్రకారం తదుపరి చర్య లు చేపట్టడం సంబంధిత అధికారుల విధుల్లో భాగం. మరి అక్రమ నిర్మాణాలు కొనసా గుతు







న్నప్పుడు క్షేత్రస్థాయి సిబ్బంది ఏం చేస్తు న్నారు? విధుల్లో నిర్లక్ష్యం వహించిన సిబ్బం దిపై డిప్యూటీ కమిషనర్ చర్యలు తీసుకు న్నారా? తీసుకోకపోతే అందుకు కారణమేంటి? అన్నది స్పష్టం చేయాలి.

కమిషనర్ జోక్యం చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందా?

దుండిగల్ సర్కిల్--59లో జరుగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమ నిర్మా ణాలపై సీఎంసీ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి. డిప్యూటీ కమిషనర్ విధుల నిర్వహణ, టౌన్‌ప్లానింగ్ సిబ్బంది క్షేత్రస్థాయి పర్యవేక్షణ, అందిన ఫిర్యాదులు, జారీ చేసిన నోటీసులు, తీసుకున్న చర్యలపై సమగ్ర విచా రణ చేపట్టాలి. అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగుతున్నట్లు తేలితే బాధ్యు లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి.
అధికారుల కుర్చీలకు బాధ్యతలు ఉన్నప్పుడు.. ఆ బాధ్యతల నిర్వహణపై ప్రశ్నలు వచ్చిన ప్పుడు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదా? అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోక పోవడానికి కారణాలేమిటో డిప్యూటీ కమిషనర్ బహిరంగంగా వివరణ ఇస్తారా? ముడుపుల ఆరోపణలపై విచారణకు ఉన్నతాధికారులు ఆదేశిస్తారా? లేక సర్కిల్--59లో ఇదే పరిస్థితి కొనసాగుతుందా? అన్నది వేచి చూడాలి.

భరత్‌నగర్ కాలనీలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించిన కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి

బాలానగర్ నవంబర్ 22 (పీపుల్స్ న్యూస్) :కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని భరత్‌నగర్ కాలనీలో చిన్నారుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి భరత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి, కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పి. నాగిరెడ్డి మాట్లాడుతూ చిన్నారులను పోలియో మహమ్మారి నుంచి రక్షించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పోలియో వ్యాధి బారిన పడకుండా పిల్లలకు నిర్దిష్ట సమయంలో పోలియో చుక్కలు వేయించడం తల్లిదండ్రుల బాధ్యత అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలియో నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చక్కటి ఏర్పాట్లు చేయడం



అభినందనీయమని అన్నారు. వైద్య సిబ్బంది, సంబంధిత శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, పరిసర ప్రాంతాల్లోని ఇతర తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. చిన్నారులకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు నాగేశ్వర్‌రావు, బాబు, నరేష్‌కుమార్, మధు, వెంకటేష్ యాదవ్, సంతోష్‌కుమార్, వెంకటేష్, శ్రీనివాస్, కవిత తదితరులు పాల్గొన్నారు.

వేలేరులో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించిన సర్పంచ్ బిల్లా యాదగిరి



వేలేరు, నవంబర్,22, :
వేలేరు మండల కేంద్రంలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించిన మీ "బిల్లా యాదగిరి", వేలేరు సర్పంచ్ వేలేరు మేజర్ గ్రామపంచాయతీ, ఈ సందర్భంగా సర్పంచ్, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని పోలియో రహితంగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది, తల్లిదండ్రులు ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, వేలేరు మండల కేంద్రంలో, (పీహెచ్ సీ)హెల్త్ సబ్ సెంటర్, అంబేద్కర్ సెంటర్లో పోలియో చుక్కల కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఈరోజు ఉదయం 7, నుండి సాయంత్రం 6 గంటల వరకు హెల్త్, అంగన్వాడి సిబ్బంది అందుబాటులో ఉంటారని, సర్పంచ్ తెలియజేసినారు.
ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మేఘన (హెచ్ ఓ),(ఏ ఎన్ ఎమ్) కనకమ్మ, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్స్, సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోళ్లు సజావుగా సాగుతున్నాయి.. రైతులు సంతోషంగా ఉన్నార..

* రైతుల పేరుతో తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదు
* ఎమ్మెల్యేగా ప్రజల సమస్యలు పరిష్కరించాలి.. విమర్శలకే పరిమితం కావొద్దు..
* మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి / నవంబర్ 22 :నియోజకవర్గవ్యాప్తంగా వడ్ల కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటుంటే, దీనిని జీర్ణించుకోలేక మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు తప్పుడు ఆరోపణలు చేయడం దురదృష్టకరమని మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి మండిపడ్డారు. ఆదివారం నంగునూరు మండలం సిద్దన్నపేట మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల పట్ల బాధ్యతగా వ్యవహరించాల్సిన ప్రజాప్రతినిధి, వాస్తవాలను తెలుసుకోకుండా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారంటూ ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. సొంత నియోజకవర్గంలో రైతులకు సమస్యలు ఉన్నాయని చెబుతున్నప్పుడు, వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన బాధ్యత



ఎమ్మెల్యేగా హరీశ్ రావుపై లేదా? అని ప్రశ్నించారు.
మీ పార్టీకి చెందిన వారే, మీ అనుచరులే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులుగా ఉన్నప్పటికీ ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోవడానికి కారణమేంటో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే ముందుగా మీ పరిధిలోని కొనుగోలు కేంద్రాల పరిస్థితిని చక్కదిద్దాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో మీ అందదండలతో ప్రభుత్వ ధాన్యాన్ని విక్రయించిన మిల్లర్లే, ఇప్పుడు ధాన్యం కొరతను భర్తీ చేసుకునేందుకు పెద్ద ఎత్తున సొంతంగా కొనుగోళ్లు చేసుకునే అవకాశం పొందుతున్నారని ఆరోపించారు. ఒకవైపు మిల్లర్ల కొనుగోళ్లకు అవకాశం కల్పిస్తూ, మరోవైపు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడం లేదంటూ విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.
సన్నరకం వడ్లకు ప్రభుత్వం అధిక ధర చెల్లిస్తోందని, పంట కోతకు రాకముందే రైతులకు మెరుగైన ధర లభించేలా కొనుగోళ్లు జరిగాయని యాదగిరి స్పష్టం చేశారు. ఐకేపీ ద్వారా నిర్వహించే కొనుగోలు కేంద్రాలను, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా నిర్వహించే కేంద్రాలను రద్దు చేశారన్న ఆరోపణల్లో వాస్తవం లేదని కొట్టిపారేశారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను గందరగోళానికి గురిచేయకుండా వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని హరీశ్ రావుకు హితవు పలికారు.

మల్లికుదుర్ల లో ఇందిరమ్మ జీవిత బీమా సద్వినియోగం
చేసుకోవాలి సర్పంచ్ జక్కుల మౌనిక సంపత్ యాదవ్



వేలేరు,నవంబర్ 22,
హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలో సెలవు దినం కూడా ప్రజలకు అందుబాటులో ఉండి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం రిజిస్ట్రేషన్ హెల్ప్ డెస్క్‌ను పర్యవేక్షించిన గ్రామ సర్పంచ్ జక్కుల మౌనిక సంపత్ యాదవ్.
గ్రామ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించాలనే లక్ష్యంతో గ్రామ సర్పంచ్ సెలవు దినం అయినప్పటికీ విధులు నిర్వహించారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం రిజిస్ట్రేషన్ కోసం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌ను దగ్గరుండి పర్యవేక్షిస్తూ ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించారు.రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. ప్రజా సేవే ప్రధాన లక్ష్యంగా సెలవు దినం అయిన ఆదివారం సైతం ప్రజలకు అందుబాటులో ఉంటూ కార్యక్రమాన్ని కొనసాగించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత సిబ్బంది,
గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ రామ నాటక నికేతన్ వజ్రోత్సవ వేడుకలు



(శేరిలింగంపల్లి న్యూస్) :మాదాపూర్ లోని శిల్పకళా వేదికలో ఆదివారం శ్రీ రామ నాటక నికేతన్ 60 ఏళ్ల ప్రస్థానాన్ని పురస్కరించుకునీ వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఎంపీ లక్ష్మణ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ... గత 60 సంవత్సరాలుగా ఈ రంగంలో విశిష్ట సేవలందిస్తున్న శ్రీరామ నాటక సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు. భారత సంప్రదాయ, సనాతన కళలను భవిష్యత్తు తరాలకు అందించడం ఎంతో గొప్ప విషయమన్నారు. 1966లో గురు వీఎస్ రామమూర్తి స్థాపించిన ఈ సంస్థ ఇప్పటివరకు 3 వేల మందికి



పైగా విద్యార్థులకు భరతనాట్యంలో శిక్షణ అందించి, 10 వేలకు పైగా ప్రదర్శనలనిచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. గురు మంజుల రామస్వామి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ సంస్థ వేడుకల్లో 'సంభవామి యుగే యుగే' పేరిట ప్రత్యేక నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రముఖులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

జనగామ ప్రభుత్వ ఆస్పత్రిలో వెంటనే ఎంఆర్ఐ స్కానింగ్ యంత్రం ఏర్పాటు చేయాలి

* తెలంగాణ ఉద్యమకారుడు ఈగం శ్రీనివాస్



జనగామ జిల్లా :జనగామ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో వెంటనే ఎంఆర్ఐ స్కానింగ్ యంత్రాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈగం శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కేంద్రంలో పెద్ద ప్రభుత్వ ఆస్పత్రి ఉన్నప్పటికీ ఎంఆర్ఐ స్కానింగ్ సౌకర్యం అందుబాటులో లేకపోవడం విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్పత్రికి నిత్యం వందలాది మంది వివిధ అనారోగ్య సమస్యలతో వస్తున్నారని, వైద్యులు ఎంఆర్ఐ స్కానింగ్ అవసరమని సూచించినప్పుడు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వస్తోందని తెలిపారు. స్థానికంగా ఈ సౌకర్యం లేకపోవడంతో రోగులు సుమారు 60 కిలోమీటర్ల దూరంలోని హనుమకొండకు లేదా 100 కిలోమీటర్ల దూరంలోని హైదరాబాద్‌కు వెళ్లాల్సి వస్తోందని పేర్కొన్నారు. జనగామ జిల్లాతో పాటు చుట్టుపక్కల మూడు నియోజకవర్గాల పేద ప్రజలకు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి ప్రధాన వైద్య కేంద్రంగా ఉందని, ఇక్కడ ఎంఆర్ఐ సౌకర్యం లేకపోవడం వల్ల నిరుపేద రోగులు ఆర్థికంగా, శారీరకంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తక్షణమే స్పందించాలని విజ్ఞప్తి చేశారు. పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని జనగామ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో వెంటనే ఎంఆర్ఐ స్కానింగ్ యంత్రాన్ని ఏర్పాటు చేయాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణ నాయక్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా డీఎంహెచ్ఓ, ఆస్పత్రి సూపరింటెండెంట్ లు ప్రత్యేక చొరవ తీసుకొని వెంటనే ఎంఆర్ఐ స్కానింగ్ యంత్రాన్ని అమలు చేయగలరు అని ఈగం శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

మేడిపల్లిలో కమ్మవారి వన భోజనాలు



మేడిపల్లి నవంబర్ 22 : వన భోజనాలతో సంస్కృతి సాంప్రదాయాలు, తోటి కులస్తుల మధ్య ఐక్యతా భావం పెంపొం దుతుందని కమ్మవారి సేవాసమితి సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం మేడిపల్లిలో నిర్వహిం చిన వన భోజనాలలో రాజకీయ ప్రముఖులు, సామాజికవేత్తలు పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా రావి జయధీర్ ప్రముఖ పారిశ్రామికవేత్త, సామాజికవేత్త గారు మాట్లాడుతూ కమ్మవారిలో పరస్పర అవగాహన, ఐక్యత భావం కారణంగా కులస్తులు సమాజానికి తమ వంతు సేవాభావాన్ని నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాలలో కమ్మవారి ఉనికిని చాటి చెప్పే విధంగా జరుగుతున్న పలు కార్యక్రమాలు విద్యాభివృద్ధి, ఆర్థిక అభివృద్ధి, సామాజిక అభి వృద్ధి మరియు చురుకైన రాజకీయాలు చేయ డం లో నా వంతు సహాయ సహకారాలు తప్పనిసరిగా అందిస్తానని సందర్భంగా ఆయన హామీ ఇస్తూ అదే విధంగా మనవారు సమాజ శ్రేయస్సు మానవాళి అభివృద్ధికి తమ వంతు కృషి చేయడం పట్ల ఆయన సంతోషం వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. వన భోజనాలలో భాగంగా మహిళలు చిన్నారులకు క్రీడా సాంస్కృ తిక పోటీలు నిర్వహించి బహుమతులను అంద జేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు సత్యనా రా యణ, కొత్త రామారావు , పొలవరపు శ్రీని వాస్ ప్రసాద్ గుత్తికొండ శ్రీనివాసరావు, రవి జ యధీర్, తాళ్లూరి సతీష్
తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పోలియో చుక్కలు వేయించిన అభిలాష్ యాదవ్

నవంబర్ 22(కూకట్ పల్లి): ఐదేళ్లలోపు పిల్లలందరూ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించుకోవాలి. పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలని మూసాపేట్ భారత్‌నగర్‌కు చెందిన అభిలాష్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ఈ సంద ర్భంగా అభిలాష్ యాదవ్ మాట్లాడుతూ, ఐదేళ ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, తల్లిదండ్రులు ఈ విష యంలో నిర్లక్ష్యం చేయకుండా పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచి ంచారు. పోలియో నివారణకు ప్రభుత్వంతో పాటు ప్రజలందరూ సహకరించాలని కోరారు. పిల్లలు ఆరోగ్యంగా ఎదిగి, తల్లిదండ్రులతో కలిసి సంతోషంగా



ఉండాలనే లక్ష్యంతో ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. పోలియో చుక్కల కార్యక్రమానికి సహకరిస్తున్న వైద్య సిబ్బ ందిని అభినందించారు.

మాజీ మంత్రి హరీష్ రావు గారిని కలిసిన గుండాల మల్లేష్ గౌడ్ బృందం

హైదరాబాద్ : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు మళ్లీ ముఖ్యమంత్రి కావాలని 2029 లో బీ ఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని నల్గొండ జిల్లా చెరువుగట్టు దేవస్థానం నుండి ఎర్రవల్లి వరకు భారత రాష్ట్ర సమితి నాయకులు గుండాల మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో చేసిన పాదయాత్ర విజయవంతమైన సందర్భంగా భారత రాష్ట్ర సమితి అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు గారిని కలిసి పాదయాత్ర విజయవంతం గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు గ్రామాలలో తిరిగి యువతను మేలుకొలుపు పార్టీ కోసం పటిష్టంగా పనిచేయాలని సూచించారు. అలాగే మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ మరియు భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు గట్టు రామచంద్రయ్య గారిని, మాజీ ఎస్సీ ఎస్టి కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ గారిని కలిసి మల్లేష్ గౌడ్ వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాదయాత్ర బృందం సభ్యులు, మునుగోడు నియోజకవర్గ నాయకులు మరియు నాగార్జునసాగర్ నియోజకవర్గ నాయకులు, నకి రే కల్ నియోజకవర్గ, నల్గొండ,



నియోజకవర్గ నాయకులు నాయకులు, పాల్గొన్నారు.

చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసిన దొంతిరి హరిశంకర్ రెడ్డి

మేడిపల్లి :మేడిపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగ ణంలోని అంగన్ వాడి కేంద్రం-2 లో పీర్జా దిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డితో కలిసి మాజీ కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా విభాగం మాజీ అధ్యక్షురాలు కొరిపెల్లి నిర్మల , సీనియర్ యువ నాయకులు శ్యామల శ్రీనివాస్, డివిజన్ మాజీ అధ్యక్షులు జగన్ రెడ్డి, కిరణ్ నాయక్, మధు, రామురెడ్డి, శివ రా జ్, నర్సింహ, శ్రీను నాయక్, కళ్యాణ్, సత్యనారాయణ, రామా ం జనేయులు, విజయ్ నాయక్, రాధాకృష్ణ, రవీందర్ రెడ్డి, శ్రీను రవినాయక్‌విజయ్ అంగన్ వాడీ టీచర్,తదితరులు పాల్గొన్నారు.



సైబరాబాద్‌లో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్.. 288 మందిపై కేసులు!

- మద్యం మత్తులో పట్టుబడిన వారిలో 20 మందికి 301 నుంచి 550 ఎంజీ వరకు బీఏసీ నమోదు
- వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే పదేళ్ల జైలు శిక్ష తప్పదు.. పోలీసుల హెచ్చరిక

సైబరాబాద్ కమిషనరేట్: క్రైమ్ బ్యూరో నవంబర్ 22 (పీపుల్స్ న్యూస్) :వీకెండ్ నేపథ్యంలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝుళిపించారు. కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఏకంగా 288 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వీరిపై పోలీసులు కేసులు నమోదు చేశారు.సైబరాబాద్ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ (అడ్మిన్) జి. నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రత్యేక తనిఖీల్లో 241 మంది ద్విచక్ర వాహనదారులు, 12 మంది ఆటో డ్రైవర్లు, 34 మంది కార్ల డ్రైవర్లు, ఒక హెవీ వెహికల్ డ్రైవర్ పట్టుబడ్డారు.

➜ బీఏసీ స్థాయిల ఆధారంగా కేసుల వివరాలు

పట్టుబడిన 288 మందిలో 231 మందికి 36 నుంచి 200 ఎంజీ/100 ఎంఎల్ వరకు, 37 మందికి 201 నుంచి 300 ఎంజీ/100 ఎంఎల్ వరకు, మరో 20 మందికి 301 నుంచి 550 ఎంజీ/100 ఎంఎల్ వరకు బ్లడ్ ఆల్కహాల్ కాన్సంట్రేషన్



(బీఏసీ) నమోదైంది. వీరందరినీ చట్టపరమైన చర్యల్లో భాగంగా కోర్టులో హాజరుపరచనున్నట్లు పోలీసులు వెల్లడించారు.

➜ ప్రమాదాలకు కారణమైతే కఠిన చర్యలు

మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు హెచ్చరించారు. మద్యం మత్తులో

DRUNK AND DRIVE REPORT FROM 20.11.2026 to 21.11.2026

PS WISE BOOKED CASES	
PS NAME	NO OF CASES
Madhapur Tr PS	18
Gachibowli Tr PS	23
Narsingi Tr PS	12
Raidurgam Tr PS	24
Miyapur Tr PS	40
Kukatpally Tr PS	22
Balanagar Tr PS	29
Jeedimetla Tr PS	30
Patancheru Tr PS	13
KPHB Tr PS	21
Medchal Tr PS	23
RC Puram Tr PS	25
Kollur Tr PS	8
Total	288

Wheeler type	No of cases booked
2 Wheeler	241
3 Wheeler	12
4 Wheeler	34
Heavy vehicle	1
Total	288

Age Based	
Age	No of cases
<18	0
18-20	6
21-30	130
31-40	88
41-50	43
51- 60	20
61 Above	1
Total	288

BAC Count	No of cases booked
36 - 50	31
51-100	89
101-150	77
151-200	34
201-300	37
301-500 Above	20
Total	288

వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే భారతీయ న్యాయ సంహిత--2023లోని సెక్షన్ 105 కింద కేసు నమోదు చేసే అవకాశం ఉందని తెలిపారు. ఈ సెక్షన్ ప్రకారం నేరం రుజువైతే గరిష్టంగా పదేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉందని స్పష్టం చేశారు.

➜ 218 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు కోర్టు పరిష్కారం

ఇదిలా ఉండగా, నవంబర్ 16 నుంచి 21వ తేదీ వరకు గత వారంలో మొత్తం 218 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. ఈ కేసుల్లో 218 మందికి జరిమానాలు విధించినట్లు ట్రాఫిక్ పోలీసు అధికారులు వెల్లడించారు.
మద్యం సేవించి వాహనాలు నడిపి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టవద్దని, వాహనం నడిపే సమయంలో బాధ్యతగా వ్యవహరించాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు సూచించారు.

పండుగల సమయంలో స్వీట్లను ఎక్కువగా తింటే షుగర్ లెవల్స్ ఎప్పటికీ అలాగే ఉంటాయా..?



పండుగలు, వేడుకలు వచ్చాయంటే స్వీట్లు, పిండి వంటలు, చక్కెర పానీయాలు తీసుకోవడం సాధారణం. అయితే కొన్ని రోజుల పాటు మితిమీరిన చక్కెర పదార్థాలు తీసుకున్న తర్వాత తిరిగి సాధారణ ఆహారపు అలవాట్లకు మారినా రక్తంలో చక్కెర స్థాయిలు వెంటనే అదుపులోకి వస్తాయా? అనే సందేహం చాలామందిలో ఉంటుంది.
ముఖ్యంగా మధుమేహం లేదా ప్రీడయాబెటిస్ ఉన్నవారిలో ఈ ప్రభావం ఎక్కువగా కనిపించే అవకాశం ఉంటుంది. అయితే కొన్ని రోజులు ఆహార నియమాలు పాటించకపోవడం వల్ల ప్రతి ఒక్కరిలో వారాల తరబడి రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే ఉంటాయని చెప్పడానికి తగిన ఆధారాలు లేవు. చక్కెర స్థాయిలు నిరంతరం అసాధారణంగా నమోదవుతుంటే మాత్రం వైద్యులను సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలి.స్వీట్లను తిన్నాక పరిస్థితి ఎలా ఉంటుంది..?మనం తీసుకునే కార్బోహైడ్రేట్లు జీర్ణక్రియ సమయంలో చక్కెరలుగా విడిపోయి రక్తంలో కలుస్తాయి. ఈ గ్లూకోజ్‌ను శరీర కణాలు ఉపయోగించుకోవడానికి, అదనపు గ్లూకోజ్‌ను నిల్వ చేసుకోవడానికి క్లోమగ్రంథి ఉత్పత్తి చేసే ఇన్సులిన్ సహాయపడుతుంది. సాధారణంగా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించగలిగే వారిలో ఈ ప్రక్రియ ద్వారా కొంత సమయానికి గ్లూకోజ్ స్థాయిలు తిరిగి సాధారణ స్థితికి చేరుకుంటాయి. భోజనం చేసిన తర్వాత రక్తంలో చక్కెర పెరగడం సహజమే. అయితే తీసుకున్న ఆహారం పరిమాణం, శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి, దానికి శరీరం స్పందించే విధానాన్ని బట్టి ఈ పెరుగుదలలో తేడాలు ఉంటాయి. కొన్ని రోజుల పాటు శరీరానికి అవసరమైన దానికంటే ఎక్కువ కేలరీలు తీసుకోవడం జీవక్రియపై ప్రభావం చూపుతాయి.
స్వల్పకాలంలో అధికంగా చక్కెర తీసుకోవడం వల్ల కాలేయంలో కొవ్వు పేరుకుపోవడంతోపాటు ఇన్సులిన్‌కు కాలేయం స్పందించే సామర్థ్యం తగ్గినట్లు చిన్నపాటి అధ్యయనాలు వెల్లడించాయి. అయితే ఆరోగ్యవంతుల్లో కొద్దిరోజుల పాటు అతిగా ఆహారం తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సున్నితత్వం, గ్లూకోజ్ స్పందనలో మార్పులు వస్తాయని నిరూపితం కాలేదు.
ప్రీడయాబెటిస్ ఉంటే..ముఖ్యంగా ప్రీడయాబెటిస్ ఉన్నవారిలో రక్తంలో చక్కెర నియంత్రణ ఇప్పటికే బలహీనంగా ఉంటుంది. ఇన్సులిన్ నిరోధకత కారణంగా శరీర కణాలు ఇన్సులిన్‌కు సరిగా స్పందించలేవు. ఇలాంటి పరిస్థితుల్లో ఎక్కువ పరిమాణంలో ఆహారం తీసుకోవడం సమస్యను మరింత పెంచుతుంది. మధుమేహం ఉన్నవారిలో అధిక కార్బోహైడ్రేట్ల వినియోగం, మందులు సక్రమంగా వాడకపోవడం, ఇన్సులిన్ మోతాదులో తప్పులు చేయడం వల్ల చక్కెర స్థాయిలు పెరిగే అవకాశం ఉంటుంది.
పండుగల సమయంలో వ్యాయామం తగ్గడం, నిద్ర సరిగా లేకపోవడం, ఒత్తిడి, అనారోగ్యం కూడా రక్తంలో గ్లూకోజ్ పెరుగుదలకు కారణమవుతాయి. స్వీట్లు మానేసినా అన్నం, చపాతీలు, ఆలుగడ్డలు వంటి కార్బోహైడ్రేట్లు అధికంగా తీసుకుంటే చక్కెర స్థాయిలపై ప్రభావం కొనసాగుతుంది. బెల్లం, తేనె, బ్రౌన్ షుగర్ కూడా కార్బోహైడ్రేట్లకు మూలాలేనని గుర్తుంచుకోవాలి.మితిమీరి చక్కెరలను తీసుకుంటే..మితిమీరిన చక్కెర తీసుకున్న తర్వాత తిరిగి ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటించడం ముఖ్యం. తగిన పరిమాణంలో కార్బోహైడ్రేట్లు, కూరగాయలు, పప్పులు, బీన్స్, గుడ్లు, చేపలు, చక్కెర కలపని పెరుగు వంటి ప్రొటీన్లు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. పండ్ల రసాలకు బదులుగా పండ్లను తినాలి. చక్కెర పానీయాలకు బదులుగా నీటిని ఎంచుకోవాలి. పరిస్థితిని సరిచేసుకోవాలనే ఉద్దేశంతో అతిగా ఉపవాసాలు ఉండడం, డిటాక్స్ పద్ధతులను అనుసరించడం మంచిది కాదు. భోజనం తర్వాత వీలైతే నడవడం, తగినంత నిద్రపోవడం, వైద్యుల సూచనల మేరకు నీటిని తీసుకోవడం అవసరం. రక్తంలో చక్కెర స్థాయిలు నిరంతరం ఎక్కువగా నమోదవుతున్నా, అధిక దాహం, తరచూ మూత్ర విసర్జన, కారణం లేకుండా బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపించినా వైద్యులను సంప్రదించాలి.
ఆరోగ్యకరమైన జీవనశైలి ముఖ్యం..
ఉపవాస రక్త గ్లూకోజ్ స్థాయి డెసిలీటర్‌కు 126 మిల్లీగ్రాములు లేదా అంతకంటే ఎక్కువగా ఉంటే మధుమేహం ఉండే అవకాశం ఉంటుంది. అయితే నిర్ధారణకు ప్రయోగశాల పరీక్షలు అవసరం. హెచ్‌బీఏ1సీ పరీక్ష గత మూడు నెలల సగటు రక్త చక్కెర స్థాయిలను తెలియజేస్తుంది. కాబట్టి కొన్ని రోజుల పాటు స్వీట్లు ఎక్కువగా తిన్నంత మాత్రాన ఆందోళన చెందకుండా, తిరిగి క్రమబద్ధమైన జీవనశైలిని పాటించాలి. సాధారణ ఆహారపు అలవాట్లకు మారిన తర్వాత కూడా చక్కెర స్థాయిలు అదుపులోకి రాకపోతే అసలు కారణాన్ని గుర్తించి చికిత్స తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

ట్రాఫిక్ కష్టాలకు కార్‌పూలింగే పరిష్కారం!

- వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గించాలి.. ప్రజా రవాణాకు ప్రాధాన్యత ఇవ్వాలి
- ఐటీ, కార్పొరేట్ సంస్థలు ఉద్యోగుల్లో ఉమ్మడి ప్రయాణాన్ని ప్రోత్సహించాలి: సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్



సైబరాబాద్ కమిషనరేట్: క్రైమ్ బ్యూరో నవంబర్ 22 (పీపుల్స్ న్యూస్) : నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు ప్రజలు తమ ప్రయాణ అలవాట్లను మార్చుకోవాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ పిలుపునిచ్చారు. వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించి ప్రజా రవాణా, కార్‌పూలింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా ఐటీ, కార్పొరేట్ సంస్థలు తమ ఉద్యోగుల్లో ఉమ్మడి ప్రయాణ విధానాన్ని ప్రోత్సహించాలని కోరారు.భవిష్యత్ పట్టణ రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్వహిస్తున్న మూడు రోజుల 'సైబరాబాద్ మూవ్స్ -- ఇమర్సివ్ ఎక్స్‌పీరియన్స్' కార్యక్రమంలో భాగంగా ఆది వారం హైదరాబాద్ సైక్లింగ్ రివల్యూషన్, సైబరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో 12 కిలోమీటర్ల సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఉదయం 8 గంటలకు జేఎన్‌టీయూ నుంచి ప్రారంభమైన ర్యాలీ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వద్ద ముగిసింది. ఈ ర్యాలీలో సైక్లింగ్ అభిమానులు, ఔత్సాహికులు, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది కలిపి 150 మందికి పైగా పాల్గొన్నారు.శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ఎస్సీఎస్సీ సెక్రటరీ జనరల్ రమేష్ కాజా, ట్రాఫిక్ ఫోరం జాయింట్ సెక్రటరీ రాజేష్ బాలరాజు, ఎస్సీఎస్సీ సీఈఓ నవేద్ ఆలం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ఒకే వ్యక్తి ఒక కారులో ప్రయాణించే విధానాన్ని తగ్గించి, ఒకే ప్రాంతానికి వెళ్లే ఉద్యోగులు ఉమ్మడిగా ప్రయాణించేలా సంస్థలు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా రవాణా, కార్‌పూలింగ్‌ను విస్తృతంగా వినియోగిస్తే రహదారులపై వాహనాల సంఖ్య తగ్గుతుందని, తద్వారా ట్రాఫిక్ రద్దీతో పాటు వాయు, శబ్ద కాలుష్యాన్ని కూడా నియంత్రించవచ్చని వివరించారు.
'దిల్ ఖోలో.. నో సోలో.. సాథ్ చలో' అనే నినాదంతో ఒంటరి ప్రయాణాలకు స్వస్తి పలికి, కలిసి ప్రయాణించే సంస్కృతిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. సుస్థిర రవాణా అనేది కేవలం ప్రచార కార్యక్రమాలకు పరిమితం కాకుండా ప్రజల నిత్యజీవితంలో భాగం కావాలని ఆకాంక్షించారు.
తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో వ్యాయామం, క్రీడలు, శారీరక దృఢత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సైకిల్ ర్యాలీలు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడంతో పాటు ట్రాఫిక్ సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచుతాయని పేర్కొన్నారు.ప్రజా రవాణా, కార్‌పూలింగ్, సైక్లింగ్, పాదచారులకు అనుకూలమైన మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రభుత్వ శాఖలు, కార్పొరేట్ సంస్థలు, రవాణా నిపుణులు, పౌరులను ఒకే వేదికపైకి తీసుకురావడమే సైబరాబాద్ మూవ్స్ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. సమిష్టి



బాధ్యతతోనే ట్రాఫిక్ రద్దీ తగ్గిన, కాలుష్య రహిత, ఆరోగ్యకరమైన సైబరాబాద్ నిర్మాణం సాధ్యమని పేర్కొన్నారు.

బైక్ ట్యాక్సీపై వెళ్లేప్పుడు హెల్మెట్ వాడుతున్నారా.. ఈ జాగ్రత్తలు పాటించాల్సిందే..

నగరాల్లో ట్రాఫిక్ రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో తక్కువ దూరాలకు ప్రయాణించేందుకు బైక్ ట్యాక్సీలు ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా మార్గంగా మారుతున్నాయి. మొబైల్ యాప్‌ల ద్వారా నిమిషాల్లోనే బైక్ ట్యాక్సీని బుక్ చేసుకునే అవకాశం ఉండడంతో చాలామంది వీటిని ఉపయోగిస్తున్నారు. అయితే ఈ ప్రయాణాల్లో చాలామంది ఒక ముఖ్యమైన విషయాన్ని పట్టించుకోవడం లేదు. అదే బైక్ ట్యాక్సీ డ్రైవర్లు ప్రయాణికులకు అందించే హెల్మెట్ల పరిశుభ్రత. వ్యక్తిగత హెల్మెట్‌ను ఒకరు మాత్రమే ఉపయోగిస్తారు కాబట్టి దాని శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. కానీ అద్దెకు ఇచ్చే హెల్మెట్‌ను రోజులో చాలామంది ఉపయోగిస్తుంటారు. దీంతో వాటి పరిశుభ్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.
బైక్ ట్యాక్సీ హెల్మెట్‌లలో ఏముంటాయి..?హెల్మెట్ లోపలి భాగం నేరుగా తల, నుదురు, ముఖానికి తగులుతుంది. ఈ ప్రాంతాల్లో ఏర్పడే చెమట, చర్మంలోని నూనెలు, దుమ్ము కారణంగా హెల్మెట్ లోపలి పొర అపరిశుభ్రంగా మారుతుంది. ఒకే హెల్మెట్‌ను సరైన శుభ్రత పాటించకుండా పలువురు ఉపయోగిస్తే అందులో బ్యాక్టీరియా, శిలీంధ్రాలు పెరిగే అవకాశం ఉంటుంది. 2021లో మైక్రోఆర్గానిజమ్స్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనంలో నేపాల్‌లో మోటార్‌సైకిల్ ప్రయాణికులు ఉపయోగించే 130 హెల్మెట్లను పరిశీలించారు. వీటిలో మొత్తం 392 రకాల బ్యాక్టీరియా, 346 రకాల శిలీంధ్రాలను గుర్తించారు. వ్యక్తిగత హెల్మెట్లతో పోలిస్తే పలువురు ఉపయోగించే హెల్మెట్లలో సూక్ష్మజీవుల ఉనికి ఎక్కువగా ఉన్నట్లు తేలింది.



తరచూ శుభ్రం చేయని హెల్మెట్లలో వీటి సంఖ్య అధికంగా ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు.
ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి..అపరిశుభ్రంగా, తడిగా ఉండే హెల్మెట్లను తరచూ ఉపయోగించడం వల్ల ఇప్పటికే తల చర్మం లేదా చర్మ సంబంధిత సమస్యలు ఉన్నవారిలో అవి మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా తలపై ఇన్ఫెక్షన్లు, చర్మ సమస్యలు ఉన్నవారు, చర్మ రక్షణ పొర బలహీనంగా ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలి. అయితే ఒక హెల్మెట్‌పై సూక్ష్మజీవులు ఉన్నంత మాత్రాన దానిని ఉపయోగించినవారికి తప్పనిసరిగా ఇన్ఫెక్షన్ వస్తుందని చెప్పలేమని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ విషయంలో మరింత పరిశోధన అవసరమని చెబుతున్నారు. తరచూ బైక్ ట్యాక్సీల్లో ప్రయాణించేవారు వీలైనంత వరకు సొంత హెల్మెట్‌ను ఉపయోగించడం మంచిది. అలా సాధ్యం కానప్పుడు హెల్మెట్ శుభ్రంగా, పొడిగా, దుర్వాసన లేకుండా ఉందో లేదో పరిశీలించాలి. లోపలి పొర దెబ్బతిన్న హెల్మెట్లను ఉపయోగించకూడదు. హెల్మెట్ భద్రతకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సరిపోయే వ్యక్తిగత లోపలి కవర్‌ను ఉపయోగించవచ్చు.

తెలంగాణ పోలీసు బ్యాండ్లకు మళ్లీ పూర్వ వైభవం

- ఖాళీల భర్తీకి డీజీపీ సీవీ ఆనంద్ నిర్ణయం.. ఆధునిక సంగీత పరికరాలు, ప్రత్యేక అలవెన్సులు
- జిల్లా, బెటాలియన్ స్థాయిల్లోనూ బ్యాండ్ల పునరుద్ధరణకు చర్యలు

హైదరాబాద్, క్రైమ్ బ్యూరో నవంబరు 22 (పీపుల్స్ న్యూస్) :తెలంగాణ పోలీసు శాఖలో నిర్లక్ష్యానికి గురవుతున్న బ్రాస్, పైప్ బ్యాండ్లకు మళ్లీ పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు డీజీపీ సీవీ ఆనంద్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పోలీసు బ్యాండ్లను మరింత బలోపేతం చేసి, వాటి ప్రతిష్ఠను పెంచేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. పోలీసు బ్యాండ్లు కేవలం సంగీత ప్రదర్శనలకే పరిమితం కాకుండా.. పోలీసు బలగాల క్రమశిక్షణ, ఐక్యత, గౌరవానికి ప్రతీకలుగా నిలుస్తాయని డీజీపీ అభిప్రాయపడ్డారు.

➜ సిబ్బంది కొరతతో కుంటుపడిన బ్యాండ్లు

తెలంగాణ పోలీసు శాఖలో కొంతకాలంగా బ్రాస్, పైప్ బ్యాండ్ల నిర్వహణపై తగిన శ్రద్ధ లేకపోవడంతో సిబ్బంది సంఖ్య తగ్గుతూ వస్తోంది. కేంద్ర బ్రాస్ బ్యాండ్‌లో 33 మంది ఉండాల్సి ఉండగా ప్రస్తుతం 21 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. కేంద్ర పైప్ బ్యాండ్‌లోనూ పూర్తిస్థాయిలో సిబ్బంది అందుబాటులో లేరు. దీంతో ఉన్న సిబ్బందిపై పని భారం పెరగడంతో పాటు కొత్తగా ఈ విభాగాల్లో
చేరేందుకు ఆసక్తి తగ్గుతోంది.

➜ ఖాళీల భర్తీ.. ప్రత్యేక ప్రోత్సాహకాలు



ఈ పరిస్థితిని అధిగమించేందుకు బ్యాండ్లలో ఖాళీలను భర్తీ చేయాలని డీజీపీ నిర్ణయించారు. ఆధునిక సంగీత పరికరాల కొనుగోలు, బ్యాండ్ సిబ్బందికి ప్రత్యేక అలవెన్సుల కల్పన వంటి చర్యలు చేపట్టనున్నారు. ఈ విభాగంలో పనిచేయడాన్ని గౌరవప్రదమైన బాధ్యతగా, ప్రత్యేక గుర్తింపుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

➜ జిల్లా స్థాయిలోనూ పునరుద్ధరణ

కేవలం కేంద్ర బ్యాండ్లకే పరిమితం కాకుండా జిల్లా, బెటాలియన్ స్థాయిల్లోనూ బ్యాండ్లను పునరుద్ధరించి బలోపేతం చేయనున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం, పోలీసు కవాతులు, గౌరవ వందనాలు వంటి కార్యక్రమాల్లో వీటి ప్రదర్శనలకు ప్రాధాన్యం కల్పించనున్నారు.

➜ ప్రజలకు చేరువగా పోలీసు సంగీతం

ప్రభుత్వ, పోలీసు శాఖ కార్యక్రమాలతో పాటు ప్రజల కోసం కూడా ప్రత్యేక సంగీత ప్రదర్శనలు నిర్వహించాలని యోచిస్తున్నారు. తద్వారా పోలీసు శాఖకు, ప్రజలకు మధ్య అనుబంధాన్ని మరింత పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే పోలీసు శాఖలో గుర్రపు దళానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన తరహాలోనే బ్యాండ్లకు కూడా పూర్వ వైభవం కల్పించి, వాటిని పోలీసు బలగాల గౌరవ ప్రతీకలుగా నిలబెట్టేందుకు డీజీపీ సీవీ ఆనంద్ చర్యలు చేపడుతున్నారు.

పంత్ సెంచరీ.. న్యూజిలాండ్‌పై భారత్ పట్టు.. చివరి రోజు 8 వికెట్లు తీస్తే చాలు!



నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ మ్యాచ్‌పై పట్టు సాధించే దిశగా అడుగులు వేసింది. న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 2 వికెట్లు కోల్పోయి 119 పరుగులు చేసింది. ఇంకా 233 పరుగుల వెనుకంజలో ఉంది. చివరి రోజు భారత్ మరో 8 వికెట్లు పడగొడితే విజయం సాధించే అవకాశం ఉంది. అయితే పిచ్‌పై బౌలర్లకు పెద్దగా సహకారం లేకపోవడంతో మ్యాచ్ డ్రా అయ్యే అవకాశాలూ కనిపిస్తున్నాయి.భారత వికెట్ కీపర్, బ్యాటర్ రిషబ్ పంత్ మరోసారి తనదైన శైలిలో సెంచరీతో ఆకట్టుకున్నాడు. పంత్ శతకానికి తోడు ఇతర బ్యాటర్ల సహకారంతో భారత్ న్యూజిలాండ్‌పై 350 పరుగులకు పైగా ఆధిక్యం సాధించింది. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 2 వికెట్ల నష్టానికి 119 పరుగులు చేసింది. కివీస్ ఇంకా 233 పరుగుల వెనుకంజలో ఉండటంతో చివరి రోజు టీమిండియా మరో 8 వికెట్లు పడగొడితే విజేతగా నిలవనుంది.

భారత్ రెండో ఇన్నింగ్స్‌లో రిషబ్ పంత్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. కష్టమైన పిచ్‌పై ఓపికగా ఆడుతూ, అవకాశం దొరికినప్పుడల్లా బౌండరీలు బాదాడు. ఫలితంగా రెండో ఇన్నింగ్స్ ముగిసే సమయానికి టీమిండియా 352 పరుగుల ఆధిక్యానికి స్కోర్‌ను పెంచుకుంది. ఇక 352 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన న్యూజిలాండ్‌కు బుమ్రా ఆరంభంలోనే షాక్ ఇచ్చాడు. ఇన్నింగ్స్ రెండో బంతికే లాథమ్‌ను పెవిలియన్‌కు పంపడంతో కివీస్ ఒత్తిడిలో పడింది. ఆ తర్వాత నికోల్స్ క్రీజులో నిలదొక్కుకునే ప్రయత్నం చేశాడు. అయితే ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్‌లో అతడు ఇచ్చిన క్యాచ్‌ను ధ్రువ్ జురెల్ స్వల్ప దూరంలో అద్భుతంగా డైవ్ చేస్తూ అందుకున్నాడు. ఈ క్యాచ్ మ్యాచ్‌లో కీలక మలుపుగా నిలిచింది.రెండో వికెట్ పడిన తర్వాత డెవాన్ కాన్వే, ఎదురొన్నారు.

స్థిరంగా కొనసాగుతున్న బంగారం, వెండి ధరలు..



భారీగా తగ్గిన బంగారం ధర.. స్థిరంగా కొనసాగుతోంది. గుడ్ రిటర్న్ వెబ్‌సైట్ ప్రకారం, ఆదివారం ఉదయం 10 గంటలకు 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,25,080గా ఉంది. అలాగే ఆభరణాల తయారీకి ఉపయోగించే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,14,650గా ఉంది. ఇక తగ్గిన వెండి ధర స్థిరంగా ఉంది. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర రూ.1.75 లక్షలకు చేరింది. ఇటీవల వరకు భారీగా పెరిగిన వెండి ధర.. క్రమక్రమంగా తగ్గుతూ వస్తుంది. నవంబర్ 13న కిలో వెండి ధర రూ. 1,95,000 ఉంది. నవంబర్ 16న రూ.5 వేలు తగ్గి రూ.1,90,0000గా ఉంది. ఇక నవంబర్ 18న మరో రూ.5 వేలు తగ్గింది. దీంతో ఆ ధర రూ.1,85,000గా ఉంది. నవంబర్ 19న మరో రూ.5 వేలు తగ్గింది. రూ.1,80,000గా ఉంది. నవంబర్ 20న ఇంకో రూ5 వేలు తగ్గింది. దాంతో కిలో వెండి ధర రూ.1,75,000గా ఉంది. నాటి నుంచి అదే ధర కొనసాగుతోంది.

శుభ ముహూర్తాలు..మరో వైపు నవంబర్ 21 నుంచి శుభ ముహూర్తాలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా దాదాపు 50 జంటలు వివాహ వేదిక ద్వారా ఒక్కటి కానున్నాయి. దీంతో లక్షల కోట్లలో వ్యాపారం ఊపందుకోనుంది. అలాంటి వేళ.. బంగారం, వెండికి మంచి డిమాండ్ ఏర్పడనుంది.

భారత్, పాక్ మ్యాచ్‌లో టాస్ వివాదం.. ఏం జరిగిందంటే?



ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టోర్నీలో భారత్-ఏ, పాకిస్థాన్-ఏ జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్ ఆరంభంలో చిన్న గందరగోళం తలెత్తింది. ఖతర్‌లోని దోహా వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్ టాస్ కోసం టీమిండియా-ఏ కెప్టెన్ తిలక్ వర్మ, పాకిస్థాన్-ఏ కెప్టెన్ అబ్దుల్ సమద్ గ్రౌండ్‌లోకి వచ్చారు. సమద్ హెడ్స్ కోరగా.. తిలక్ కాయిన్‌ను గాల్లోకి విసిరాడు. కాయిన్ నేలపై వాలగానే చూసిన రిఫరీ.. టెయిల్స్ పడిందని, భారత్ టాస్ నెగ్గిందని ప్రకటించాడు. అప్పుడే కెప్టెన్లు ఇద్దరూ కిందకు వంగి మరీ కాయిన్‌ను చూశారు. పడింది హెడ్స్ కాదని, టెయిల్స్ అని గుర్తించిన సమద్.. వెంటనే రిఫరీకి విషయం చెప్పాడు. రిఫరీ పరిశీలించి టాస్ తప్పుగా ప్రకటించానని అంగీకరించారు.

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాక్.. బ్యాటింగ్ ఎంచుకుంది. 'మాకు మొదట బ్యాటింగ్ చేయాలని ఉంది. ఈరోజు మా జట్టులో గెలుస్తామన్న నమ్మకం బలంగా ఉంది. మరోవైపు పిచ్ డ్రైగా ఉంది. అందుకే బ్యాటింగ్ ఎంచుకున్నాం' అని సమద్ తెలిపాడు. అనంతరం తిలక్ మాట్లాడుతూ.. తామూ బ్యాటింగ్ ఎంచుకోవాలని అనుకున్నామని చెప్పాడు. పిచ్ చాలా డ్రైగా ఉందని, కాబట్టి బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుందని వివరించాడు. అయితే ఎప్పటిలాగే టాస్ తరువాత భారత్, పాక్ కెప్టెన్లు షేక్ హ్యాండ్ ఇచ్చుకోలేదు.

తుది జట్లు ఇవే ..భారత్-ఏ: తిలక్ వర్మ, వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ, ఆయుష్ బదోని, కుమార్ కుశాగ్ర (వికెట్ కీపర్) రింకూ సింగ్, సూర్యాంశ్ షెడ్గే, షాబాజ్ అహ్మద్, విప్రజ్ నిగమ్, హర్షత్ రాణా, ప్రిన్స్ యాదవ్.పాకిస్థాన్-ఏ: అబ్దుల్ సమద్ (కెప్టెన్), షమైల్ హుస్సేన్, మాజ్ సదాకత్, రోహైల్ నజీర్ (వికెట్ కీపర్), హసన్ నవాజ్, ఫర్హాన్ యూసఫ్, సాద్ మసూద్, ముహమ్మద్ ఇమ్రాన్ రంధవా, అహ్మద్ దానియల్, సుఫియాన్ ముకీమ్, అలీ రజా.

భారత్-పాకిస్థాన్ ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ మ్యాచ్.. 23 ఓవర్లకు పాక్ స్కోరు 142/3..



ఆసియా కప్ రైజింగ్ స్టార్స్-2026లో భాగంగా పాకిస్థాన్, భారత్ మధ్య జరుగుతున్న వన్డే మ్యాచ్ ఆసక్తికరంగా సాగుతోంది. దోహాలోని వెస్ట్ ఎండ్ పార్క్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతోంది. గ్రూప్-బిలో భాగంగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్థాన్ ఎ జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ప్రస్తుతం పాకిస్థాన్ 23 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 142 పరుగులు చేసింది ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ కెప్టెన్ అబ్దుల్ సమద్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఓపెనర్లు మాజ్ సదాకత్ (59), హుస్సేన్ (33) తొలి వికెట్‌కు 66 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి మంచి ఆరంభాన్ని ఇచ్చారు. అయితే హుస్సేన్‌ను హర్షిత్ రాణా, సదాకత్‌ను సూర్యాంశ్ అవుట్ చేయడంతో పరిస్థితి మారింది. తర్వాత వచ్చిన నజీర్‌ను హర్షిత్ రాణా డకౌట్ చేశాడు. ప్రస్తుతం హసన్ నవాబ్ (36 బ్యాటింగ్), అబ్దుల్ సమద్ (8 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. భారత బౌలర్లలో హర్షిత్ రాణా, ఆయుష్ బదోనీ, సూర్యాంశ్ ఒక్కో వికెట్ పడగొట్టారు

ఈ మ్యాచ్‌లో టీమిండియా తరఫున తిలక్ వర్మ, వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ, రింకూ సింగ్ వంటి ఆటగాళ్లు బరిలోకి దిగడంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది (ూంఱు జబజూ =ఱంఱఅస్త్ర ఖ్ఘుతీం 2026). ఈ టోర్నీ తొలి మ్యాచ్‌లో భారత్ ఎ జట్టు నేపాల్‌పై 306 పరుగులతో భారీ విజయం సాధించింది. ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టోర్నీలో మొత్తం ఎనిమిది జట్లు పాల్గొంటున్నాయి. గ్రూప్ దశలో తొలి రెండు స్థానాల్లో సాధిస్తాయి.

సెహ్వాగ్ చెత్త రికార్డు బ్రేక్ చేసిన టామ్ లాథమ్..



బేసిన్ రిజర్వ్ వేదికగా భారత్‌తో జరుగుతున్న తొలి టెస్టులో న్యూజిలాండ్ కెప్టెన్ టామ్ లాథమ్ ఘోరంగా విఫలమయ్యాడు. టీమిండియా పేసు గుర్రం జస్ప్రీత్ బుమ్రా ధాటికి రెండు ఇన్నింగ్స్‌లలోనూ పరుగుల ఖాతా తెరవకుండానే లాథమ్ పెవిలియన్‌కు చేరాడు. ఈ క్రమంలో కివీస్ కెప్టెన్ ఓ చెత్త రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. అంతేకాక టీమిండియా మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ పేరిట ఉన్న రికార్డును లాథమ్ బ్రేక్ చేశాడు.రెండు ఇన్నింగ్స్‌లలోనూ డకౌటైన మూడో కివీస్ కెప్టెన్‌గా లాథమ్ నిలిచాడు. గతంలో హ్యారీ కేవ్ (వెస్టిండీస్‌పై,1956), స్టీఫెన్ ఫ్లెమింగ్ (ఆస్ట్రేలియాపై, 1997)లు ఈ అవాంఛిత రికార్డును నెలకొల్పారు. భారత్‌పై డకౌటైన రెండో న్యూజిలాండ్ ఓపెనర్‌గా లాథమ్ నిలిచాడు. 2010లో అహ్మదాబాద్ టెస్టులో కివీస్ ఓపెనర్ టిమ్ మెకింతోష్ రెండు ఇన్నింగ్స్‌లలో డకౌట్ అయ్యాడు. అదేవిధంగా టెస్టుల్లో అత్యధిక సార్లు డకౌటైన నాలుగో ఓపెనర్‌గా లాథమ్ నిలిచాడు. టెస్టు కెరీర్‌లో ఇప్పటి వరకు లాథమ్ 16(వెల్లింగ్టన్ మ్యాచ్‌తో కలిపి) సార్లు డకౌట్ అయ్యాడు. ఇప్పటివరకు ఈ రికార్డు సెహ్వాగ్(15) పేరిట ఉండేది.

పాక్ ప్లేయర్లే కాదు.. ఆ దేశ అంపైర్లు కూడా ఓవరాక్షనే.. ఈ వీడియోనే సాక్ష్యం!



సాధారణంగా ఓవరాక్షన్‌కు పెట్టింది పేరు పాకిస్థాన్ ఆటగాళ్లు. ఏ క్రీడలో అయిన వారు అతిగా ప్రవర్తిస్తుంటారు. అది క్రికెట్‌లో కాస్తా ఎక్కువగా ఉంటుంది. ఇలా పాక్ ప్లేయర్లే ఓవరాక్షన్ చేస్తారనుకుంటే.. వారి జాబితాలో చేరాడు.. ఆ దేశ అంపైర్. ఇటీవల జరిగిన అంధుల క్రికెట్ ఆసియా కప్ 2026 ఫైనల్ మ్యాచ్ అనంతరం పాకిస్థాన్ ఆటగాళ్లు సంబరాలు చేసుకున్నారు. వారితో సంబరాల్లో పాల్గొన్న అంపైర్ ఒకరు.. భారత్‌ను రెచ్చగొట్టేలా జెట్ క్రాష్ సంకేతం చూపాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.అంధుల క్రికెట్ ఆసియా కప్ 2026 ఢాకా వేదికగా జరిగింది. ఫైనల్ వర్షం కారణంగా రద్దు అయినా.. ఇరు జట్లనూ సంయుక్త విజేతలుగా ప్రకటించలేదు. నెట్‌రన్‌రేట్ కారణంగా పాక్ విజేతగా ప్రకటించారు. టోర్నీ నిర్వాహకులు తీసుకున్న నిర్ణయం సరైనది కాదంటూ ఈ ట్రోఫీ ప్రజెంటేషన్‌ను భారత్ బహిష్కరించింది. మరోవైపు ఇండియాపై ఏ స్థాయిలో గెలిచిన పాకిస్థాన్ సంతోషానికి హద్దులు ఉండవు.

అలానే అంధుల క్రికెట్‌లో కూడా ఆసియా కప్ 2026 టైటిల్ గెలవడంతో సంబరాలు చేసుకున్నారు.ఏదైనా మ్యాచ్ లేదా టోర్నీలో విజేతగా నిలిస్తే ప్లేయర్లు షరామామూలే.

వెల్లింగ్టన్ టెస్టులో భారత్ పరుగుల విధ్వంసం.. ఴ వికెట్లు సాధిస్తే టీమిండియాదే గెలుపు



బేసిన్ రిజర్వ్ స్టేడియం వేదికగా జరుగుతున్న భారత్, న్యూజిలాండ్ తొలి టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా బ్యాటర్లు అద్భుత ప్రదర్శనతో పరుగుల వరద పారించారు. కివీస్ తొలి ఇన్నింగ్స్‌లో సాధించిన 368 పరుగులకు దీటుగా బదులిచ్చిన భారత జట్టు ఏకంగా 720/9 పరుగుల భారీ స్కోరు వద్ద ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. దీంతో టీమిండియాకు 352 పరుగుల ఆధిక్యం లభించింది. భారీ స్కోరుతో మ్యాచ్‌పై పూర్తి ఆధిపత్యం సాధించిన భారత్, రెండో ఇన్నింగ్స్‌లోనూ కివీస్‌ను దెబ్బతీసేందుకు సిద్ధమైంది. భారత్ 720/9 వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసిన అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన న్యూజిలాండ్‌కు జస్ప్రీత్ బుమ్రా ఆరంభంలోనే షాక్ ఇచ్చాడు. కివీస్ కెప్టెన్ టామ్ లాథమ్‌ను పెవిలియన్‌కు పంపి భారత జట్టుకు కీలక వికెట్ అందించాడు.352 పరుగుల భారీ ఆధిక్యంతో బరిలోకి దిగిన టీమిండియా ఇప్పుడు కివీస్‌ను వీలైనంత త్వరగా ఆలౌట్ చేసి టెస్టులో విజయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మరోవైపు న్యూజిలాండ్ బ్యాటర్లు వికెట్లు కాపాడుకుంటూ మ్యాచ్‌ను డ్రా దిశగా తీసుకెళ్లేందుకు ప్రయత్నించాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం న్యూజిలాండ్ వికెట్ కోల్పోయి 53 పరుగులు చేసింది. కాగా, భారత తొలి ఇన్నింగ్స్‌లో ఓపెనర్లు యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ అద్భుతమైన ఆరంభాన్ని అందించారు. యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ దూకుడుగా ఆడుతూ కేవలం 89 బంతుల్లో 16 ఫోర్ల సాయంతో 85 పరుగులు చేశాడు. కివీస్ బౌలర్లపై ఎదురుదాడికి దిగుతూ భారత ఇన్నింగ్స్‌కు మంచి ఊపు తీసుకొచ్చాడు.మరోవైపు కేఎల్ రాహుల్ ఎంతో ఓపికగా బ్యాటింగ్ చేస్తూ క్రీజులో పాతుకుపోయాడు. 290 బంతులు ఎదుర్కొన్న రాహుల్ 9 ఫోర్లు, 2 సిక్సర్లతో 136 పరుగులు సాధించాడు. విదేశీ గడ్డపై మరో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడుతూ జట్టుకు బలమైన పునాది వేశాడు.మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన దేవదత్ పడిక్కల్ సైతం అద్భుతంగా రాణించాడు. 175 బంతుల్లో 10 ఫోర్లతో 80 పరుగులు చేసి రాహుల్‌కు చక్కటి సహకారం అందించాడు. వీరిద్దరి భాగస్వామ్యంతో భారత స్కోరు భారీగా పెరిగింది. ఆ తర్వాత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తనదైన శైలిలో దూకుడుగా ఆడాడు. 146 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సర్లతో 98 పరుగులు సాధించాడు. అయితే సెంచరీకి కేవలం రెండు పరుగుల దూరంలో ఔట్ కావడంతో తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు. గిల్ సెంచరీ మిస్ కావడం అభిమానులను నిరాశపరిచింది. మిడిలార్డర్‌లో రిషబ్ పంత్ కివీస్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. తనదైన దూకుడు బ్యాటింగ్‌తో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశాడు. కేవలం 153 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్సర్లతో 128 పరుగులు చేసి అద్భుతమైన సెంచరీ సాధించాడు.

పంత్‌కు తోడుగా ధ్రువ్ జురేల్ కూడా దూకుడుగా ఆడాడు. 79 బంతుల్లో 78 పరుగులు సాధించి భారత స్కోరు 700 మార్కును దాటించడంలో కీలక పాత్ర పోషించాడు. లోయర్ ఆర్డర్‌లో అన్షుల్ కంబోజ్ 42 బంతుల్లో 38 పరుగులు చేయగా, వాషింగ్టన్ సుందర్ 26 బంతుల్లో 24 పరుగులు చేశాడు. ఆకాష్ దీప్ కేవలం 5 బంతుల్లో రెండు సిక్సర్లతో 13 పరుగులు సాధించగా, జస్ప్రీత్ బుమ్రా 7 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. భారత బ్యాటర్ల ధాటికి న్యూజిలాండ్ బౌలర్లు భారీగా పరుగులు సమర్పించుకున్నారు. స్పిన్నర్ గ్లెన్ ఫిలిప్స్ 24 ఓవర్లలో 154 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. రచిన్ రవీంద్ర 10 ఓవర్లలో 44 పరుగులిచ్చి 2 వికెట్లు తీశాడు. పేసర్ జాకబ్ డఫీ 33 ఓవర్లు బౌలింగ్ చేసి ఏకంగా 201 పరుగులు ఇచ్చి ఒక వికెట్ మాత్రమే సాధించాడు. మాట్ హెన్రీ 94 పరుగులు, కైల్ జేమీసన్ 88 పరుగులు, నాథన్ స్మిత్ 84 పరుగులు ఇచ్చి ఒక్కో వికెట్ తీశారు. డారిల్ మిచెల్ 6 ఓవర్లలో 39 పరుగులు ఇచ్చినా వికెట్ దక్కలేదు.

జూనియర్ సైంటిస్ట్‌గా శర్వానంద్ సందడి..

తుది దశకు చేరుకున్న 'జార్జ్ క్రిష్' షూటింగ్!

టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్, కామెడీ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ చిత్రాల స్పెషలిస్ట్ శ్రీను వైట్ల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'జార్జ్ క్రిష్'. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో, ట్రేడ్ వర్గాల్లో ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రం షూటింగ్ దాదాపు తుది దశకు చేరుకుంది. వచ్చే వారంతో సినిమా చివరి షెడ్యూల్ పూర్తి కానున్నట్లు తెలుస్తోంది.
షూటింగ్ చివరి దశలో ఉండగానే, చిత్రబృందం పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా వేగవంతం చేసింది. ఇందులో భాగంగానే ఇటీవల సినిమా డబ్బింగ్ కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఇక ఈ సినిమాలో శర్వానంద్ పాత్ర చాలా కొత్తగా, వినోదాత్మకంగా ఉండబోతోంది. ఆయన ఇందులో ఒక జూనియర్ సైంటిస్ట్ పాత్రలో కనిపించనున్నారు. శర్వానంద్ పాత్ర చుట్టూ సాగే



డ్రామా, కామెడీ సన్నివేశాలు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తాయని సమాచారం. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్‌లో శర్వానంద్ రెండు భిన్నమైన మతపరమైన లుక్స్‌లో కనిపించి సినిమాపై ఒక్కసారిగా క్యూరియాసిటీని పెంచేశారు. ఈ చిత్రంలో శర్వానంద్ సరసన అందాల భామ మానస వారణాసి హీరోయిన్‌గా నటిస్తోంది. వీరిద్దరి మధ్య సాగే లవ్ స్టోరీ చాలా ట్రెండీగా, ఫన్ పాయింట్ ఆఫ్ వ్యూలో ఆకట్టుకునే విధంగా ఉంటుందని తెలుస్తోంది
పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమాకు అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై అనిల్ సుంకర (రామబ్రహ్మం సుంకర) ఈ చిత్రాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. షూటింగ్ పూర్తి కాగానే, సంక్రాంతి సీజన్‌ను టార్గెట్ చేస్తూ ప్రమోషన్ కార్యక్రమాలను హోరెత్తించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి, వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 14న 'జార్జ్ క్రిష్' చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు.

జబర్దస్త్ కమెడియన్లు దొరబాబు, రైజింగ్ రాజుకు రోడ్డు ప్రమాదం.. భీమవరం సమీపంలో ఘటన!



ప్రముఖ కామెడీ షో 'జబర్దస్త్' ఆర్టిస్టులు దొరబాబు, రైజింగ్ రాజు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం సమీపంలోని పాలకోడేరు మండలం గోరగనమూడి వద్ద అర్ధరాత్రి ఈ ప్రమాదం చోటు చేసుకుంది. కాకినాడలో జనసేన అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారం ముగించుకుని తిరిగి వస్తుండగా వీరు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. వివరాల్లోకి వెళితే, గోరగనమూడి వద్దకు రాగానే దొరబాబు ప్రయాణిస్తున్న కారు అకస్మాత్తుగా అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న స్తంభాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు కారు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది. ప్రమాద సమయంలో కారులో ఉన్న దొరబాబు, రైజింగ్ రాజులకు గాయాలు కాగా, కారు నడుపుతున్న డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. కారులో చిక్కుకున్న క్షతగాత్రులను బయటకు తీసి హుటాహుటిన భీమవరంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారంతా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పాలకోడేరు పోలీసులు ప్రమాద స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అతివేగమా లేక నిద్రమత్తు కారణమా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. తమ అభిమాన కమెడియన్లకు ప్రమాదం జరిగిందని తెలియడంతో జబర్దస్త్ అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తూ, వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

రష్మిక మందన్న 'మైసా' రిలీజ్ వాయిదా.. నవంబర్ 27న రావడం లేదని మేకర్స్ ప్రకటన!



నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'మైసా' విడుదల వాయిదా పడింది. ఈ చిత్రాన్ని తొలుత నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయాలని చిత్రబృందం నిర్ణయించింది. అయితే, తాజాగా ఈ విడుదల తేదీని వాయిదా వేస్తున్నట్లు మేకర్స్ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించారు.
'మైసా' ప్రపంచాన్ని ఎటువంటి రాజీ లేకుండా అత్యుత్తమ నాణ్యతతో, సినిమాకు తగిన గొప్ప అనుభూతిని ప్రేక్షకులకు అందించాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ దార్శనికతతో నవంబర్ 27న జరగాల్సిన థియేట్రికల్ రిలీజ్‌ను వాయిదా వేస్తున్నామని, కొత్త విడుదల తేదీని త్వరలోనే ప్రకటిస్తామని స్పష్టం చేసింది.

వెండితెరపై లక్ష్మణుడి అజ్ఞాత వీరగాథ..

ఆకట్టుకుంటున్న 'ది లక్ష్మణ' ఫస్ట్ లుక్ పోస్టర్!

భారతీయ సినీ రంగంలో సాంకేతిక విప్లవానికి నాంది పలుకుతూ మరో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ పట్టాలెక్కింది. రామాయణ మహాకావ్యంలో శ్రీరాముడికి అండగా నిలిచి, ఎన్నో సాహసాలు చేసిన మహా యోధుడు లక్ష్మణుడి జీవితంలోని వెలుగులోకి రాని విశేషాలను వెండితెరపై ఆవిష్కరించేందుకు 'ది లక్ష్మణ -- అన్‌టోల్డ్ స్టోరీ' పేరుతో ఓ భారీ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను ఉపయోగించి, భారతదేశంలోనే తొలి ఫోటోరియలిస్టిక్ ఏఐ చిత్రంగా ఈ ప్రాజెక్ట్‌ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తు న్నారు. సరికొత్త కథనం, అద్భుతమైన విజువల్స్‌తో రూపొందుతున్న ఈ సినిమా భారతీయ చలనచిత్ర నిర్మాణ రంగంలో ఓ కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టనుంది.రామాయణంలో లక్ష్మణుడి పాత్రకున్న ప్రాధాన్యత, ఆయన చేసిన సాహసాలు, త్యాగాలు, అసాధారణ వీరత్వాన్ని



ఇప్పటివరకు ఎవరూ చూడని సరికొత్త కోణంలో ఈ సినిమా ద్వారా ప్రేక్షకులకు పరిచయం చేయనున్నారు. శ్రీమతి మాతా రాజేశ్వరి సమర్పణలో భూమాత ఆర్ట్స్ పతాకంపై ఈ చిత్రం రూపొందుతోంది. ఈ చిత్రానికి పి. రాధాకృష్ణ కథను అందించడంతో పాటు దర్శకత్వ బాధ్యతలను నిర్వహిస్తున్నారు. పవన్ మాతా, నితిన్ మాతా నిర్మాతలుగా వ్యవహరిస్తుండగా, బియాండ్ ఎక్స్ స్టూడియో నాపో డాట్ ఎస్ఐ సంస్థలు ఏఐ సాంకేతిక నిర్మాణ బాధ్యతలను చూసుకుంటున్నాయి.ఇటీవల ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక పోస్టర్‌ను ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ తన ఎక్స్ (ఇ) ఖాతా ద్వారా డిజిటల్‌గా విడుదల చేయగా, మల్కాజిగిరి ఎంపీ శ్రీ ఈటల రాజేందర్ భౌతికంగా ఆవిష్కరించారు. విడుదలైన పోస్టర్ సినిమాపై ఒక్కసారిగా అంచనాలను పెంచేసింది. దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రేక్షకులకు చేరువయ్యేలా తెలుగుతో పాటు ఇంగ్లీష్, హిందీ, కన్నడ, తమిళం, మలయాళం భాషల్లో ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

సుశాంత్ స్థానంలో కార్తీక్‌గా మెప్పించిన శ్రీనాథ్ మాగంటి..

'ఈఎన్-ఈ రిపీట్'తో అద్భుత విజయం!

టాలీవుడ్ కల్ట్ క్లాసిక్ చిత్రం 'ఈ నగరానికి ఏమైంది' సీక్వెల్ 'ఈ నగరానికి ఏమైంది రిపీట్' (జుచీజు =వజూఖ్) లో కొత్త కార్తీక్‌గా నటుడు శ్రీనాథ్ మాగంటి తన సత్తా చాటుకున్నారు. తొలి భాగంలో సాయి సుశాంత్ రెడ్డి పోషించిన కార్తీక్ పాత్రకు ప్రేక్షకుల్లో విపరీతమైన ఆదరణ ఉంది. అయితే, సుశాంత్ తన కుటుంబ వ్యాపారాలపై దృష్టి సారించేందుకు సినిమాలకు దూరం కావడంతో, దర్శకుడు తరుణ్ భాస్కర్ అనివార్య పరిస్థితుల్లో ఆ పాత్రకు శ్రీనాథ్ మాగంటిని ఎంపిక చేశారు. ఈ ప్రకటన వెలువడినప్పుడు సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకత, విమర్శలు మరియు ట్రోలింగ్ ఎదురయ్యాయి.తరుణ్ భాస్కర్ దర్శకత్వంలో పనిచేయడానికి ఏళ్లుగా ఎదురుచూస్తున్న శ్రీనాథ్, ఈ ఆన్‌లైన్ విమర్శలను ఏమాత్రం పట్టించుకోలేదు. షూటింగ్ మొదటి రోజు తనకు అత్యంత కీలకమైన పరీక్ష అని, ఒకవేళ తన నటన నచ్చకపోతే తన స్థానంలో మరొకరిని తీసుకోవడానికి కూడా చిత్రబృందం సిద్ధంగా ఉందని ఆయన స్వయంగా వెల్లడించారు. పాత పాత్రను గుడ్డిగా అనుకరించకుండా, కార్తీక్ పాత్రలోని భావోద్వేగ కోణాన్ని అర్థం చేసుకుంటూనే, విశ్వక్ సేన్ మరియు అభినవ్ గోమఠంలతో ఉండే స్నేహబంధాన్ని సహజసిద్ధంగా పండించారు.శ్రీనాథ్ ఎంచుకున్న ఈ విధానం



అద్భుతంగా పనిచేసింది. సినిమాలో శివాత్మిక రాజశేఖర్‌తో ఆయన కెమిస్ట్రీ భావోద్వేగ సన్నివేశాలకు ప్రాణం పోసింది. కామెడీ, యాక్షన్ మరియు డ్రామాను ఆయన ఎంతో సునాయాసంగా బ్యాలెన్స్ చేశారు. ట్రైలర్ విడుదలైనప్పుడే మొదలైన ఆసక్తి, ఇప్పుడు సినిమా థియేటర్లలోకి వచ్చాక ప్రశంసల వర్షంగా మారింది. ఒకప్పుడు ట్రోల్ చేసిన వారే ఇప్పుడు ఆయన నటనను మెచ్చుకుంటున్నారు.
ఈ విజయంపై శ్రీనాథ్ స్పందిస్తూ,
"నా నటన సంతృప్తికరంగా లేకపోతే కార్తీక్ పాత్ర కోసం మరో నటుడిని వెతకాలని మేకర్స్ భావించారు.
కానీ ఈరోజు సినిమా విడుదలైంది, అందులో నేను భాగమయ్యాను. అదే నాకు దక్కిన అతిపెద్ద గుర్తింపు" అని ఆనందం వ్యక్తం చేశారు.
గతంలో 'హిట్', 'యానిమల్' వంటి చిత్రాల్లో సహాయక పాత్రల్లో మెరిసిన శ్రీనాథ్, ఎట్టకేలకు తాను ఎదురుచూస్తున్న ప్రధాన పాత్రతో ప్రేక్షకుల మనసు గెలుచుకున్నారు.

అనిరుధ్, కావ్య గ్రాండ్ రిసెప్షన్.. వేర్వేరుగా వచ్చి జంటను ఆశీర్వదించిన సీఎం విజయ్, సంగీత!



సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్, సన్‌రైజర్స్ హైదరాబాద్ సీఈఓ కావ్య మారన్‌ల వివాహ రిసెప్షన్ వేడుక శనివారం చెన్నైలోని ఐటీసీ గ్రాండ్ చోళా హోటల్‌లో అత్యంత వైభవంగా జరిగింది. సినీ, రాజకీయ, క్రీడా రంగాలకు చెందిన ప్రముఖులు హాజరైన ఈ వేడుకలో తమిళనాడు ముఖ్యమంత్రి, అగ్ర నటుడు విజయ్ మరియు ఆయన భార్య సంగీత ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అయితే, ఇటీవల విడాకుల పిటిషన్ ఉపసంహరణ వార్తల నేపథ్యంలో వీరిద్దరూ ఒకే వేడుకకు హాజరైనప్పటికీ, విడివిడిగా రావడం అందరి దృష్టిని ఆకర్షించింది.ముందుగా సంప్రదాయ దుస్తుల్లో వేడుకకు ఒంటరిగా విచ్చేసిన ముఖ్యమంత్రి విజయ్, నూతన వధూవరులు అనిరుధ్, కావ్య మారన్‌లకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. వేదికపై సూపర్ స్టార్ రజనీకాంత్, మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, సన్ గ్రూప్ అధినేత కళానిధి మారన్‌లతో విజయ్ ఆప్యాయంగా ముచ్చటిస్తూ ఫోటోలకు ఫోజులిచ్చారు.ఇక విజయ్ వచ్చి వెళ్లిన కొద్దిసేపటికి ఆయన భార్య సంగీత వేడుకకు విచ్చేశారు. పసుపు రంగు చుడీదార్‌లో ఎంతో ఉత్సాహంగా కనిపించిన సంగీత, వేడుకలో బంధుమిత్రులను పలకరించడంతో పాటు నూతన దంపతులు అనిరుధ్, కావ్య మారన్‌లతో కలిసి చిరునవ్వులతో ఫోటోలు దిగారు. కొద్ది నెలల క్రితం తన కుమారుడు జేసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమైన సమయంలో కనిపించిన తర్వాత, సంగీత మళ్లీ ఇప్పుడే బహిరంగ వేడుకలో కనిపించడం గమనార్హం.ఈ ఏడాది ఫిబ్రవరిలో విజయ్ నుంచి విడాకులు కోరుతూ సంగీత చెంగల్పట్టు కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం అప్పట్లో సంచలనం సృష్టించింది.

8 ఏళ్ల వయసులో కసబ్‌పై సాక్ష్యం చెప్పే ధైర్యం ఎలా వచ్చింది?.. 26/11 బాధితురాలిని ప్రశ్నించిన షారుఖ్ ఖాన్!



ముంబైలో జరిగిన 'గ్లోబల్ పీస్ ఆనర్స్ 2026' వేదికపై బాలీవుడ్ సూపర్ స్టార్ షారుఖ్ ఖాన్, 26/11 ముంబై ఉగ్రదాడుల బాధితురాలు దేవికా రోటవాన్ మధ్య జరిగిన భావోద్వేగ సంభాషణ అందరినీ కదిలించింది. 2008 ముంబై ఉగ్రదాడుల్లో ప్రాణాలతో బయటపడిన అత్యంత పిన్న వయస్కురాలైన ప్రత్యక్ష సాక్షిగా, ఉగ్రవాది అజ్మల్ కసబ్‌కు ఉరిశిక్ష పడటంలో కీలక పాత్ర పోషించిన దేవికా రోటవాన్‌ను నవంబర్ 21న జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె ధైర్యసాహసాలకు గాను ప్రత్యేకంగా సత్కరించారు.ఈ సందర్భంగా వేదికపై దేవికతో మాట్లాడిన షారుఖ్ ఖాన్, కేవలం తొమ్మిదేళ్ల చిన్న వయసులోనే కోర్టుకు వెళ్లి కసబ్‌కు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పే అంతటి ధైర్యం ఆమెకు ఎలా వచ్చిందని ఆసక్తిగా ప్రశ్నించారు.షారుఖ్ ప్రశ్నకు దేవికా రోటవాన్ స్పందిస్తూ.. ఆనాటి భయానక జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఉగ్రదాడిలో గాయపడి ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన తర్వాత తాము రాజస్థాన్‌లోని తమ స్వగ్రామానికి వెళ్లిపోయామని తెలిపారు. కొంతకాలం తర్వాత ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారుల నుంచి తమకు ఫోన్ వచ్చిందని, కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పగలరా అని అడిగారని చెప్పారు. మా నాన్న ఇద్దరు ఉగ్రవాదులను చూశారు, నేను కసబ్‌ను చూశాను. అందుకే మేము సాక్ష్యం చెప్పడానికి వెంటనే సిద్ధమయ్యాము అని దేవిక వివరించారు.

మహేష్ బాబు సినిమాలో విలన్‌గా నటించడానికైనా రెడీ..

మలయాళ చిత్రం 'ప్రేమమ్'తో హీరోయిన్‌గా పరిచయమైన అనుపమ పరమేశ్వరన్.. ఆ తర్వాత తెలుగు సినిమాల్లోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. సహజమైన నటన, అందమైన చిరునవ్వు, చలాకీ తనంతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన ఈ కేరళ కుట్టి ప్రస్తుతం విభిన్నమైన కథలు, పాత్రలతో తన కెరీర్‌ను కొనసాగిస్తున్నారు. తాజాగా టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు గురించి అనుపమ చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మహేష్ బాబు సినిమాలో హీరోయిన్‌గా మాత్రమే కాకుండా విలన్‌గా నటించే అవకాశం వచ్చినా తాను సిద్ధమేనని ఆమె చెప్పడం అభిమానులను ఆకట్టుకుంటోంది.
ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అనుపమ పరమేశ్వరన్‌ను పలువురు హీరోల గురించి ప్రశ్నలు అడిగారు. ఈ క్రమంలో మహేష్ బాబును ఒక్క మాటలో వర్ణించమని యాంకర్ అడగగా.. ఆయన చాలా హ్యాండ్సమ్ అని ఏమాత్రం ఆలోచించకుండా సమాధానమిచ్చారు. మహేష్ బాబు అంటే తనకు ఎంతో ఇష్టమని, ఆయన అందం తనను ఎంతగానో ఆకట్టుకుంటుందని అనుపమ చెప్పుకొచ్చారు. అంతేకాకుండా భవిష్యత్తులో మహేష్ బాబు సినిమాలో నటించే అవకాశం వస్తే పాత్ర విషయంలో ఎలాంటి పరిమితులు పెట్టుకోనని వెల్లడించారు. హీరోయిన్‌గా అవకాశం వచ్చినా, విలన్‌గా నటించే ఛాన్స్ వచ్చినా వెంటనే అంగీకరిస్తానని తన మనసులోని



మాటను బయటపెట్టారు. దీంతో మహేష్ అభిమానులు, అనుపమ అభిమానులు ఈ వ్యాఖ్యలపై ఆసక్తికరంగా స్పందిస్తున్నారు.మహేష్ బాబుకు విలన్‌గా నటిస్తే ఎదురయ్యే సరదా ఇబ్బందిని కూడా అనుపమ వివరించారు. సినిమాలో సన్నివేశం ప్రకారం మహేష్ బాబును కోపంగా, కసిగా చూడాల్సి ఉంటుందని.. కానీ ఆయన అందం ముందు అలా నటించడం తనకు కష్టమవుతుందేమోనని నవ్వుతూ చెప్పారు. మహేష్ బాబు సినిమాలో విలన్‌గా వ్యాఖ్యానించారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com